హాలిడే గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 114 పేజీలు : 10+4 వెల : 6.50


బైడెన్ హత్యకు ఆరు నెలలుగా ప్లాన్? 5లో

మణిపూర్‌లో మళ్లీహింస.. ఒకరు మృతి



## దాడికి మరో మహమ్మారి రెడీ!

### ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరిక

**న్యూయార్క్, మే 24:** మరో మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచం సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధ్నామ్ ఘ్యాబ్రియోసిస్ హెచ్చరికలు చేశారు. రాబోయే మహమ్మారి కొవిడ్ 19 కంటే ఘోరమైంది కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కరోనా కేసులు ప్రపంచవ్యాప్తంగా కొంత తగ్గు ముఖం పట్టిన సమయంలో డబ్ల్యుహెచ్ఒ అధ్యక్షుడు ఇటువంటి హెచ్చరికలు చేయడం గమనార్హం. అయితే కరోనాను గ్లోబల్ హెల్త్ ఎమరెజన్సీ పరిధి నుంచి తొలగించినా కొవిడ్ ≫2



## కొత్తపార్లమెంట్‌లో రాజదండం

**న్యూఢిల్లీ, మే 24:** ఆదివారం ప్రారంభం కానున్న కొత్త పార్లమెంట్ భవనం సరికొత్త ప్రత్యేకతను సంతరించుకోనుంది. ఆ ప్రారంభోత్సవ వేడుకలో భాగంగా ప్రధాని మోడీ ఒక బంగారు రాజదండాన్ని స్పీకర్ కుర్చీ సమీపంలో ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడించారు. అలాగే దానికున్న చారిత్రక ప్రాధాన్యతను వెల్లడించారు. బ్రిటిషర్లు, భారతీయు మధ్య జరిగిన అధికార బదిలీకి ఆ రాజదండం నిదర్శమని గుర్తుచేశారు. దానిని బ్రిటిష్ ఇండియా చివ రి వైస్రాయ్ అయిన లార్డ్ మౌంట్‌బాటెన్, స్వతంత్ర భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు అందించారని చెప్పారు. ఆ రాజదండాన్ని సెంగోల్ అంటారన్నారు. తమిళ పదమైన సెమ్మాయ్ నుంచి వచ్చిందని వెల్లడించారు. ఆంగ్లేయుల పాలన ముగిసి, భారత్‌కు స్వాతంత్ర్యం ప్రకటించే ముందు మౌంట్‌బాటెన్, ≫2



బుధవారం సిడ్నీలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్‌తో ప్రధాని మోడీ

## టి20 వేగంతో మన మైత్రీబంధం

### ఉమ్మడి మీడియా సమావేశంలో ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా పిఎం ఆల్బనీస్

### ప్రపంచకప్ టోర్నమెంట్‌కు రావాలని ఆల్బనీస్‌ను ఆహ్వానించిన మోడీ

**సిడ్నీ,మే 24:** భారత్ ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు టి20 తరహాలో వేగంగా వృద్ధిచెందుతున్నాయని ప్రధాని నరేంద్రమోడీఅన్నారు. ఆస్ట్రేలియాలో తన చివరిరోజు పర్యటన సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో మోడీతోపాటుగా ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని అల్బనీస్‌కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆమోడీ మాట్లాడుతూ రెండుదేశాల సంబంధాలు టి20 తరహాలో శరవేగంగా వృద్ధిచెందుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రధానిమోడీ ఆస్ట్రేలియా ప్రధానిని భారత్‌కు ఆహ్వానించారు. ఈ ఏడాది భారత్‌లో నిర్వహించనున్న ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు ప్రధానితోపాటు ఆసీస్ ఫ్యాన్స్ కూడా రావాలని ఆయన విజ్ఞప్తిచేసారు. ఆస్ట్రేలియా ప్రధాని భారత్‌లో పర్యటించిన రెండునెలలకే తాను ≫2

# బహిష్కరిస్తున్నాం..

## 19 విపక్షాల ఉమ్మడి ప్రకటన



### వివాదంగా మారిన కొత్త పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమం

### రాష్ట్రపతి కాక, ప్రధాని ప్రారంభించడంపై విపక్షాల వ్యతిరేకత

### తమ ప్రణాళిక సబబే అంటున్న బిజెపి

**న్యూఢిల్లీ, మే 24:** పార్లమెంట్ నూతన భవనాన్ని రాజ్యాంగ అధినేతగా రాష్ట్రపతి కాకుండా ప్రధానమంత్రి ప్రారంభించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. దీనిపై మొదలైన రాజకీయ రగడ మరోస్థాయికి చేరింది. ఈ నెల 28న జరగబోయే ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తూ 19 విపక్ష పార్టీలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. పార్లమెంట్ కొత్త భవనాన్ని రాష్ట్రపతితో కాకుండా ప్రధాని మోడీ ప్రారంభించనుండటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. ఈ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘించడం కిందికే వస్తుంది. ఈ అప్రజాస్వామిక చర్యలు ప్రధాని మోడీకి కొత్తేం కాదు. పార్లమెంట్‌లో విపక్ష నేతలు భారత ప్రజల సమస్యలను లేవనెత్తినపుడు వారిపై అనర్హత వేటు వేశారు. సస్పెండ్ చేశారు. వారి మాటలను మ్యూట్ చేశారు. పార్లమెంట్ నుంచి ప్రజాస్వామ్య స్ఫూర్తిని పక్కనపెట్టినప్పుడు ఇక కొత్త భవనంలో మాకు ఏ విలువా కనిపించడం లేదు అని విపక్ష పార్టీలు తమ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశాయి. పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవంలో పాల్గొనాలా? లేక ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాలా? అనే దానిపై తాము రేపు నిర్ణయించుకుంటామని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు మీడియాకు తెలిపారు. ఇదిలా ఉంటే తన చర్యను కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటోంది. జాతీయ స్ఫూర్తి, దేశ పురోగతిపై గర్వించడమనేది కాంగ్రెస్‌కు కొరవడిందని కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్‌పురి విమర్శించారు. పార్లమెంటు అనుబంధ భవనాన్ని 1975 అక్టోబరు 24న ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, ఆమె తనయుడు రాజీవ్‌గాంధీ కూడా ప్రధానిగా 1987 ఆగస్టు 15న పార్లమెంటు గ్రంథాలయానికి శంకుస్థాపన చేశారని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. అప్పట్లో ప్రభుత్వాధినేతలు చేయగా లేనిది ఇప్పుడు చేస్తే తప్పేమిటని కాంగ్రెస్‌ని ప్రశ్నించారు. విపక్ష పార్టీలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిస్పందించారు. ఆ పార్టీలు తమ నిర్ణయంపై మరోసారి ఆలోచించుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్, డిఎంకె, ఆప్, శివసేన, ≫2

### నేడు చెబుతాం: బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే24:** ఢిల్లీలో ఈనెల 28వ తేదీన కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించనున్న విషయం తెలిసిందే. అయితే ఆ ప్రారంభోత్సవానికి వెళ్లేది లేనిది గురువారం చెబుతామని బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కే.కేశవరావు తెలిపారు. పార్లమెంట్ ప్రారంభోత్సవానికి హాజరు కావాలన్న అంశంపై ఇంకా తామేమీ నిర్ణయం తీసుకోలేదని, దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి హాజరుకావడం కుదరకపోవచ్చు అని, కానీ తమ నిర్ణయాన్ని మాత్రం గురువారం ప్రకటిస్తామని ఆయన చెప్పారు. విపక్షాలు పార్టీలు దాదాపు తమ నిర్ణయాన్ని ప్రకటించేశాయి. కొత్త పార్లమెంట్ భవనం ≫2

## నేడు ఎంసెట్ ఫలితాలు

### ఉదయం 9.30కి విడుదల

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఎంసెట్-2023 పరీక్షల ఫలితాలను నేడు(గురువారం) విడుదల చేయనున్నారు. ఎంసెట్-2023 ఫలితాలను ఉదయం 9.30 గంటలకు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్ఏఎఫ్ఏయూలో క్యాంపస్‌లో విడుదల చేయనున్న ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఉదయం 11.30 గంటలకు ఫలితాలను జేఎన్‌టీయూలో విడుదల చేస్తామని మంగళవారం ప్రకటించినప్పటికీ.. ఇతర కారణాల రీత్యా ఉదయం 9.30 గంటలకే జేఎన్ఏఎఫ్ ఏయూలో ఫలితాలను విడుదల చేయనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎంసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఎంసెట్-2023కి సంబంధించి ప్రాథమిక కీకి విద్యార్థుల నుంచి మొత్తం 2374 అభ్యంతరాలు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్ష ప్రాథమిక కీపై 674 అభ్యంతరాలు వచ్చాయి. 12 నుంచి 14 వరకు ≫2

## ఓఆర్ఆర్‌లో ఐఆర్‌బి సంస్థకు టెండరా?



### 10 శాతం నిధులు కూడా చెల్లించలేని వారికి ఎలా ఇస్తారు?..

### పిసిసి చీఫ్ రేవంత్ ప్రశ్న

**హైదరాబాద్, మే 24 ప్రభాతవార్త:** ఓఆర్ఆర్ టెండరు దక్కించుకున్న ఐఆర్‌బి సంస్థ లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చిన 30 రోజుల్లో టెండరు మొత్తంలో 10 శాతం అడ్వాన్‌గా చెల్లించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ ప్రకారం ఐఆర్‌బి సంస్థ రూ.7388 కోట్లతో రూ.738 కోట్లను 30రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని, అయితే చెల్లించాల్సిన 10 శాతం చెల్లించకుండా ఇంకా సమయం అడుగుతుందన్నారు. ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంస్థపై చర్యలు తీసుకోకుండా దానికి అనుకూలంగా ఉండేలా అధికారులపై కెటిఆర్ ఒత్తిడి తీసుకుని వస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం 10శాతం నిధులు కూడా చెల్లించలేని ఐఆర్‌బి సంస్థకు టెండరు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తక్షణమే ఈ టెండర్లు రద్దు చేయాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల సపంద అయిన ఓఆర్ఆర్‌ను ముంబైకి చెందిన ఐఆర్‌బి సంస్తకు మంత్రి కెటిఆర్, పురపాలకశాఖ కార్యదర్శి అరవింద్‌కుమార్, అప్పటి సిఎస్ సోమేష్‌కుమార్ పర్యవేక్షణలో తెగనమ్మారన్నారు. టెండరు ప్రక్రియ మొదటి పెట్టినప్పటి నుంచి టెండర్‌కు సంబంధించి లెటఆర్ అగ్రిమెంట్ ఇచ్చేంత వరకు జరిగిన దోపిడిన, దీని వెను ఉన్న పెద్దల ఆలోచనలను పదేపదే కాంగ్రెస్ ప్రజలకు వివరిస్తూ వచ్చిందన్నారు. ఓఆర్ఆర్ అగ్గువకే ముంబై కంపెనీకి కట్టబెట్టిన కెటిఆర్ ఇప్పుడు మరో ఇప్పుడు మరో దోపిడికి తెరతీశారన్నారు. ఓఆర్ఆర్ టెండర్ నియమ నిబంధనల మేరకు టెండరు పొందిన సంస్థ లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ ఇచ్చిన 30 రోజుల్లో టెండర్ మొత్తంలో 10శాతం చెల్లించాలని, మిగిలిన 90 రోజుల్లో 90శాతం మొత్తాన్ని హెచ్ఎండిఏకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ మే 26వ తేదిలో ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. 10శాతం నిధులు చెల్లించకుండా మరో ≫2

## లైఫ్‌సైన్స్‌లో భారీ పెట్టుబడులు

### స్టెమ్ క్యూర్స్ ల్యాబ్ హైదరాబాద్‌కు..

### అమెరికాలో మంత్రి కెటిఆర్‌తో సంస్థ వ్యవస్థాపకులు భేటీ



బుధవారం అమెరికాలో మంత్రి కెటిఆర్‌తో భేటీ అయిన స్టెమ్ క్యూర్స్ ల్యాబ్ సంస్థ ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే24:** లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకు మరో పెట్టుబడి రానున్నది. స్టెమ్ క్యూర్స్ కంపెనీ హైదరాబాద్‌లో తయారీ ల్యాబ్‌ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ ల్యాబ్ ప్రధానంగా స్టెమ్ చికిత్సపై దృష్టి సారిస్తుంది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద స్టీమ్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్. దాదాపు 54 అమెరికన్ మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ తయారీ యూనిట్‌తో 150 మందికి పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో స్టెమ్ క్యూర్స్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ సాయిరాం అట్లూరి బోస్టన్ నగరంలో సమావేశం అయ్యారు. అమెరికాలో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని నైపుణ్యాన్ని భారత దేశానికి తీసుకువచ్చి తీవ్రమైన వ్యాధులకు స్టెమ్ సెల్ ఉత్పత్తులతో చికిత్సను అందించడమే ఈ కంపెనీ లక్ష్యం. ప్రపంచ మెడికల్ ఇన్నోవేషన్‌కు తన సొంత నగరమైన హైదరాబాద్ హబ్‌గా మారిందని సాయిరాం అట్లూరి సంతోషం వ్యక్తం చేశారు. తమ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మంత్రి కెటిఆర్ అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. స్టెమ్ క్యూర్స్ కంపెనీని హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. కంపెనీ పెట్టుబడి ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన సంస్థకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అత్యంత తీవ్రమైన వైద్య,ఆరోగ్య సమస్యలకు స్టెమ్ సెల్ థెరపీతో పరిస్కారం లభిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన కెటిఆర్,ఈ అత్యాధునిక చికిత్సా విధానాలు మనదేశంలో విస్తృతంగా అందుబాటులోకి రావాలన్నారు. స్టెమ్ క్యూర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ల్యాబ్‌తో దేశంలో ఈ చికిత్స విధానాలు అందరికి అందుతాయన్న ఆశాభావాన్ని మంత్రి కెటిఆర్ వ్యక్తం చేశారు.

నల్లగొండ పట్టణానికి ఐటీ పరిశ్రమ రానున్నది. త్వరలో నల్లగొండలో ఐటీ టవర్ కార్యకలాపాలను ప్రారంభించేందుకు సొనాటా సాఫ్ట్‌వేర్ ముందుకు వచ్చింది. ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా నల్లగొండ ఐటీ టవర్‌లో ≫2



హత్యకు గురైన అనురాధ (ఫైల్)

## మూసిలో తల.. ఫ్రిడ్జ్‌లో మొండెం!



### అప్పు ఇచ్చి.. హత్యకు గురైంది..

### మలక్‌పేట్ మర్డర్ కేసును ఛేదించిన పోలీసులు

### హత్యకు గురైన మహిళ నర్సు అనురాధారెడ్డిగా గుర్తింపు

### రూ.7 లక్షల అప్పు ఎగ్గొట్టడం కోసం హత్య చేసిన నిదితుడు చంద్రమోహన్

### గతంలో వీరిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు గుర్తింపు



నిందితుడు చంద్రమోహన్

**హైదరాబాద్ (మలక్‌పేట), మే 24 ప్రభాతవార్త:** కొద్ది రోజుల క్రితం మూసి ఒడ్డున గుర్తు తెలియని మహిళ తల లభ్యమైన సంఘటలో చిక్కుముడి వీడిపోయింది. మొండెంలేని తల నర్సు అనురాధగా గుర్తించారు. ఆరురోజుల క్రితం మలక్‌పేట్ మూసి పరివాహన ప్రాంతం తీగల గూడ వద్ద నల్లటి ప్లాస్టిక్ కవర్‌లో మొండెంలేని తల కనిపించడం కలకలం సృష్టించింది. ఈకేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బుధవారం సాయంత్రం మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి రూపేష్ కుమార్ దీనికి సంబంధించి వివరాలను వెల్లడించారు. తీగలగూడ మూసీ పరివాహక ప్రాంతంవద్ద గుర్తు తెలియని మహిళ తల నల్ల బ్యాగులో పడవేసి ఉండడంతో ఈ నెల 17వ తేదీన ఉదయం జిహెచ్ఎంసి సిబ్బంది వర్యా శేఖర్‌నాయక్, సుధాకర్‌లు గమనించి డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ముగ్గురు కానిస్టేబుళ్లు, ఒక ఎస్ఐ, ఒక ఇన్‌స్పెక్టర్‌తో మొత్తం 8 బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా దర్యాప్తును చేపట్టారు. ఈనెల 10వ తేదీనుండి 17వ తేదీవరకు సిసి ఫుటేజీలను పరిశీలించారు. ≫2

## అవినాష్‌కు బెయిలుపై నేడు విచారణ



**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం నాడు తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో విచారణ జరగనుంది. వివేకా హత్య కేసులో సిబిఐ తనను అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని అవినాష్ రెడ్డి ఇంతకు ముందు తెలంగాణ హైకోర్టుతో పాటు సుప్రీం కోర్టును ఆశ్రయించి భంగపడడం తెలిసిందే. దీంతో ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని అవినాష్ మొదట తెలంగాణ హైకోర్టు, ఆ తరువాత సుప్రీం కోర్టులో పిటిషన్‌లు దాఖలు చేయడం విదితమే. మొదట అవినాష్ రెడ్డి పిటిషన్‌ను అత్యవసరంగా విచారించ బోమని, వేసవి సెలవుల తరువాత పరిశీలిస్తామని హైకోర్టు చెప్పగా దీంతో అవినాష్ రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో తాము ఏమీ చేయలేమ ని, తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు దీంతో అవినాష్ తరపు న్యాయవాదులు తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విచారణకు రాలేదు. ఇదే సమయంలో సిబిఐ అధికారులు ఆయనను అరెస్టు చేసేందుకు సిద్దం అవుతున్నట్లు వార్తలు రావడం, ఈ క్రమంలోనే వారంరోజుల వ్యవధిలో 3సార్లు విచారణకు పిలవడం జరిగాయి. దీంతో అవినాష్ మారోదఫా సుప్రీం కోర్టును ఆశ్రయించి తన ముంద స్తు బెయిల్ పిటిషన్ విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని, అలాకాని పక్షంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వున్న తన తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యే వరకు సిబిఐ విచారణకు పిలవకుండా చూడాలని కోరారు. దీనిని తిరస్కరించిన సుప్రీం కోర్టు ఇదే సమయంలో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గురువారం నాడు తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో విచారణ జరిగేలా ఆదేశాలు ఇచ్చింది. అదేరోజున విచారణ ముగించి ఏదో ఒక నిర్ణయం వెలువడేలా చూడాలని కూడా సుప్రీం కోర్టు పేర్కొంది. దీంతో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ ఎలాంటి నిర్ణ యం తీసుకోనుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



బుధవారం సిడ్నీలో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్‌తో ప్రధాని మోడీ

# మన మైత్రీబంధం

ఆస్ట్రేలియాకు వచ్చానని, ఈదేశప్రధానితో తాను ఆరోసారి భేటీ అవుతున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య విస్తృత ప్రాతిపదికన జరుగుతున్న చర్చలు, సంబంధాలకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచక్రికెట్‌టోర్నీని వీక్షించడంతోపాటు భారత్‌లో అట్టహాసంగాజరిగే దీపావళి వేడుకలు కూడా వీక్షించవచ్చని మోడీ పిలుపునిచ్చారు. రెండుదేశాలమధ్య సంబంధాలు కేవలం తమకు మాత్రమే పరిమితం కాలేదని, ప్రాంతీయ స్థిరత్వం, శాంతి, ప్రపంచ సంక్షేమం శ్రేయస్సు ను కూడా కాంక్షించేవిధంగా ఉన్నాయన్నారు. గత ఏడాదే భారత్ ఆస్ట్రేలియాలు ఆర్థిక సహకారం, వాణిజ్య ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే రెండువైపులా సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంపైనా కసరత్తులుచేస్తున్నాయని మోడీ చెప్పారు. రెండుదేశాల మిలిటరీస్థావరాలను రవాణాకు అనుగుణంగా వినియోగించుకు నేందుకు సైతం ఒప్పందంజరిగింది. పరస్పరరవాణా సహకార ఒప్పందం (ఎంఎల్ఎస్ఎ)తో రెండుదేశాల మిలిటరీలు ఒకరి బేస్‌లను మరొకరు మరమ్మతులు, సరఫరా, నిల్వలకు ఉపయోగించుకునే ఆస్కారం కలుగుతోంది. ఇదే సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆల్బనీస్‌మాట్లాడుతూ రెండుదేశాలమధ్య విస్తృత సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రధానిగా తన మొదటిసంవత్స రాలంలోనే ప్రధానిమోడీని ఆరుసార్లు కలుసుకున్నానని, అనేక అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలుజరిగాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలోని భారత సంతతి వ్యక్తులు, కుటుంబాలు అనేక లక్షలమంది ఉన్నారని, రెండుదేశాల మధ్య మరింతగా బంధం బలపడేందుకు నిరంతరం కృషిచేస్తామని పేర్కొన్నారు. మూడురోజుల పర్యటనగా ఆస్ట్రేలియాను పర్యటించిన మోడీ అంతకుముందు జపాన్, పపువా న్యూగునియా దేశాల్లో కూడా పర్యటించారు.

# మూసిలో తల.. ఫ్రిడ్జ్‌లో మొండెం!

రాష్ట్రంలోని 750 పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లోని మిస్సింగ్ కేసులను పరిశీలించడంతోపాటు సిఐడి ఉమెన్ సేఫ్టీ వింగ్, ఇంటలీజెన్స్ విభాగాలకు పోలీసులు సమాచారంఅందించారు. కలర్ ఫోటోలతో రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ఆటోస్టాండ్స్, మెట్రోస్టేషన్, సినిమాహాల్స్, మార్కెట్స్,బస్సులు, ట్రైన్లపై అతికించారు. చాదర్ఘాట్, కాచిగూడ, సైదాబాద్, అంబర్‌పేట, సంతోష్‌నగర్, కంచన్‌బాగ్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో హత్యకు గురైన మహిళ ఫోటోలతో ప్రజలకు చూపించి ఆచూకీకోసం చర్యలు చేపట్టారు.

**సిసి ఫుటేజీ ఆధారంగా నిందితుడి ఆచూకీ గుర్తించిన పోలీసులు**

గుర్తు తెలియని మహిళ తల లభ్యమైన 17వ తేదీనుండి సిసి ఫుటేజీలను పోలీసులు విస్తృతంగా పరిశీలించారు. ఓ గుర్తు తెలియని అనుమానాస్పదంగా మూసారాంబాగ్ తీగలగూడ మూసీ పరివాహక ప్రాంతంలో తిరుగుతుండడాన్ని పోలీసులు సిసి ఫుటేజీలలో కనిపెట్టారు. సదరు వ్యక్తి ఆటోలో వచ్చిన విషయాన్ని గమనించి పరిశీలించిన పోలీసులు చైతన్యపురిలో నివసిస్తున్నట్లు తెలియడంతో పోలీసులు అతని ఇంటికి వెళ్లి పరిశీలించి గాలించగా ఫ్రిడ్జిలో చేతులు, కాళ్లు, సూట్‌కేసులో ఛాతి భాగం కనిపించడంతో పోలీసులు నిందితుడుని తమదైన శైలిలో ప్రశ్నించడంతో తానే మహిళను హత్య చేసినట్లు అంగీకరించాడు. నిందితుడు చైతన్యపురిలో నివసిస్తున్న బి.చంద్రమోహన్ (48) స్టాక్ మార్కెట్ పని చేస్తాడని తెలిసింది. హత్యకు గురైన మహిళ ఎర్రం అనురాధారెడ్డి (55) చంద్రమోహన్‌కు ఇంకా వివాహం కాలేదు. గతంలో అనురాధ నర్సుగా పని చేసింది. అనురాధ తండ్రికి ఆరోగ్యం బాగాలేని సమయంలో ఆసుపత్రి వద్ద చంద్రమోహన్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఇద్దరిమధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. అనురాధ భర్త వివాహమైన కొద్ది సంవత్సరాలకే మరణించాడు. ఆమెకు ఒక కూతురు ఉంది. కాగా వారిద్దరి మధ్య ఉన్న సంబంధంతో నిందితుడు చంద్రమోహన్ తన నివాసంలో ఒక ఫోర్షన్‌లో ఆమె అద్దెకు ఉంటుంది. అనురాధ ఫైనాన్స్ వ్యాపారం చేస్తుండేది. అవసరమైన వారికి డబ్బులు అప్పుగా ఇస్తుండేది. 2018లో చంద్రమోహన్ ఆమె వద్దనుండి రూ. 7 లక్షలు తీసుకున్నాడు. పలుమార్లు తన దగ్గర నుండి తీసుకున్న నగదును ఇవ్వాలని ఆమె చంద్రమోహన్‌పై ఒత్తిడి తీసుకువచ్చేది. దీంతో నగదు ఎగ్గొట్టడానికి పథకాన్ని రచించాడు. ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీన నిందితుడు చంద్రమోహన్ ఆమెతో గొడవకు దిగాడు. కత్తితో ఆమెను ఛాతి, కడుపు, తదితర శరీర భాగాలపై పొడవడంతో ఆమె చనిపోయింది. అనంతరం రెండు చిన్న స్టోన్ కట్టింగ్ మిషన్లను తీసుకువచ్చి తలను కట్ చేసాడు. రెండు కాళ్లు, చేతులను కట్ చేసి ఫ్రిడ్జిలో పెట్టాడు. ఛాతీ భాగాన్ని సూట్ కేసులో పెట్టాడు. ఈ నెల 15న చంద్రమోహన్ తలను నల్లటి కవర్‌లో పెట్టి ఆటోలో మూసారాం బాగ్ తీగలగూడ మూసీ పరివాహక ప్రాంతంలో పడవేసి వెళ్లిపోయాడు. అనంతరం నిందితుడు చంద్రమోహన్ ఫినాయిల్, డెటాల్, అగర్‌బత్తి, కర్పూరం, ఫెర్ఫ్యూమ్స్ తీసుకువచ్చి వాసన రాకుండా శరీర భాగాలపై చల్లుతుండేవాడు. అదేవిధంగా హత్యకు గురైన అనురాధ బ్రతికే ఉందని తెలియడంకోసం ఆమె సెల్‌ఫోన్ తీసుకుని ఆమెకు తెలిసినవారికి మెసేజ్‌లు పంపిచేవాడు. మూసారాంబాగ్ తీగలగూడ మూసీ పరివాహక ప్రాంతంలో తల భాగం దొరకడంతో నిందితుడుని చేధించాలని రాత్రింబవళ్లు మలక్‌పేట ఎసిపి శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్.ఐ.లు, సిబ్బంది తీవ్రంగా శ్రమించి నిందితుడు చంద్రమోహన్‌ను అరెస్టు చేశారని వారిని డిసిపి రూపేష్‌కుమార్, ఎసిపి శ్యాంసుందర్ అభినందిస్తున్నట్లు తెలిపారు. తదుపరి దర్యాప్తు కోసం రాచకొండ కమిషనరేట్‌కు కేసును బదిలీ చేయడం జరిగిందని వివరించారు.

## బండి సంజయ్ మార్పు ఉండకపోవచ్చు: ఈటల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే24:** బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌స్పందించారు. అప్పుడైనా... ఇప్పుడైనా పదవి కావాలని అడిగే వాడిని కాదని పేర్కొన్నారు. తనకు ఏ బాధ్యత ఇవ్వాలనేది ఢిల్లీ నాయకత్వం చూసుకుంటుందని తెలిపారు. బండి సంజయ్ మార్పు ఉండకపోవచ్చని ఈటల స్పష్టం చేశారు. బండి సంజయ్ తన శక్తిమేరకు పనిచేస్తున్నారని వివరించారు. బుధవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలవాలంటే మా శక్తిని పెంచుకోవాలని, ఢిల్లీ నాయకత్వంతో పాటు మేము కూడా ఇదే భావిస్తున్నామన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే కార్యకర్తల బలం,సీనియర్ నేతలు కావాలని వివరించారు. రాష్ట్ర కమిటీ సమావేశంలో అందరినీ భాగస్వాములను చేసి, పార్టీని విస్తరించాలని చర్చించారన్నారు. తనను ఎలా ఉపయోగించుకోవాలో జాతీయ నాయకత్వం ఆలోచిస్తోందని, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పుపై వస్తోన్న ఊహాగానాలు తప్పని వ్యాఖ్యానించారు.

## ఎన్నికలకు ఇసి సమాయత్తం

**న్యూఢిల్లీ, మే 24:** వచ్చే యేడాది కాలంలో 9రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఎన్నికలుజరగబోతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికలసిబ్బంది నియామకం తీరుతెన్నులను నిర్దేశిస్తూ అన్ని రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఆ చట్టంలోని సెక్షన్ 159కిందికి వచ్చే ఇతరత్రా సిబ్బంది, పోలీస్ సిబ్బంది అంతా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నాటినుంచి ఫలితాలు ప్రకటించేంతవరకు ఇసికి డెప్యుటేషన్‌పై వచ్చిన ఉద్యోగులుగానే పరిగణిస్తారు.ఆ సమయంలో అధికారులంతా ఇసి పర్యవేక్షణలోనే ఉండాలి అని రాష్ట్రాల ముఖ్యఎన్నికల అధికారులకు సూచించింది. జిల్లా ఎన్నికల అధికారి తన పరిధిలోని అర్హులైన పోలింగ్ సిబ్బంది సమాచారాన్ని ఎలక్ట్రానిక్ నమూనాలో సిద్ధం చేసి కంప్యూటర్ ద్వారా యాదృచ్ఛి ఎంపికకు అనువుగా ఉండాలి. డేటాబేస్‌లో పేరు,లింగం, హోదా, నివాస స్థలం,సొంత అసెంబ్లీ నియోజకవర్గం లాంటి వివరాలన్నీ పొందుపరచాలి. పోలింగ్ సిబ్బందిగా నియమించడానికి వీలైన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జాజితాలు డేటాబేస్‌లో వేర్వేరుగా ఉంచాలి. ఏదైనా అభ్యర్థితోకానీ, పార్టీలో కాని కుమ్మక్కయ్యారన్న ఆరోపణలను పరిహరించడానికి వివిధ శాఖలు, వేర్వేరు కార్యాలయాల నుంచి తీసుకున్న సిబ్బందిని తగిన విధంగా కలగలపాలి.

# లైఫ్‌సైన్స్‌లో భారీ పెట్టుబడులు

సుమారు 200 ఉద్యోగాలను సొనాటా సాఫ్ట్‌వేర్ కల్పించనున్నది. సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు శ్రీని వీరవెల్లి మంత్రి కెటిఆర్‌తో అమెరికాలోని బోస్టన్ నగరంలో సమావేశం అనంతరం ఈ ప్రకటన వెలువడింది. బ్యాంకింగ్,ఫైనాన్షియల్ సెక్టార్,ఆరోగ్య రంగం,లైఫ్ సైన్సెస్ రంగాల్లో సేవలు అందించేందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్,టెక్నాలజీ ఇన్నోవేషన్ల కోసం సొనాటా కార్యకలాపాలు నిర్వహించనున్నది. ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించనున్న కంపెనీ స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో కల్పించనుంది. మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశంలో తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్,పెట్టుబడుల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి,చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్నాథ్‌రెడ్డి ఉన్నారు.

**నిక్కీ హెలీని కలిసిన మంత్రి కెటిఆర్**

ఐక్యరాజ్యసమితి మాజీ అంబాసిడర్,దక్షిణ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హెలీని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ కలిశారు. అమెరికా టూర్‌లో ఉన్న ఆయన వివిధ వ్యూహాత్మక అంశాలపై చర్చించారు. ఆమెరికా,ఇండియా సంబంధాల నేపథ్యంలో హైదరాబాద్,తెలంగాణ ప్రాముఖ్యత గురించి హెలీతో మంత్రి కెటిఆర్ ముచ్చటించారు. నిక్కీ హెలీతో దిగిన ఫోటోలను తన ట్విట్టర్‌లో కెటిఆర్ పోస్ట్ చేశారు. ఆర్థిక వ్యవస్థ,ఎన్నికలు,రాజకీయాల గురించి నిక్కీ హెలీతో విస్తృత స్థాయిలో అభిప్రాయాలను పంచుకున్నట్లు మంత్రి కెటిఆర్ తన ట్వీట్‌లో తెలిపారు. ఈసారి ఆమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో పోటీపడుతున్న నేపథ్యంలో నిక్కీకి మంత్రి కెటిఆర్ బెస్ట్ విషెస్ తెలిపారు.

# ఒఆర్ఆర్‌లో ఐఆర్‌బి సంస్థకు టెండరా?

120 రోజుల సమయం కావాలని హెచ్ఎండిఏకు సంస్థ ఉత్తరం రాసిందన్నారు. అయినా ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంస్థకు అనుకూలంగా ఉండేలా అధికారులపై మంత్రి కెటిఆర్ ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తున్నారన్నారు. సంస్థ ఫైనాన్షియల్ పరిస్థితులు, ఆస్తుల విలువను చూసిన తరువాత ఐఆర్‌బి సంస్థకు టెండరు కట్టబెట్టామని కెసిఆర్, కెటిఆర్‌లు గొప్పలుగా చెప్పుకున్నారన్నారు. ఇప్పుడు వాయిదాల పద్ధతిలో చెల్లించేలా వెసులుబాటు కోసం మంత్రి ఒత్తిడి తెస్తున్నారన్నారు. వివిధ నిర్ణయాలు విమర్శలపాలు కావడంతో అరవింద్‌కుమార్ సంతకాలు పెట్టేందుకు సంశయిస్తుంటే ఐఏఎస్ అధికారి సంతోష్‌కుమార్ స్థానంలో హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసిన రిటైర్డ్ అధికారి బిఎల్ఎన్‌రెడ్డిని హెచ్‌జిసిఎల్ ఎండిగా తీసుకుని వచ్చి సంతకాలుచేయించారన్నారు. గతంలో ఇదే అధికారి తెల్లాపూర్‌లో రూ.10వేల కోట్ల విలువ చేసే 400 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారన్నారు.

టెండరు ప్రక్రియ గురించి సంబందించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుంటే హెచ్ఎండిఏ, హెచ్‌జిసిఎల్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. సమాచారం ఇచ్చే వరకు అధికారులను నిర్బంధించనున్నట్లు తెలిపారు. ఇచ్చిన సమాచారం ఆధారంగా మంత్రి కెటిఆర్, అరవింద్‌కుమార్, బిఎల్ఎన్‌రెడ్డిలపై టెండర్ ప్రక్రియలో జరిగిన అవినీతిపై కాగ్, సెంట్రల్ విజిలెన్స్, విచారణ సంస్థలకు, ప్రధాని, హోంమంత్రికి ఫిర్యాదుచేస్తామన్నారు. ఇంత దోపిడి జరుగుతున్నా బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఓఆర్ఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని, వాటిని కమర్షియల్ యాక్టివిటి మొదలు పెడితే వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని, ఇంత తొందరగా ఓఆర్ఆర్‌నుఅమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పుడు టెండరు దక్కించుకున్న సంస్థ ఇప్పుడు 10శాతం నిధులు లేవంటుంది. తమ సంస్థలతో వాటాను సింగపూర్ సంస్థకు అమ్మిందని, సింగపూర్ సంస్థ పాకిస్థాన్, ఐఎస్ఐ సంస్థకే మరో సంస్థకే అమ్మితే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.




బుధవారం న్యూఢిల్లీలో మీడియాతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. చిత్రంలో కిషన్‌రెడ్డి తదితరులు

# కొత్తపార్లమెంట్‌లో రాజదండం

నెహ్రూకు మధ్య జరిగిన చర్చ ఈ రాజదండం ఏర్పాటుకు దారితీసింది. బ్రిటిషర్ల నుంచి భారతీయులకు అధికార బదిలీకి గుర్తుగా ఏం చేద్దామని మౌంట్‌బాటెన్ నెహ్రూను ప్రశ్నించారట. వెంటనే నెహ్రూ పక్కనే ఉన్న రాజగోపాలాచారి భారతదేశమపు మొదటి, చివరి భారతీయ గవర్నర్ జనరల్) వైపు తిరిగి సలహా కోరారు. అప్పుడు రాజాజీ తమిళ సంప్రదాయంలో ఉన్న ఒక విధానాన్ని వివరించారు. కొత్తరాజు బాధ్యతలు చేపట్టే సమయంలో ప్రధాన పూజారి దానిని ఆయ నకు అందచేసే సంప్రదాయం ఉందని తెలి పారు. చోళులు దానిని అనుసరించారని వెల్ల డించారు. దాంతో ఆ రాజదండాన్ని తయారు చేసే పనిని నెహ్రూ రాజాజీకి అప్పగించారు.

అందుకోసం రాజగోపాలాచారి తిరువడుతురై అధీనంను సంప్రదించారు. రాజదండం తయారీలో సహకరించేందుకు అంగీకరించిన మఠాధిపతులు మద్రాస్‌లోని స్వర్ణకారుడి చేత దానిని సిద్ధం చేయించారు. దాని పొడవు అయిదు అడుగులు ఉండగా పై భాగంలో నంది చిహ్నాన్ని అమర్చారు. న్యాయానికి ప్రతీకంగా ఈ ఏర్పాటు చేశారు. ఆ మఠానికి చెందిన స్వామిజీ ఒకరు ఆ దండాన్ని మొదట మౌంట్‌బాటెన్‌కు అందించి దానిని తిరిగి వెనక్కి తీసుకున్నారట. ఆ తర్వాత గంగాజ లంతో శుద్ధిచేసి, నెహ్రూ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారట. అర్ధరాత్రి స్వాతంత్ర్య ప్రకటన చేయడానికి 15 నిమిషాల ముందు దానిని భారత నూతన ప్రధానికి అందచేశారట. ఆ ప్రక్రియ జరుగుతున్నంతసేపు ప్రత్యేకంగా రూపొందించిన ఒక పాటను ఆలపించారట. ఈ రాజదండం చరిత్ర, ప్రాధాన్యత చాలా మందికి తెలియదని అమిత్ షా అన్నారు.

# బహిష్కరిస్తున్నాం..

సమాజ్‌వాది పార్టీ, సిపిఐ, జెఎంఎం, కేరళ కాంగ్రెస్, విసికె, ఆర్ఎల్‌డి, టిఎంసి, జెడి(యూ), ఎన్‌పిసి, సిపిఎం, ఆర్జెడీ, ఐయూఎంఎల్, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్ఎస్‌పి, ఎండిఎంకె ప్రారంభోత్సవాన్ని బహిష్కరించిన జాబితాలో ఉన్నాయి. ఇదిలా ఉండగా కొత్త పార్లమెంటు భవనాన్ని ఈనెల 28వ తేద ఈప్రధాని నరేంద్రమోడీ,లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ప్రారంభించనున్నట్లు ఆహ్వానపత్రాలు లిఃతపూర్వకంగాను, డిజిటల్‌మోడ్‌లో కూడా అందరు పార్లమెంటుసభ్యులకు పంపిణీచేసారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్‌లు శుభాకాంక్షల సందేశాలు కూడా పంపిస్తారని అంచనా. ప్రస్తుత పార్లమెంటుభవనం 1927లో నిర్మించారు. వందేళ్లను పూర్తిచేసుకుంటోంది. అలాగే ఇపుడు విస్తీర్ణం కూడా తక్కువ ఉన్నందున అవసరాలకు తగినట్లుగా చాలడంలేదు. ఉభయసభల్లోకూడా సభ్యులకు, గ్యాలరీకి కూడా తగినంత విస్తీర్ణం లేదు. అందువల్లనే ఉభయసభల్లో పార్లమెంటు కొత్తభవనం నిర్మించాలని తీర్మానాలు ఆమోదించి ప్రభుత్వానికి పంపించాయి. 2020 డిసెంబరు పదవ తేదీ కొత్తభవనానికి ప్రధాని నరేంద్రమోడీ భూమిపూజ నిర్వహించారు. రికార్డు వ్యవధిలోనే నిర్మాణం పూర్తిచేసుకుని ఇపుడు ప్రారంభోత్సవానికి సిద్ధం అవుతోంది. కొత్తభవనంలో 888 మందిసభ్యులు కూర్చునేందుకు వీలు ఉంది. 543 మంది సభ్యులు లోక్‌సభలోను, 250 మంది రాజ్యసభలోను కూడా సౌకర్యవంతంగా కూర్చునేందుకు అవకాశం కలుగుతోంది. ఉభయసభల సంయుక్త సమావేశం లోక్‌సభ ఛాంబర్‌లో నిర్వహించుకునేందుకువీలుగా విశాలమైన హాలును కూడ నిర్మించారు.

## వారం - వర్జ్యం

**25-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
షష్ఠి రా.02-55; పుష్యమి సా.04-12
వర్జ్యం లేదు
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. వృథా సంచారం చేస్తారు.

**వృషభం:** శ్రమ అధికం. ఉద్యోగులకు ధన లాభం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వ్యాపారులకు పోటీ ఏర్పడినా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు.

**సింహం:** వ్యాపారులకు బాగుంటుంది. కుటుంబం గౌరవం పెంపొందుతుంది.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉన్నతాధికారం లభిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలున్నా సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** గృహ లాభం క్రయ-విక్రయాలు లాభదాయకం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తవుతాయి. శ్రమ అధికం.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## మరో మహమ్మారి రెడీ!

ముప్పు ముగిసిపోలేదని ఆయన హెచ్చరించారు. 76వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ సందర్భంగా నివేదికను సమర్పించిన డబ్ల్యుహెచ్ఒ చీఫ్ కొవిడ్ 19 గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీకి ముగింపు ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా ఉన్న కరోనాకు ముగింపు కాదు. కొత్తగా వైరస్ వ్యాప్తి, మరణాల పెరుగుదలకు కారణమయ్యే మరో వేరియంట్ ముప్పు ఇంకా మిగిలే ఉంది. ప్రాణాంతకమైన సంభావ్యతతో ఉద్భవించే మరొక మహమ్మారి ముప్పు కూడా పొంచి ఉంది అని స్పష్టం చేశారు. కొనసాగుతున్న వైరస్‌వ్యాప్తి, సంక్షోభాల నేపథ్యంలో మనం ఎదుర్కొంటున్న ఏకైక మహమ్మారి ముప్పు నుంచి చాలా దూరంగా ఉంది అని టెడ్రోస్ తెలిపారు. అన్ని రకాల అత్యవసర పరిస్థితులును పరిష్కరించే ప్రతిస్పందించే ప్రభావవంతమైన ప్రపంచ యంత్రాంగాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. తదుపరి మహమ్మారి తలుపుతడిచే మనం నిర్ణయాత్మకంగా సమిష్టిగా ఉండాలని సలహా ఇచ్చారు. కొవిడ్ 19 గణనీయమైన ప్రభావం చూపిందని టెడ్రోస్ చెప్పారు.

## నేడు ఎంసెట్ ఫలితాలు

నిర్వహించిన ఇంజనీరింగ్ పరీక్షల ప్రాథమిక కీ పై 1700 అభ్యంతరాలు వచ్చాయి. అభ్యంతరాలను పరిశీలించడానికి ఎంసెట్-2023 అధికారులు సబ్జెక్టు ఎక్స్‌పర్ట్ కమిటీని నియమించారు. కమిటీ అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ కీని విడుదల చేసి ఫలితాలను సిద్ధం చేశారు. ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ ప్రవేశ పరీక్షకు 1,15,332 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,06,514 మంది(92.35శాతం) హాజరయ్యారు.

ఇక ఇంజనీరింగ్ పరీక్షలకు సంబంధించి 2,05,351 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,95,275 మంది(95.09శాతం) హాజరయ్యారు. మొత్తంగా ఎంసెట్-2023 పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో 3,20,683 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,01,789 మంది(94,11శాతం) విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

## నేడు చెబుతాం

ప్రారంభోత్సవానికి హాజరు కావడం లేదని ఇప్పటికే విపక్ష పార్టీలు తేల్చేశాయి. పార్లమెంట్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు బిహార్ డిప్యూటీ సిఎం,ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తెలిపారు. ప్రారంభోత్సవానికి తాము కూడా హాజరు కావడం లేదని ఎన్సీపీ ప్రతినిధి ఒకరు తెలిపారు.కొత్త పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని అన్ని విపక్ష పార్టీలు బహిష్కరిస్తున్నామని, మేం కూడా ఆ కార్యక్రమానికి వెళ్లడం లేదని శివసేన నేత సంజయ్ రౌత్ తెలిపారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:24/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 534986
2nd Prize Rs.7000/- 14768
3rd Prize Rs.3500/-
14061 15506 21047 28069 38224
67883 68923 72118 79615 80981
4th Prize Rs.200/-
2407 2618 2640 5554 5594 5797 5899
6292 6571 7294
5th Prize Rs.100/-
1255 1670 2665 3646 4718 5453 5632
6584 7222 8232
6th Prize Rs.50/-
0058 1672 2812 3798 5133 6729 8464
0112 1845 2836 3936 5170 6879 8513
0170 1967 2863 3992 5223 6931 8552
0238 1990 2869 4136 5245 7334 8941
0309 2066 2938 4168 5299 7362 9101
0363 2129 3055 4210 5339 7371 9253
0411 2193 3093 4239 5489 7397 9434
0597 2300 3139 4242 5717 7923 9564
0774 2412 3268 4245 6023 8008 9684
0853 2440 3278 4278 6038 8055 9755
1101 2477 3287 4370 6272 8090
1217 2594 3318 4440 6363 8190
1406 2634 3432 4570 6507 8209
1415 2645 3557 4750 6528 8298
1440 2747 3581 5062 6636 8351

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 173824
2nd Prize Rs.7000/- 18005
3rd Prize Rs.3500/-
11882 15795 33045 36266 44437
56831 59230 65165 71584 95680
4th Prize Rs.200/-
0870 1319 1899 3709 4927 6587 7999
8867 9694 9787
5th Prize Rs.100/-
0570 1095 1823 2722 4780 6206 6877
6894 7042 7898
6th Prize Rs.50/-
0043 1648 2924 4460 6564 7514 9010
0106 1672 3120 4571 6601 7565 9108
0194 1716 3139 4680 6612 7691 9156
0474 1763 3209 4751 6628 7740 9329
0627 1930 3246 4933 6629 7953 9444
0649 2133 3346 4961 6683 7957 9446
0705 2159 3476 5029 6750 8204 9506
0727 2238 3501 5319 6765 8319 9592
1101 2244 3682 5325 6787 8373 9702
1260 2321 3751 5542 6868 8381 9943
1272 2346 3926 5988 6917 8385
1300 2528 3942 6001 6968 8628
1334 2578 4222 6029 7147 8632
1414 2655 4342 6112 7281 8650
1588 2917 4359 6352 7442 8740

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:24/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 224270
2nd Prize Rs.7000/- 32645
3rd Prize Rs.3500/-
14139 19695 26601 49489 55448
65930 79235 87756 93373 95904
4th Prize Rs.200/-
0184 0301 0985 2778 3711 3931 4339
5309 7519 8270
5th Prize Rs.100/-
1028 1703 3308 3438 3867 4783 5268
6516 7857 8475
6th Prize Rs.50/-
0116 1694 2944 4709 5812 6707 8710
0209 1734 2953 4855 5885 7185 8990
0225 1915 2997 4941 5942 7249 9298
0372 1923 3006 5008 6099 7275 9403
0574 2023 3011 5018 6112 7298 9429
0699 2095 3378 5172 6116 7320 9458
0719 2409 3617 5176 6182 7375 9593
0858 2503 3712 5224 6273 7666 9651
1056 2550 3792 5401 6331 7937 9764
1169 2578 3796 5452 6385 8013 9960
1388 2607 3804 5530 6456 8160
1524 2621 4328 5559 6507 8314
1527 2629 4390 5604 6553 8392
1549 2699 4685 5625 6600 8408
1669 2838 4708 5771 6680 8632

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 754303
2nd Prize Rs.7000/- 79703
3rd Prize Rs.3500/-
07011 15062 16268 18384 19315
20718 23564 54562 71769 87794
4th Prize Rs.200/-
1797 2964 4082 5099 5707 6126 7045
7318 9028 9823
5th Prize Rs.100/-
0147 0243 0551 0632 2145 2925 4221
4801 6997 8399
6th Prize Rs.50/-
0127 1934 3000 4289 5620 7488 9407
0428 1971 3055 4347 5631 7528 9467
0524 1976 3154 4427 5668 7739 9505
0716 2055 3172 4462 6005 7990 9553
0726 2095 3180 4555 6261 7997 9603
0736 2121 3239 4720 6388 8006 9652
0893 2204 3294 4812 6665 8036 9697
1092 2425 3300 4911 6747 8133 9705
1230 2584 3461 4943 6775 8317 9746
1262 2665 3586 5041 6955 8408 9878
1339 2705 3726 5110 7114 8635
1529 2838 3864 5284 7197 8797
1593 2854 3877 5306 7211 8919
1668 2976 3905 5409 7290 9386
1744 2980 4088 5604 7421 9390

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:24/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 433664
2nd Prize Rs.7000/- 61831
3rd Prize Rs.3500/-
07826 11450 27092 48607 63943
70989 78745 85379 97153 98181
4th Prize Rs.200/-
0349 2052 3888 4139 4465 4765 5792
7008 8029 8437
5th Prize Rs.100/-
0467 1751 3696 4251 4507 4593 5112
6634 7891 9796
6th Prize Rs.50/-
0289 2750 4149 5398 6550 7921 9328
0551 2785 4397 5483 6594 7922 9359
0555 2861 4420 5587 6707 8103 9382
0735 2862 4609 5630 6766 8153 9424
0887 3086 4653 5709 6796 8226 9520
1187 3298 4755 5729 6880 8340 9562
1198 3328 4821 6007 6901 8520 9705
1226 3403 4831 6135 7038 8648 9791
1808 3448 5093 6230 7089 8670 9834
1828 3459 5200 6316 7113 8792 9850
1956 3562 5211 6321 7341 8846
2214 3898 5228 6334 7531 9141
2233 3944 5241 6430 7674 9212
2579 4066 5262 6505 7844 9218
2593 4077 5298 6527 7889 9228

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 829378
2nd Prize Rs.7000/- 33974
3rd Prize Rs.3500/-
01690 11288 21764 35257 36784
65870 66176 70519 83374 96002
4th Prize Rs.200/-
0777 0913 0976 1076 3437 4730 6362
7135 8112 8129
5th Prize Rs.100/-
0849 2004 3764 4855 5295 6619 7738
7928 9636 9796
6th Prize Rs.50/-
0133 2200 3642 5609 6821 8230 9301
0395 2249 4035 5662 6897 8253 9341
0422 2446 4208 5677 6934 8278 9412
0525 2525 4304 5725 6960 8455 9458
0566 2630 4329 5793 7059 8483 9578
0610 2642 4699 5864 7285 8543 9579
0614 2666 4725 5917 7399 8588 9641
0772 2734 4922 6088 7474 8709 9667
0851 2798 4975 6157 7568 8801 9907
1591 2839 5171 6278 7663 8921 9927
1737 3091 5533 6385 7671 8969
1876 3239 5538 6428 7849 8997
1883 3254 5557 6569 7909 9041
1886 3530 5573 6711 8076 9065
2059 3626 5594 6818 8162 9157

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:24/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 648949
2nd Prize Rs.7000/- 32609
3rd Prize Rs.3500/-
03224 22569 30952 33073 33437
36971 41782 46144 53254 57494
4th Prize Rs.200/-
0590 2451 3853 3875 3945 4262 8022
8318 9408 9986
5th Prize Rs.100/-
0939 1109 1382 4307 4904 7693 8455
8648 9688 9697
6th Prize Rs.50/-
0021 1736 3058 5095 6935 8059 9193
0033 1820 3065 5113 7037 8118 9429
0262 1934 3314 5175 7158 8143 9474
0358 1964 3559 5453 7228 8214 9579
0456 1982 3578 5630 7378 8395 9605
0815 2036 3608 5688 7402 8414 9716
0899 2088 3628 5866 7687 8692 9746
0982 2148 3666 6007 7754 8713 9782
1006 2535 3876 6122 7812 8766 9904
1136 2579 4549 6154 7820 8810 9933
1149 2669 4681 6197 7839 8954
1207 2797 4697 6246 7843 8995
1275 2864 4720 6618 7854 9027
1291 2953 4730 6739 7929 9080
1531 3027 4902 6817 7950 9143

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 454721
2nd Prize Rs.7000/- 25029
3rd Prize Rs.3500/-
01017 03433 11233 35619 46967
51277 73857 82452 89606 95518
4th Prize Rs.200/-
0419 1012 2317 3420 3685 5295 5503
6248 6846 9923
5th Prize Rs.100/-
0196 1689 4328 4806 5024 5545 6022
6664 8657 8972
6th Prize Rs.50/-
0076 1589 3345 4661 6455 7957 9075
0147 1663 3414 4705 6471 8146 9161
0298 1715 3460 4710 6486 8175 9252
0356 1828 3612 4734 6541 8202 9523
0463 1883 3794 4767 6617 8285 9564
0658 1937 3860 4978 6676 8373 9582
0702 2037 4096 5176 7058 8378 9722
0829 2039 4188 5298 7203 8479 9810
1034 2344 4275 5329 7296 8620 9861
1148 2348 4329 5337 7347 8731 9959
1182 2369 4333 5407 7407 8914
1202 2455 4408 5754 7442 8944
1239 2754 4623 5915 7591 8992
1440 2766 4645 6161 7753 9066
1518 2945 4652 6409 7894 9068

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:24/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 427628
2nd Prize Rs.7000/- 64845
3rd Prize Rs.3500/-
01570 02841 09559 11449 11613
16597 23532 40514 56522 88773
4th Prize Rs.200/-
0066 0107 0733 1738 5583 6331 8402
8982 9397 9932
5th Prize Rs.100/-
0478 0569 3311 6337 7028 7503 7745
8060 8267 9310
6th Prize Rs.50/-
0056 1324 2715 4729 6093 7671 8778
0165 1344 2767 4740 6116 7798 8952
0338 1348 2895 4814 6289 7830 9019
0379 1504 2963 5105 6332 7858 9029
0403 1525 3401 5163 6345 7881 9177
0533 1555 3412 5283 6368 7938 9201
0657 1573 3438 5293 6521 7946 9333
0660 1609 3521 5522 6543 7996 9338
0675 1672 3559 5582 6720 8221 9404
0782 1865 4034 5621 6809 8394 9492
0856 1910 4140 5659 6820 8471
0859 2105 4157 5666 7082 8547
1009 2159 4309 5726 7116 8664
1144 2481 4381 5766 7217 8688
1282 2511 4604 5886 7235 8708

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 536525
2nd Prize Rs.7000/- 73247
3rd Prize Rs.3500/-
00631 13943 16468 23020 43170
48056 56382 58023 67349 93932
4th Prize Rs.200/-
0064 0127 0598 0803 0938 4564 5050
7286 9532 9711
5th Prize Rs.100/-
0041 2469 2855 3046 3409 4488 4699
5027 8164 9493
6th Prize Rs.50/-
0165 1371 3322 5359 6959 8112 9113
0262 1414 3490 5382 6982 8117 9228
0341 1721 3543 5608 7105 8138 9336
0421 1791 3769 5710 7207 8172 9406
0467 1853 3848 5738 7433 8182 9550
0468 2039 4227 5750 7483 8254 9598
0515 2073 4256 6023 7487 8307 9728
0529 2074 4346 6116 7589 8451 9747
0553 2223 4429 6143 7622 8478 9820
0688 2643 4602 6151 7765 8480 9864
0914 2720 4742 6194 7787 8522
0929 2942 4866 6437 7879 8525
0950 3013 5105 6441 7889 8712
1044 3179 5211 6595 7939 8840
1046 3211 5234 6829 7971 8879

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:24/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 218902
2nd Prize Rs.7000/- 31207
3rd Prize Rs.3500/-
18527 29645 31807 42732 53420
64289 75828 86137 86763 97690
4th Prize Rs.200/-
1326 3128 3605 4419 7948 8358 8593
9150 9849 9856
5th Prize Rs.100/-
0448 1652 5172 5242 7142 7926 8207
8505 9013 9542
6th Prize Rs.50/-
0026 0827 2532 4260 6081 7602 9100
0039 0877 2707 4376 6107 7715 9172
0103 0888 2721 4461 6249 7824 9231
0112 0908 2729 4576 6275 7914 9622
0138 0992 2765 4588 6301 7966 9652
0157 1206 2806 4631 6434 7985 9770
0280 1362 2990 4905 6450 8166 9781
0314 1380 3298 4975 6516 8208 9786
0318 1461 3473 5200 6690 8216 9791
0319 1476 3522 5207 6718 8243 9942
0482 1795 3752 5209 7052 8320
0552 1902 3834 5313 7213 8427
0619 2131 4018 5351 7329 8561
0648 2334 4101 5402 7521 8824
0660 2414 4216 5583 7573 9084

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 139172
2nd Prize Rs.7000/- 85438
3rd Prize Rs.3500/-
17717 28589 39587 41244 52349
63315 74157 74673 85865 96474
4th Prize Rs.200/-
0819 1291 2158 2802 4612 5145 5224
6899 7857 8515
5th Prize Rs.100/-
0477 2137 2216 3842 4450 5073 5445
6532 6856 9725
6th Prize Rs.50/-
0021 1444 2847 4104 5473 6964 8314
0116 1528 2944 4111 5676 7110 8476
0287 1605 2970 4146 5726 7368 8680
0314 1636 3149 4254 5752 7374 9060
0472 1699 3288 4265 5876 7434 9133
0617 1719 3434 4293 5880 7448 9313
0622 1849 3496 4314 5902 7484 9607
0637 1871 3514 4792 6039 7490 9631
0677 1930 3541 4809 6308 7562 9652
0774 1967 3570 4892 6340 7581 9821
0892 1987 3756 4941 6604 7653
0941 2058 3781 5177 6633 7692
0984 2103 3805 5195 6681 8033
1026 2312 3839 5326 6725 8187
1237 2617 3989 5347 6910 8258

## నేడు లాసెట్, పిజి లాసెట్ పరీక్ష
### రెండు తెలుగు రాష్ట్రాల్లో 64 కేంద్రాలు
### 43,692 మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించే లాసెట్-2023, పీజీలాసెట్-2023 పరీక్షలను నేడు(గురువారం) రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిర్వహించనున్నారు. 3,5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాల కోసం లాసెట్-2023 పరీక్ష.. పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీలాసెట్-2023 పరీక్షను నిర్వహించ నున్నారు. లా కోర్సుల్లో ప్రవేశాల కోసం 43,692 మంది దరఖాస్తు చేసుకు న్నారు. పరీక్షలను ఒకే రోజు మూడు సెషన్‌లలో నిర్వహించనున్నారు. లాసెట్ పరీక్షల నిర్వహణ కోసం తెలంగాణలో 60 పరీక్షా కేంద్రాలను.. ఏపీలో 4 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం సెషన్‌లో 3సంవత్సరాల కోర్సు వారికి ఉదయం 9.30గంటల నుంచి 11 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షకు 31,485మంది దరఖాస్తు చేసుకున్నారు.రెండో సెషన్ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షనిర్వహిస్తారు.ఈ కోర్సులో చేరడానికి 8,858మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక 3వ సెషన్ సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు పీజీలా కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహిస్తారు. ఈ పరీక్షకు 3,349 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించేదిలేదని అధికారులు స్పష్టంచేశారు.గంటన్నర ముందునుంచే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఏడేళ్ల బాలికను రూ.4.50 లక్షలకు విక్రయం
### 38 ఏళ్ల వ్యక్తితో వివాహం



**జైపూర్, మే 24:** రాజస్థాన్‌లోని ధోల్‌పూర్ జిల్లాలో 38 ఏళ్ల వ్యక్తికి ఏడేళ్ల బాలికను నాలుగున్నర లక్షల రూపాయలకు విక్రయించిన సంఘటన బయటకు పొక్కింది. అంతేకాకుండా ఈ నెల 21న బాలికకు వివాహం జరిపించి నట్లు స్థానికుల సమాచారంతో అప్రమత్తమైన పెళ్లి పోలీసులు ఆ బాలికను ముందు రక్షించి సురక్షితంగా తరలించారు. ఏడేళ్లబాలికను నాలుగున్నర లక్షలకు కొనుగోలుచేసిన ఒక కుటుంబం 38 ఏళ్ల వ్యక్తితోపెళ్లిచేసింది. జిల్లాలోని మానియా ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. భూపాల్‌సింగ్‌కుటుంబం బాధిత బాలికను ఆమె తండ్రి నుంచి 4.50లక్షలకు కొనుగోలుచేసింది. ఆ తర్వాత భూపాల్‌సింగ్‌తో ఈ నెల 21నవివాహం జరిపించింది. మధ్యవర్తిగా జరిగిన ఒక హత్య కేసులోకుటుంబసభ్యులు కొందరు జైలుశిక్ష అనుభవించిన తర్వాత కు టుంబం మానియాలో స్థిరపడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్ల డయింది.బాలికను కొనుగోలుచేసితీసుకొచ్చి పెద్దవయసు వ్యక్తితో వివాహం జరిపించినట్లు పోలీసులకు సమాచారం చేరగడంతో హుటాహుటిన రంగ ప్రవేశంచేసారు. నిందితుడి ఇంటిపై దాడిచేసి బాలికను రక్షించారు. పెళ్లి కుమార్తెకు వేసినట్లు ఆమెచేతులు కాళ్లను హెన్నాతో అలంకరించారు.బాలికను విక్రయించినట్లు ఆమె తండ్రి అంగీకరించాడు. కేసు నమోదుచేసకున్న పోలీసులు ఈ ఘటనలోపాల్గొన్న వారిపై ఆరా తీస్తున్నారు.

## జూన్ 5 నుంచి ఆర్‌జీయూకేటీలో అడ్మిషన్లకు దరఖాస్తులు
### జూన్ 1న నోటిఫికేషన్, 19 వరకు దరఖాస్తుల స్వీకరణ
### 26న సెలక్షన్ లిస్టు ప్రకటన, జులై 1 నుంచి కౌన్సెలింగ్
### ఆర్‌జియూకెటి విసి వెంకటరమణ

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బాసరలో గల రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజిస్(ఆర్‌జీయూకేటీ) త్రిపుల్ ఐటీలో 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశాలకు జూన్ 5 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జూన్ 1న జారీ చేయనున్నట్టు యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు. ఇందు సంబంధించిన షెడ్యూల్‌ను ఆయన బుధవారం మీడియాకు తెలిపారు. జూన్ 1న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. జూన్ 5 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. స్పెషల్ కేటగిరీకి చెందిన పీహెచ్‌సీ, ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటాకు చెందిన విద్యార్థులు జూన్ 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ప్రాథమిక సెలక్షన్ లిస్టును జూన్ 26న ప్రకటిస్తారు. ఫేజ్-1 కౌన్సెలింగ్‌ను జులై 1 నుంచి ప్రారంభించనున్నట్టు వీసీ తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఓసీ, బీసీ విద్యార్థులకు రూ. 500 ఫీజుగా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 450గానిర్ణయించారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వారికి రూ. 1500 కాగా..ఎన్‌ఆర్‌ఐలకు 100 యూఎస్ డాలర్లుగా ఫీజును నిర్ణయించారు.

## దశాబ్ది ఉత్సవాలు, పోడు పట్టాలపై నేడు కలెక్టర్లతో సిఎం కెసిఆర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే23:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు, తెలంగాణకు హారిత హారం, గిరిజనుకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం. పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ తదితర కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసేందుకు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సదస్సు జరుగనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ సదస్సుకు మంత్రులు అందరూ హాజరు కానున్నారు. జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అన్ని శాఖల ప్రధాన అధికారులు కూడా హాజరు కానున్నారు.

## పార్లమెంట్ నూతన భవనాన్ని లోక్‌సభ స్పీకర్ ప్రారంభిస్తేనే వెళ్తా: ఎంపీ అసదుద్దీన్ ఓవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే23:** ప్రధాని నరేంద్రమోడీపై ఎంఐఎం అధినేత,ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విమర్శలు గుప్పించారు. పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ కాకుండా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలా అయితేనే తాను భవన ప్రారంభోత్సవానికి వెళ్తానని లేదంటే వెళ్లనని తేల్చి చెప్పారు. మరోవైపు పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ కాకుండా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించాలని కాంగ్రెస్‌పార్టీ సహా విపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రధాని ప్రారంభిస్తే తాము ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని పేర్కొన్నారు. మే 28న జరిగే పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీతో పాటు తృణమూల్ కాంగ్రెస్,ఆమ్ అద్మీ పార్టీ, సిపిఎం,సిపిఐ సహా 19 పార్టీలు హాజరుకాబోమని ఇప్పటికే స్పష్టం చేశాయి.

## గోషామహల్ ఎంఎల్‌ఏ రాజాసింగ్‌పై రాజస్థాన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** నగరంలోని గోషామహల్ బిజెపి ఎంఎల్‌ఏ రాజా సింగ్‌పై రాజస్థాన్‌లో కేసు నమోదయ్యింది. ఇటీవల ఆయన రాజస్థాను సంద ర్శించి పలు కార్యక్రమాల్లో పాల్గొనడం తెలిసిందే. మహారాణ ప్రతాప్ వర్థంతి కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్ ప్రసంగించారు. అయితే ఈ ప్రసంగంలో మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన మాట్లాడారని కున్వాడి పోలీసు స్టేషన్‌లో ఐపిసి 153 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. దీనిపై రాజాసింగ్‌కు అక్కడి పోలీసులు సమాచారం అందించారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం...మరో ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాం కేసులో మరో ముగ్గురిని ఈ కేసును విచారి స్తున్న సిట్ అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈ స్కాంలో ఇప్పటి వరకు అరెస్టయిన వారి సంఖ్య 40కి చేరింది. ఇప్పటి వరకు 37 మందిని అరెస్టు చేయగా తాజాగా బుధవారం నాడు డిఎఓ ప్రశ్నా పత్రం లీకేజి వ్యవహారంలో ఈ పత్రాన్ని కొన్నందుకు నల్లగొండ జిల్లాకు చెందిన అన్నాచెల్లెలు విక్రం, దివ్యతో పాటు ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం అమ్మినందుకు రవికిషోర్ అనే వ్యక్తినిసిట్ కటకటాల్లోనెట్టారు.ఈ కేసులో మొదటగా అరెస్టయిన రేణుకా రాథోడ్, ఆమె భర్త డాక్యా నాయక్ నుంచి వీరు డిఎఓ, ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రాలను కొనుగోలు చేసినట్లు తేలింది. వీరిని రిమాండుకు తరలించారు. ఈ కేసులో మరింత సమాచారం సేకరించేందుకు వీరిని వారంరోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్‌అధికారులు నాంపల్లికోర్టులో పిటిషన్‌దాఖలు చేయనున్నారు.

# నకిలీ ఐపిఎస్ గుట్టురట్టు...

## ఐపిఎస్ అధికారిగా, ఆర్మీ మేజర్‌గా చలామణి

**హైదరాబాద్(గచ్చిబౌలి), మే 24 ప్రభాతవార్త:** చదువుకునే రోజుల నుంచి పోలీసు కావాలని భావించిన ఓ వ్యక్తి, పోలీసు ఉద్యోగాల పరీక్షల్లో విఫలం కావడంతో ఏకంగా నకిలీ పోలీసు అవతారం ఎత్తి అమాయకులను మోసం చేయడం ప్రారంభించాడు. ఇతని భారిన పడి ఎంతోమంది అమాయకులు నిలువుదోపిడీకి గురికాగా, ఉద్యోగాల పేరుతో అమాయకులను మోసం చేసే వారి నుంచి సైతం విచారణ పేరుతో డబ్బు రాబట్టిన కిలాడీ కేటుగాడిని పోలీసులు అరెస్టు చేశారు. ఐపిఎస్, ఆర్మీ మేజర్‌గా ఛలామణి అవుతూ అమాయకులను నట్టేట ముంచుతున్న నకిలీ అధికారిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుగా చలామణి అయ్యేందుకు ఈ నకిలీ అధికారి ఏకంగా పోలీసు దుస్తులతో పాటు ఓ పిస్తల్, బేడీలు, లాఠి వంటి వస్తువులను సమకూర్చుకొని, విచారణ పేరుతో కొందరిని థర్డ్ డిగ్రీ ఉపయోగించి వారి నుంచి డబ్బు రాబట్టుకున్న ఉదంతం విచారణలో వెలుగు చూడడంతో పోలీసులే విస్తుపోతున్నారు. రామ్ ఐపిఎస్ పేరుతో దర్జాగా ప్రజల మధ్య తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్న ఘరానా నిందితుడిని సైబరాబాద్ పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేసిరిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలనుబుధవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఇంచార్జ్ డిసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెస్ట్‌గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన నాగరాజు కార్తీక్ రఘు అలియాస్ కార్తీక్(25) భీమవరంలో 2016లో డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం నగరానికి వచ్చాడు. చదువుకునే రోజుల నుంచి పోలీసు కావాలని పలు పోటీ పరీక్షలకు హాజరైన కార్తీక్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో చివరికి నకిలీ పోలీసు అవతారం ఎత్తాడు. నగరానికి వచ్చిన కొత్తలో 2017లో గౌస్‌పాషా ట్రావెల్ ఏజెన్సీలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేసి ఇన్నోవా కారును దొంగిలించాడు. దీంతో సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదుకాగా జైలుకు వెళ్లి 6నెలల శిక్ష తరువాత బయటకు వచ్చి మహారాష్ట్రలో బోర్‌వెల్ ఆపరేటర్‌గా పనికి చేరాడు. అనంతరం 2018లో తిరిగి నగరానికి వచ్చిన కార్తీక్ బంజారాహిల్స్‌లో ఉండే సాఫ్ట్‌వేర్ సంస్థ యజమాని రాధాక్రిష్ణ వద్ద డ్రైవర్‌గా చేరి మూడు నెలల పాటు పనిచేశాడు. యజమానికి చెందిన వెరిటో కారును మరో ఇద్దరితో కలిసి చోరీ చేసి పరారీ కావడంతో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో సైతం జైలుకు వెళ్లిన కార్తీక్ కొద్దిరోజుల్లోనే బెయిలు మీద విడుదలయ్యాడు. అనం తరం గచ్చిబౌలి అంజయ్యనగర్ లోని ఎక్స్‌పర్ట్ సెక్యూరిటీ సర్వీసెస్‌లో సూపర్‌వైజర్‌గా విధుల్లో చేరాడు.అక్కడ పనిచేస్తున్న మాజీ ఆర్మీ ఉద్యోగి బిక్కుదర్‌దాస్‌తో పరిచయం పెంచుకొని ఆర్మీ ర్యాంకులు, దుస్తులు,బ్యాచ్‌లు తదితర వివరాలను తెలుసుకున్నాడు.



నిందితుడి వద్ద స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న డిసిపి శ్రీనివాసరావు తదితరులు

**నకిలీ అధికారి అవతారం:** కొద్దిరోజుల్లోనే అక్కడ ఉద్యోగం మానివేసి ఆర్మీలోని పారా సెక్యూరిటీ ఫోర్స్ డ్రెస్సును కొనుగోలు చేసి తన సొంతగ్రామం వెళ్లి తన బంధువులు, సన్నిహితులకు తాను పారా ఎస్ఎఫ్‌లో మేజర్‌గా పనిచేస్తున్నట్లు నమ్మించాడు. అక్కడ సైనిక్ డిఫెన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగులను చేరదీసి వారికి ఆర్మీ ట్రైనింగ్ ఇవ్వసాగాడు. స్థానిక పొద్దురు పోలీసులకు ఇతనిపై అనుమానం రావడంతో ఆర్మీ కార్యాలయంలో విచారించి కార్తీక్‌ను నకిలీ ఆర్మీ అధికారిగా తేల్చిన పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 2020లో మరోసారి నగరానికి తిరిగి వచ్చిన కార్తీక్ మధుసుధన్ రావు అనే వ్యాపారవేత్త వద్ద నుంచి డబ్బు గుంజాలని పథకం వేశాడు. మరో ముగ్గురితో కలిసి ఇంటలీజెన్స్ అధికారులమంటూ బంజారాహిల్స్‌లోని మధుసుధన్ ఇంట్లో సోదాలు నిర్వహించి 1లక్ష రూపాయలతో ఉడాయించాడు. అనంతరం ఇంటలీజెన్స్ అధికారులమంటూ నమ్మించి శ్రీనివాస్ ముదిరాజ్ అనే అంబులెన్స్ సర్వీసు యజమానిని, అతని కుమారుడు సాయి నిఃల్‌ను కిడ్నాప్ చేసి 50వేల రూపాయలతో ఉడాయించారు. ఈ ఘనటలో ఆర్‌సి పురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అనంతరం ఆర్మీ అధికారినంటూ నమ్మించి మదీనగూడలోని నేత్ర చికిత్స ఆసుపత్రిని ముఖ్యఅతిథిగా ప్రారంభించి, వారి వద్ద నుంచి 1.30లక్షల రూపాయలు తీసుకో వడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో సైతం కేసు నమోదైంది. అనంతరం పోలీసు అధికారిగా నమ్మించిన కార్తీక్ తన సహచరులు దీపక్ కుమార్, పల్లస్వామితో కలిసి దిలిప్‌కుమార్ అనే వ్యక్తిని ఫోరం మాల్ నుంచి కిడ్నాప్ చేశారు. అతని వద్ద 1.90 లక్షలు వసూలు చేసి సూర్యాపేటలో వదిలి పరారయ్యారు. ఈ ఘనలో కెపిహెచ్‌బి పోలీసులు కేసు నమోదు చేసి కార్తీక్‌తో పాటు అతని ఇద్దరు సహచరులను అరెస్టు చేసి పిడియాక్ట్ నమోదు చేశారు. తిరిగి మే 2022లో జైలు నుంచి బెయిలు మీద విడుదలైన కార్తీక్ సొంత గ్రామానికి వెళ్లి ఓ వ్యభిచార గృహం నిర్వాహకురాలిని రాజమండ్రి సిఐ పేరుతో బెదిరించి 50వేలు వసూలు చేశాడు. గంజాయి స్మగ్లర్ శివను సైతం ఇంటరాగేషన్ పేరుతో పిలిపించుకొని అతని వద్ద 30వేలు వసూలు చేశాడు. అనంతరం ఏలూరులో నిరుద్యోగుల వద్ద రైల్వేలో ఉద్యోగాల పేరుతో డబ్బు గుంజుతున్న రవిశంకర్‌ను కిడ్నాప్ చేసిన కార్తీక్ ఇంటర్ స్టేట్ క్రైం బ్రాంచ్ అధికారినంటూ 2లక్షల రూపాయలు వసూలు చేయడంతో పాటు అతని ఇంటిని తన పేరుమీద రాయించుకున్నాడు. అనంతరం రవిశంకర్ చేతిలో మోసపోయిన వారి వద్ద నుంచి సైతం 3.70లక్షలు వసూలు చేయడంతో పాటు బాధితుల పేరుచెప్పి రవిశంకర్ కుటుంబ సభ్యులను బెదిరించాడు. సమస్యను పరిష్కరించాలని వారు కోరడంతో రవిశంకర్‌ను ఎన్‌కౌంటర్ చేసినట్లుగా నకిలీ చిత్రీకరణ చేసి బాధితులను నమ్మించాడు. కార్తీక్ జైలులో ఉండగా పరిచయమైన యశ్వంత్ సహాయంతో పిస్తోలును కొనుగోలు చేసి, పోలీసు యూనిఫాం, బ్యాడ్జలు, వాకీటాకీ వంటి సామాగ్రితో నకిలీ ఐపిఎస్ అధికారి అవతారం ఎత్తాడు. గాంధీనగర్‌కు చెందిన ఎడిటర్ గోస్ల జ్యోతిష్నాను సైతం పోలీసు అధికారినంటూ నమ్మించి తక్కువ ధరకు కారు ఇప్పిస్తానని చెప్పి జార్ఖండ్ తీసుకువెళ్లి 9 లక్షల రూపాయలతో ఉడాయించాడు. తాజాగా పోలీసు అధికారినంటూ కుమార్ అనే వ్యక్తిని మోసగించేందుకు ప్రయత్నించాడు. ప్రసాద్ అనే వ్యక్తి నుంచి రావాల్సిన 14లక్షలు ఇప్పిస్తానని చెప్పి కుమార్ వద్ద 1లక్ష రూపాయలకు భేరం మాట్లాడుకొని 30 వేలు అడ్వాన్సుగా తీసుకున్నాడు. ఎంతకూ ప్రసాద్ నుంచి డబ్బు ఇప్పించకపోవడంతో అనుమానం వచ్చిన కుమార్, అతని సొదరుడు మహేశ్‌లు నిలదీయడంతో వారినే బెదిరించాడు. దీంతో కుమార్, మహేశ్‌లు మాదాపూర్ పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో కార్తీక్ మీద నిఘా పెట్టిన పోలీసులు మాదాపూర్ ఫ్యాబ్ హోటల్‌లో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు కార్తీక్ వద్ద నుంచి ఓ పిస్తోలు, 9 రౌండ్ల బుల్లెట్లు, ఆర్మీ, పోలీసు యూనిఫాంలు, తెలంగాణ పోలీసు, ఢిల్లీ పోలీసు, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ పేరుతో ఉన్న నకిలీ ఐడీ కార్డులు, రామరాజు పేరుతో ఉన్న నేం బ్యాడ్జ, డిజిటల్ స్టాంప్ ప్యాడ్, చేతి బేడీలు వంటి పోలీసు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, ఎస్‌ఓటీ డిసిపి రషీద్, అడిషనల్ డిసిపి నారాయణ గౌడ్, ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, మాదాపూర్ ఇన్స్‌పెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





ఆర్మీ, పోలీసు అధికారి వేషధారణలో నిందితుడు కార్తీక్

# 11లక్షల ఎకరాలకు పోడు పట్టాలివ్వాలి

### జీవో 111పై విపక్షాలతో చర్చించి పారదర్శకంగా ముందుకు సాగాలి
### లెఫ్ట్ తోడ్పాటుంటే బిఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 11 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలివ్వాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. జీవో 111పై విపక్షాలతో చర్చించి పారదర్శకంగా ముందుకు సాగాలని సూచించారు. సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది. సమావేశం అనంతరం తమ్మినేని తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. అయితే కమ్యూనిస్టుల తోడ్పాటు ఉంటే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు వచ్చే అవకాశముందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఆ ప్రభావం ఉంటుందని తమ్మినేని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ మొదటి స్థానంలో ఉందని.. రెండోస్థానంలో కాంగ్రెస్ కొనసాగుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కొన్ని సెక్షన్లలో అసంతృప్తి ఉందన్నారు. వచ్చేనెల 24 నుంచి పోడు భూములకు పట్టాలను పంపిణీ చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడం శుభపరిణామం అన్నారు. అయితే ఎంత మందికి ఇస్తారనేదానిపై అయోమయం నెలకొందన్నారు. 11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలివ్వాల్సిందేనని తమ్మినేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరడానికి సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ తీసుకుని ఒత్తిడి తేవాలని సమావేశంలో నిర్ణయించినట్టు తమ్మినేని వీరభద్రం తెలిపారు. రూ. 2వేల నోట్ల రద్దు అనవసర చర్య అని తమ్మినేని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. దానివల్ల నల్లధనం నియంత్రణ, దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడేది ఏమీ లేదన్నారు. గతంలో రూ. 500, రూ. 1000 నోట్లను రద్దు చేసినప్పుడు అదే రుజువైందని తమ్మినేని వీరభద్రం గుర్తు చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలపై ఆంక్షలు సరైనవి కావన్నారు.

## యాసంగి సాగు కాలాన్ని ముందుకు జరపడంపై మంత్రివర్గ ఉప సంఘం భేటీ

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి వరి పంట కోతల ఆలస్యం కారణంగా అకాల వర్షాలతో జరిగే నష్టాన్ని నివారించేందుకుగాను ప్రభుత్వం ప్రయత్నాలు ఆరంభించింది. ఇందులో భాగంగా యాసంగి పంటల సాగు కాలాన్ని ముందుకు జరిపేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సచివాలయంలో బుధవారం భేటీ అయింది. యాసంగి వరి పంట కోతల సమయంలో అకాల వర్షాల కారణంగా జరిగే నష్టం ఒక్క రైతుకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఉంటుందని అభిప్రాయపడింది. ఈ నష్టం నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పంట కాలాన్ని ముందుకు జరిపేందుకు ఎటువంటి విధానాలు అవలంబించాలో సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. యాసంగి సాగులో యాజమాన్య పద్ధతులు, తక్కువ కాలంలో తక్కువ పెట్టుబడి, ఎక్కువ దిగుబడి ఇచ్చే వరి రకాల సాగు తదితర అంశాలను గూర్చి ప్రస్తావనకు వచ్చాయి. వీటికి సంబంధించి శాస్త్రవేత్తలు, నిపుణులు, అధికారులతో మంత్రివర్గ ఉప సంఘం చర్చించింది. ఈ ఉపసంఘంలో వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, కె ఈశ్వర్, కమలాకర్, ఎ దయాకర్‌రావులు ఉన్నారు.

## తెలంగాణ టిడిపి నూతన కార్యవర్గంలో మరో 29 మందికి చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో 29 మందికి నూతన కార్యవర్గంలో చోటు కల్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పి.చంద్రయ్య(పరిగి), రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా అజ్మీరా రాజు నాయక్(భూపాలపల్లి),గడ్డి పద్మావతి (కంటోన్మెంట్), బండారి వెంకటేశ్(కార్వాన్) నియమితులయ్యారు. రాష్ట్ర అధికార ప్రతినిధులుగా బిల్డర్ ప్రవీణ్(అంబర్‌పేట్),మ్యాడమ్ రామేశ్వర్‌రావు(రాజేంద్రనగర్),డాక్టర్ ఏఎస్‌రావు(గోషామహల్), ముప్పిడి గోపాల్(కంటోన్మెంట్), సూర్యదేవర లత(జూబ్లీహిల్స్) నియమితులయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శులుగా గాంధీ(ఎల్‌బి నగర్),సుజాత(ఖైరతాబాద్), ప్రకాశ్ ముదిరాజ్(ఎల్‌బినగర్),జి.జగదీష్ యాదవ్(ఖైరతాబాద్),మండూరి సాంబశివరావు(సనత్‌నగర్),పుట్టిరాజు(మెదక్),బిక్షపతి ముదిరాజ్ (శేరిలింగంపల్లి),లీలా పద్మ(జూబ్లీహిల్స్),వేజెండ్ల కిషోర్‌బాబు(కూకట్‌పల్లి), మాధవరెడ్డి(వనపర్తి) నియమితులయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా నిమ్మకాయల ఏడుకొండలు(రామగుండం), ఎండీ ఇమాం(మహబూబాబాద్), పి.నందకిశోర్(ఖైరతాబాద్), రాజేంద్రప్రసాద్(సనత్‌నగర్), ఎం.రాజు (సనత్‌నగర్), జీలమోని రవిందర్(ఇబ్రహీంపట్నం),బయ్య నారాయణ (కోదాడ), సుతారపు వెంకట నారాయణ(మహబూబ్‌నగర్), ఎం.రాజు (శేరిలింగంపల్లి), తలారి శ్రీకాంత్(ముషిరాబాద్)నియమితు లయ్యారు.

చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా బడుగు దానయ్య (భువనగిరి), తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ముంజా వెంకట రాజం(స్టేషన్‌ఘన్‌పూర్) నియమితులయ్యారు. తాజా నియమకాలతో కలిపి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గం సభ్యుల సంఖ్య 62కు చేరింది. సినియారిటీ,పనితీరు,ప్రాంతాలు,ఇతర సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని మహానాడు అనంతరం మరో విడత రాష్ట్ర కార్యవర్గాన్ని విస్తరిస్తామని, అర్హులైన నాయకులను పార్టీ అనుబంధ విభాగాల పదవుల్లో నియమిస్తామని కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడించినట్లుగా టిటిడిపి మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

## జూన్ నుండి అంగన్వాడీల్లో సన్న బియ్యం

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాలకు సన్న బియ్యం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ నెల నుండి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాచరణను రూపొందించింది. ఆరోగ్య లక్ష్మి పథకంతో లబ్దిదారులకు దొడ్డు బియ్యం నుండి విముక్తి కల్పించేందుకు గాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. అగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి పథకం కింద నమోదైన గర్భిణులు,బాలింతలు, పిల్లలకు మధ్యాహ్నం సమయంలో పోషకాలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారు. భోజనంలో ఉడకబెట్టిన గుడ్డును కూడా ఇస్తున్నారు. అలాగే గ్లాస్‌పాలను కూడా సరఫరా చేస్తున్నారు. మెనూప్రకారం పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు,పప్పు దినుసులు తదితర వస్తువులతో కూడిన పోషక పదార్థాలను భోజనం కింద పెడుతున్నారు. అయితే ఇక దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యాన్ని అంగన్వాడీలకు అందించనున్నారు.

## విత్తన శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** సిద్దిపేట్ మండలం ఇర్కోడ్ పరిధిలోని విత్తశుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయ ఏడీఏ పద్మజ, విత్తన ధృవీకరణ అధికారి పృధ్వీరాజ్‌తో కూడిన బృందం తనిఖీ చేసింది. విత్తన వ్యాపారులు ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. చట్టాలను అతిక్రమించి ఎవరైనా ప్రవర్తిస్తే వారిని ఉపేక్షించేది లేదన్నారు. చట్ట ప్రకారం ఇటువంటి వ్యాపారుల లైసెన్సులను రద్దు చేయడమే కాకుండా వారికి జరిమానాతో పాటు, జైలు శిక్షను విధిస్తామని స్పష్టం చేశారు. కాగా ఏడీఏ పద్మజ బృందం చేర్యాల పట్టణంలోని పలు ఎరువులు దుకాణాలోను సందర్శించి వాటి నిల్వలు, రికార్డులను పరిశీలించారు.

## కేజ్రీవాల్, కవితపై మళ్లీ ఆరోపణలు చేసిన సుఖేష్ చంద్రశేఖర్

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** వందల కోట్ల రూపాయల చీటింగ్ కేసుల్లో అరెస్టయి తీహార్ జైల్లో వున్న సుఖేష్ చంద్రశేఖర్ ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, బిఆర్ ఎస్ ఎంఎల్‌సి కవితపై మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. గతంలో పలుమార్లు కేజ్రీవాల్, కవితపై ఆరోపణలు చేయడంతో పాటు వారిద్దరికి తాను కోట్లాది రూపాయలు లంచాలు ఇచ్చినట్లు లేఖలు విడుదల చేయడం తెలిసిందే. తాజాగా ఇతను తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్, కవితలపై ఆరోపణలు చేస్తూ లేఖను విడుదల చేశాడు. కేజ్రీవాల్ ఇంట్లో వున్న ఫర్నీచర్‌కు అయిన ఖర్చు తానే భరించానని ఆ లేఖలో అతను తెలిపాడు. దీనికి సంబంధించిన బిల్లులు తన వద్ద వున్నాయని అతను తెలి పాడు. కాగా బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత షెల్ కంపెనీల నుంచి మారిషస్ లోని కైలాష్ గెహ్లాట్ బంధవుల 25 నుంచి 30 కోట్ల రూపాయల నగదు బదిలీ అయ్యిందని కూడా సుఖేష్ తెలిపాడు. కాగా ఈ వాస్తవాలు బయటపెడుతున్నందుకు తనను వేధింపులకు గురి చేస్తున్నారని అతను తెలిపాడు. త్వరలోనే కేజ్రీవాల్‌కు సంబంధించిన మరో కుంభకోణాన్ని బయటపెడతానని అతను తన లేఖలో తెలిపాడు.

### ఆప్ నేత సంజయ్ సింగ్ సహాయకుల కార్యాలయాలపై ఈడీ దాడులు

ఇదిలావుండగా ఈడీ అధికారులు బుధవారం నాడు ఢిల్లీలో ఆప్ నేత సంజయ్ సింగ్ సహా యకుల ఇళ్లపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు సంజయ్ సింగ్ ట్విట్ చేశారు. ఢిల్లీలోని విఠల్ భాయ్ పటేల్ హౌస్‌లోని సర్వేష్ మిశ్రా, అజిత్ త్యాగి, పునీత్ త్యాగి, అమిత్ గోయల్, ఇళ్లపై ఈ దాడులు జరిగాయని ఆయన తెలిపారు.

## మినిమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్‌గా పి.నారాయణ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వయిజరీ బోర్డు చైర్మన్‌గా పులిమామిడి నారాయణను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది.రెండేళ్ల పాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం 2011లో ఆయన సిఎం కెసిఆర్ సమక్షంలో సిపిఐ నుంచి బిఆర్ఎస్‌లో చేరారు. నారాయణ స్వస్థలం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం నాంచారి గ్రామం. ఆయనది మధ్య తరగతి రైతు కుటుంబం.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD

O.A No. 817 of 2022
HDFC BANK LIMITED ...Applicant
AND
M/S.VELOCITY ROCK MACHINERY TOOLS PRIVATE LIMITED AND ANOTHER ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **M/s.Velocity Rock Machinery Tools Private Limited,** Rep. By A Mallikarjuna Reddy, Age: Major, Occ: Business, #shop No 17, Door No.1-4-220/17/G1 to G3, Enclave, Nethji Nagar X Road, ECIL, Hyderabad, Telangana-500062. ...(Borrower)
2. A Mallikarjuna Reddy, Age: Major, Occ: Business, #shop No 17, Door No 1-4-220/17/G1 TO G3, Enclave, Nethaji Nagar X Road, Ecil, Hyderbad, Telangana-500062. (Guarantor)
... Defendants

Please take the summons in the above **O.A.No.817 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs.29,24,724.22 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu Daily,** newspaperand posted the matter to **10.05.2023.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii)You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **10.05.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1stfloor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence **10TH Day of May, 2023.**

**(By Order of the Court)**
**Asst Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**



**తెలంగాణ ప్రభుత్వం**
**సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్ కార్యాలయం సంగారెడ్డి**

ఇ-నిట్ నెం: 2/SE/(R&B) SRD/TS/2023-24, టెండరు ప్రకటన తేది: 23.05.2023
పనుల సంఖ్య: 5 పనులు, పనుల పేరు: యాదాద్రి భువనగిరి జిల్లాలో 1 పనులు, మెదక్ జిల్లాలో 3 పనులు, మరియు సిద్దిపేట జిల్లాలో 1 పని, మొత్తం ECV విలువ: రూ.224 లక్షలు, టెండర్ డాక్యుమెంట్‌ల డౌన్‌లోడ్: 25.05.2023 8 PM వద్ద నుండి 31.05.2023 మ.3.30 గం. వరకు, మరియు బిడ్ డాక్యుమెంట్‌ల దాఖలు, టెక్నికల్ బిడ్ తెరుచుట: 31.05.2023 మ.3.45 గం. వద్ద, ప్రైస్ బిడ్ తెరుచుట: 31.05.2023 సా.4.00 గం. వద్ద. సంప్రదించవలసిన నెం: 08455-278677. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో 25.05.2023 8 PM వద్ద నుండి 31.05.2023 మ.3.30 గం. వరకు, మధ్యలో టెండర్ డాక్యుమెంట్‌లు అందుబాటులో ఉండును. వివరాలు www.tender.telangana.gov.in కు లాగిన్ అయి చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) తరపున, సర్కిల్ సంగారెడ్డి
DIPR.No.485-DP/CL/Advt/1/2023-24, తేది: 24.05.2023



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD**
1st Floor, Triveni Complex, Abids at Hyderabad.

**Summons Under Section I9 (4) Read with Sub Rule 2(A) of Rule 5 of the Debts Recovery Tribunal ( Procedure Rules) Rules , 1993**
**O. A.No.992/2022**
**The South Indian Bank Limited,** LB Nagar Branch, Hyderabad Rep. by its Branch Manager
Vs.
**Sri Bellamkonda Nageswara Rao** and another

To
**D2. Smt. B.V.N. Lakshmi, W/o. Sri Bellamkonda Nageswara Rao,**
Plot No. A63,Flat No.G-3, H.No.8-3-222/A/16, Madhuranagar, Hyderabad-500038.

**SUMMONS THROUGH PAPER PUBLICATION**

Whereas O.A.No. 992/2022 was listed before Hon'ble Registrar. Whereas this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of the debt **Rs.81,33,889.30 ps**
In Accordance with Sub- Section (4) of section I9 of the Act, you, the Defendants as under:
i). To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properiies and assets specified by the applicant under serial number 3A. of the original application;
iii) you are restrained from dealing with or disposing of secured assets or other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar Debts Recovery Tribunal on **30-06-2023 at Hyderabad 10.30 A.M** failing which the application shall be heard and failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **10th day of May, 2023**

**Signature of the Officer Authorized**
**Debts Recovery Tribunal-2, Hyderabd**

వార్త


రాజకీయాలలో తప్పులుచేస్తే వాటి విషఫలితాలను లక్షలు, కోట్లమంది అనుభవించవలసి వస్తుంది.

-గోథే

# ధరలు అదుపు చేయలేరా?

ప్రదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఆ సంకల్పలోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యలు ఎలాఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం త్రికరణశుద్ధిగా జరగడం లేదనిచెప్పొచ్చు. ధరల నియంత్రణకు సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటుచేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని హెచ్చరికలు చేస్తున్నా దళారులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని పాలకులు ప్రకటించడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారి పోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రాను రాను తగ్గిపోతున్నాయి. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థులైన అధికారుల బదలీ వేటుతో శంకరగిరిమాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమయినా రానురాను పెరిగిపోయింది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకిత భావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువై పోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్రవహిస్తున్న కొందరు పెద్దలు, మరి కొందరు అక్రమ వ్యాపారులతో మమేకం అవుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులు, కుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. అసలు రాజకీయమే వ్యాపకంగా జీవనంసాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది.ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందనే విషయం విస్మరించలేం. కొందరు బడా వ్యాపారులు, మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడడంతో నల్లబజారు వ్యాపారానికి అదుపులేకుండాపోతున్నది. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్నికేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్య కారణాల్లో ఇదొకటి. ఇక ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. ఇటీవల కాలంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పప్పుదినుసులే కాదు ప్రజలు నిత్యం వాడే ఉప్పు, కారం, నూనెలు వంటి ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. నూనెల ధరల విషయంలో కొంత మేరకు తగ్గినా కల్తీ పెరిగిపోయింది. ఈధరల పెరుగుదల నియంత్రణపై కమిటీలు పెట్టినా అవి సమీక్షలపేరుతో కాలం గడుపుతున్నాయి. పప్పుదినుసుల సాగువివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. ఈ యేడాది అకాల వర్షాలు, వడగండ్ల వానలతో మరింతపడిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందుగానే డిమాండ్‌ను అంచనా వేసుకొని కొందరు దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచుకునేందుకు పావులు కదుపుతూనే ఉంటారు. ప్రస్తుతం కంది పప్పు ధర మొన్నటివరకు కిలో వందరూపాయలు ఉంటే ప్రస్తుతం నూటయాభైకి చేరింది. త్వరలో రెండువందలకు చేరే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే కొందరు దళారులు కందిపప్పును నల్లబజారుకు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతోపాటు మినుములు, పెసర, శనగ, తదితర పప్పు దినుసుల ధరలు పెరిగే అవకాశం ఉంది. కేంద్రప్రభుత్వం కందిపప్పుకు కనీస మద్దతు ధర రూ.6,600గా ప్రకటిస్తే ప్రస్తుతం మార్కెట్లో రూ.13 వేలవరకు ఉంది. మొత్తం మీద రాబోయే రోజుల్లో ఈధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు ముందుగా ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదపడం సహజమేకావొచ్చు. కానీ ఈ విషయంలో పాలకులకు ముందు చూపులేక పోవడం దురదృష్టకరం. మరొకపక్క అటు రైతులకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటువినియోగదారుడు దాన్ని కొనలేక నానాయాతన పడుతున్నాడు. ఉత్పత్తులన్నీ ఎక్కడ ఏమవుతున్నాయి? ఎక్కెడెక్కడ గోదాముల్లో ఉన్నాయి? అవి ఎవరివి? నిబంధనలను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు. వాటిని బయటపెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలుంటాయి. అంతేకాదు రైతుల కోసం మార్కెట్ యార్డుల్లో కట్టిన గోదాములు కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులనుంచి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని రేట్లు బాగా పెరిగినతర్వాత అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.




జార్జి బెర్నార్డ్ షా

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్యజీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ముప్పైరోజుల్లో సమాచారం ఇవ్వాలి

సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6(1) దరఖాస్తులను స్వీకరించిన పి.ఐ.ఓలు, సి.పి.ఐ.ఓలు దరఖాస్తు దారునికి ముప్పైరోజుల్లోగా సమాచారాన్ని ఇవ్వాలి. కానీ ఏళ్లగడిచినా సమాచారందరఖాస్తుదారుడికే రావడంలేదు. దాంతో దరఖాస్తు దారుడు సెక్షన్ 19(1), 19(3) ప్రథమ అప్పీలు, రెండో అప్పీలు చేస్తున్నాడు. దానివల్ల దరఖాస్తు దారునికి అవస్థలు తప్పడంలేదు. కేంద్ర,రాష్ట్రసమాచారం కమిషనర్‌లు అన్ని జిల్లాల్లోని జిల్లా కలెక్టర్‌లు డి.ఆర్.ఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.సమాచార హక్కుచట్టాన్ని అమలు పరచని సిపిఐఓ,పిఐఓలపై తగుచర్యలు తీసుకోవాలని చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి. సెక్షన్ 4(1) బి ప్రకారం 17 అంశాలను వివరించే బోర్డులు పెట్టని అధికారులపై తగు చర్యలుచేపట్టాలి.అలాగే సమాచారహక్కు చట్టంపై ఇబ్బడిముబ్బడిగా అవగాహనా సదస్సులు అన్ని గ్రామాల్లో పెట్టాలి.

-శ్రీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

భారతదేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రభుత్వం, ప్రజల మధ్య జర్నలిస్టులది కీలకపాత్ర. నిత్యంప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలుసర్కారు దృష్టికితీసుకెళ్లి పరిష్కారానికికృషి చేస్తారు. జనంకోసం ఎల్లప్పుడూ నిస్వార్థ సేవలు అందిస్తారు. అలాంటి జర్నలిస్టుల అందరికీ తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలోనూ, ప్రస్తుతమూ తీపికబురు అందించింది. అయితే స్థలాల పంపిణీని ఆయా నియోజకవర్గ పరిధిలోని స్థానిక ఎమ్మెల్యేలకు బాధ్యత అప్పగించింది.పంపిణీలో చిన్నా పెద్ద పత్రికలు, మీడియా ఛానల్‌లు అనే తేడా లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుకుపట్టాలు అందచేయాలి.కొందరికిఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా వాళ్లని పక్కనపెట్టరాదు. అందరికి సామాజిక న్యాయం చేకూర్చి ఆదుకోవాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### పర్యాటకరంగంలో విదేశీ పెట్టుబడులు

శ్రీనగర్‌లోజరుగుతున్నజి-20 సదస్సులో పర్యాటకరంగంలో 100శాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని,త్వరలో జాతీయపర్యాటక విధానాన్ని ప్రకటించనుందని పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయం.ఎన్నోఅందమైనప్రదేశాలు,ఆధ్యాత్మిక క్షేత్రాలు, వారసత్వ నిర్మాణాలతో ఎంతో జీవవైవిధ్యం కలిగిన మన దేశంలో పర్యాటకుల సంఖ్యపెరగడం వల్ల విదేశీ ద్రవ్యం పెరగడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులుప్రకృతిసంపదలో ఒకభాగం.వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగిఉంటుంది.ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.ఈభూమిపైఉన్న ప్రతిజీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది. కానీ దురదృష్టవశాత్తు ప్రపంచంలోని అనేక జంతువులు నివాస నష్టం, అక్రమ వేట, వేట మొదలైన వాటి కారణంగాక్రమంగా అంతరించిపోతున్న సంఖ్యను పెంచుతున్నాయి.వన్యప్రాణుల వలన ప్రకృతికి మానవాళికి దోహదపడే అంశాలు ఎన్నో,ఎన్నెన్నో ఉన్నాయి.మన వన్యప్రాణులను రక్షించడానికి ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోకపోతే మన జంతువుల,ఆవాసాలుఅంతరించిపోవడంమానవ జాతిపై కూడా ఘోరమైన ప్రభావం చూపుతుంది.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### బహు నాయకత్వంతో సమస్యలు

ఇద్దరు నాయకుల మధ్య ఉన్న పోటీ వారి మధ్య ఏర్పడిన గొడవలు,విబేధాలకారణంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పతనమైంది.ఇలాంటి కారణాలతోనే పంజాబ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవలేకపోయింది. రాజస్థాన్‌లో ఇద్దరు నాయకుల మధ్య గొడవలు.మనస్పర్థలు ఆరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినమొదటి నుంచిఉన్నాయి. ఇప్పుడు అవి తీవ్రరూపం దాల్చాయి. కర్ణాటకలోనూ అదేసమస్య.ఇద్దరు బలమైన నాయకులను ఒప్పించి బుజ్జగించి లాలించవలసి వచ్చింది. ఆరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ అధిష్ఠానం కిందామీద పడవలసి వచ్చింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో అయితే ఇద్దరు ముగ్గురుకాదు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడే నాయకుల సంఖ్య లెక్కకి మించి ఉంది. నాయకుడు ఒక్కడే ఉంటే ఎన్నిక ఏకగ్రీవం అవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దళితుల సమస్యలపై దృష్టి పెట్టండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు,అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు

- వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్‌లో స్వేచ్ఛే ఎదుగుదలకు ఆటంకమా?

*కాంగ్రెస్ పార్టీ క్షీణతకు ఇడి,సిబిఐ, ఐ.టి దాడుల ప్రభావంతో కాంగ్రెస్‌వాదులు, నాయకులు తమ ఆస్తులను, అక్రమ సంపాదనపై దాడులు,అరెస్టులు తప్పించుకొనేందుకు ఇతరపార్టీలో చేరారు.దానితో కాంగ్రెస్ పాలితరాష్ట్రాలను అధికారంలో ఉన్నపార్టీ అక్రమంగా లాక్కొని తమ ప్రభుత్వాలను ఏర్పరచడంతో కాంగ్రెస్ మరింత బలహీనపడింది. ఆ బలహీనతల నుండి కాంగ్రెస్‌ను విడిపించే నాయకులు కరవైనారు.రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వానికి దూరంకావడంతో తిరిగి సోనియా గాంధీ, పాత కాంగ్రెస్ నాయకులే శరణ్యమని మల్లిఖార్జున ఖార్గేను కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడిగా శశిథరూర్‌పై ఆధిక్యం పొందారు. ఖార్గే నాయకత్వం ఐసియులో ఉన్న కాంగ్రెస్‌ను బయటకుతీసుకురాలేకపోగా పాత నాయకత్వం, హైకమాండే కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకోవడంతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అతీతంగా, విద్వేషరాజకీయాలకు వ్యతిరేకంగా భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్రను జరిపి తన ఇమేజ్‌ను వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెంచుకొన్నారు.*

**డాక్టర్ కె.ఆసయ్య,ఐఎఎస్**

కాంగ్రెస్‌లోనున్న స్వేచ్ఛే పార్టీ ఎదుగుదలను హరించివేసింది. అంటే కాంగ్రెస్ పార్టీలో 140 సంవత్సరాల నుండి అంతర్గత ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ ఎక్కువ. ఎప్పుడైనా రావొచ్చు, పోవచ్చు. ఎవరు పట్టించుకోరు అనే నానుడి ఉంది. కాంగ్రెస్‌పైనున్న నాయకత్వం అంతాశిష్టవర్గాలది. వీరికి పార్టీ వాస్తవాలు తెలియవు. ఐదవ తరం నాయకత్వం నడుస్తుంది. ఈ నాయకత్వం బంగారు స్పూన్‌తో నాయకత్వం చేపట్టినవారు. అవసరానికి సమయానుకూలంగా నడిచే తీరులేదు.2017లో ఈశాన్య రాష్ట్రాలు కాంగ్రెస్ చేజారిపోవడానికి కాంగ్రెస్ హైకమాండే కారణం. అస్సాం ముఖ్యమంత్రి సోనోవాల్‌తో వ్యవహరించిన తీరు, మూకుమ్మడిగా బిజెపి పార్టీలో చేరడానికి కారణమయింది. దానితో అత్యంత అవినీతిపరుడైన ఆరోగ్యమంత్రిని ఆనాడే తొలగించి ఉంటే కాంగ్రెస్ అసోంలో నిలదొక్కుకునేది. సకాలంలో నిర్ణయం తీసుకొనకపోవడంతో ఆరోగ్యమంత్రి పునీతుడై బిజెపికే ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ విధంగా హైకమాండ్ తగిన సమయంలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్‌లలో నిలబడలేకపోయింది. గాంధీ కుటుంబాన్ని నమ్ముకున్న వ్యక్తులే కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం కద్దు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జి,నాయకులు జయరామ్ రమేష్, దిగ్విజయ్‌సింగ్‌లు అనాలోచితంగా చర్యలు తీసుకొని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ నిలకడ స్థితిని గమనించకుండా నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణమయ్యారు.కేవలం తెలంగాణలోనేకాక దాని ప్రభావం దేశం మొత్తం కాంగ్రెస్ మీద పడింది. అంటే కాంగ్రెస్ హైకమాండ్ నమ్ముకొన్నవారే కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం వల్లనే ప్రస్తుతం కాంగ్రెస్ క్షీణదశకు చేరుకొంది. 2014లో బిజెపికి ఫైనాన్స్ చేస్తున్న ఒక కంపెనీ కాంగ్రెస్‌పై జి2, రక్షణశాఖలో అవినీతిపై దుష్ప్రచారం చేయడం, ఆ అబద్దాలను నిజాలుగా సోషల్ మీడియాలో ప్రొజెక్టు చేయడం వలన కాంగ్రెస్ ఓడిపోయింది. ఆనాటి నుండి కాంగ్రెస్ ముక్త్ భారత్‌ను మోడీ-అదానీల ద్వయం ప్రచారంతో కాంగ్రెస్‌కు ఉన్న దేశవ్యాప్త మద్దతు 49 శాతం నుండి 29 శాతానికి పడిపోయింది. 2019 జనరల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ చేసిన ఇండియా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయింది. ఇందుకు రాహుల్ గాంధీ నాయకత్వమే కారణం. కాంగ్రెస్ పార్టీ కూడా రాహుల్‌కు స్వేచ్ఛనీయకుండా సోనియాగాంధీ రాష్ట్రాల నాయకత్వాలను నిర్ణయించడంతో కేంద్ర నాయకత్వం, రాష్ట్రాల నాయకత్వాల మధ్య సమన్వయం లేక కాంగ్రెస్ ఓడిపోయింది. అంతేగాక కొంత మంది స్వార్థపరులైన నాయకులు కాంగ్రెస్‌లోనే ఉంటూ వారికి సేఫ్‌ప్లేస్ చూసుకొని జంప్ అయిపోతున్నారు. ఉదా. కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ. అంటే తెలంగాణ నుండే కాంగ్రెస్ పతనం జరిగింది. దానితో నేటికి కాంగ్రెస్ తిరిగి కోలుకోలేని దెబ్బతింది. దీనికి రాహుల్ గాంధీ అంటిముట్టని కాంగ్రెస్ నాయకత్వమే కారణం. ఆ స్థితి నుండి బయటకు రావడానికి కాంగ్రెస్‌కు మూడు సంవత్సరాలు పట్టింది. అదే సమయంలో కొవిడ్-19 వలన రెండు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని వదులుకుంది. బిజెపి అదనంగా పుంజుకొంది. అదే సమయంలో కాంగ్రెస్ మిత్రపక్షాలైన సిపిఐ, సిపిఐఎంలు, తమ పాపులారిటీ పడిపోగా జాతీయ స్థాయి పార్టీ



హోదాను కోల్పోయాయి. కొవిడ్-19 అధిగమించడానికి గోపూజ, పురాతన వైద్యపద్ధతులు ముందుకు తెచ్చి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మూఢనమ్మకాలను ప్రజల్లో చొప్పించి లౌకికవాదుల మీద దాడిచేయించడం వల్ల లౌకికవాదపార్టీ కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ తలిగింది. కాంగ్రెస్ పార్టీ క్షీణతకు ఇడి,సిబిఐ, ఐ.టి దాడుల ప్రభావంతో కాంగ్రెస్‌వాదులు, నాయకులు తమ ఆస్తులను, అక్రమ సంపాదనపై దాడులు,అరెస్టులు తప్పించుకొనేందుకు ఇతరపార్టీలో చేరారు.దానితో కాంగ్రెస్ పాలితరాష్ట్రాలను అధికారంలో ఉన్నపార్టీ అక్రమంగా లాక్కొని తమ ప్రభుత్వాలను ఏర్పరచడంతో కాంగ్రెస్ మరింత బలహీనపడింది. ఆ బలహీనతల నుండి కాంగ్రెస్‌ను విడిపించే నాయకులు కరవైనారు.రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వానికి దూరంకావడంతో తిరిగి సోనియా గాంధీ, పాత కాంగ్రెస్ నాయకులే శరణ్యమని మల్లిఖార్జున ఖార్గేను కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షుడిగా శశిథరూర్‌పై ఆధిక్యం పొం దారు. ఖార్గే నాయకత్వం ఐసియులో ఉన్న కాంగ్రెస్‌ను బయటకుతీసుకురాలేకపోగా పాత నాయకత్వం, హైకమాండే కాంగ్రెస్ నిర్ణయాలు తీసుకోవడంతో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి అతీతంగా, విద్వేషరాజకీయాలకు వ్యతిరేకంగా భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుండి కాశ్మీరు వరకు పాదయాత్రను జరిపి తన ఇమేజ్‌ను వ్యక్తిగతంగానూ, పార్టీ పరంగానూ పెంచుకొన్నారు.ఇదేసమయంలో జరిగిన కొన్నిరాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పుంజుకోలేదు. కానీ దేశ ప్రజలలో భారత్ జోడోయాత్రకు పాపులారిటీని సంపాదించగలిగారు. రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు పెరిగిందనేది కర్ణాటక ఎన్నికల్లో నిరూపించారు.అదే సమయంలో రాహుల్ గాంధీ బిజెపి పన్నిన వలలో చిక్కుకొని అదాని, మోడీల స్నేహాన్ని బయటికి లాగి 10 లక్షల కోట్లు ఇండియా నష్టపోవడం, రెండువేల కోట్లు మోడీ అదాని కంపెనీలకు దోచిపెట్టిందని పార్లమెంటు, లోక్‌సభలలో రాహుల్ గాంధీ లేవనెత్తడంతో రాహుల్ గాంధీ ఎంపి పదవిని, ఇంటిని కోల్పోయేటట్లు బిజెపి చేయడంతో కాంగ్రెస్‌కు,రాహుల్‌కు మరింత సింపతి పెరిగింది.ఇవి అన్నీ కర్ణాటక ఎన్నికల్లో ప్రభావితం చూపినట్లే 2024 సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తన సంఖ్యాబలం పెంచుకొనే అవకాశం ఉంటుందని రాజకీయనిపుణులు ఆశపడుతున్నారు. బిజెపి వాస్తవంగా కాంగ్రెస్ ముక్త్ భారత్‌ను అమలు చేస్తూ రాహుల్‌ను లోక్‌సభ నుండి అనర్హుడిని చేసింది. ముందు ముందు కాంగ్రెస్‌మీద బిజెపి ఏ అస్త్రాన్ని ప్రయోగించినా నిలబ దగలదనే బలం ప్రజలు కాంగ్రెస్‌కు ఇస్తున్నారు. లౌకిక రాజకీయాలకు ఇండియాలో కాలం చెల్లిందని, మూఢనమ్మకాలు, అబద్ధప్రచారం ప్రజల ముందుకు తెచ్చి ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారాన్ని కోరుకుంటుంది. మూడోసారి బిజెపి నాయకుడెవరు? అనేది స్పష్టత లేదు. కానీ మూడోసారి బిజెపి అధికారానికి రావడమనేది అనుమానమే. కాంగ్రెస్ నాయకత్వంలో యుపిఏ పార్టీలు కలిసి పనిచేస్తాయా? లేదా? కాంగ్రెస్ అంటే భయపడే స్థితి కనుక వస్తే 2024 ఎన్నికల తరువాత యుపిఏ లౌకిక ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుంది. ఎన్నికల ముందు వీరి మధ్య సయోధ్య సంభవం కాదు. కనుక కాంగ్రెస్ 120 ఎంపి సీట్లు పొందితే తప్పక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పడగలదు. అందుకు ప్రపంచం, అమెరికాలు కూడా ఎదురుచూస్తున్నాయి.అమెరికా గతంలోవలె ఇతర దేశాలలో ప్రభుత్వాలను మార్చేస్థితి కోల్పోయింది. కనుక బిజెపి యుపిఏకాంగ్రెస్‌ల మధ్యపోటీ 2019లో వలే జోష్ కనిపించదు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంమీదే రేపటి భారత్ భవిష్యత్తు, కాంగ్రెస్ ఫ్యూచర్ ఆధారపడి ఉంది.●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పొగాకు వాడకం!

**బి.మధుసూదనరెడ్డి**

ప్రపంచ మానవాళికి పెనుశాపంగా పరిణమించిన ఈ పొగాకు వాడకం మూలాన ప్రపంచవ్యాప్తంగా యేటా 80 లక్షల మంది మరణించడమే కాదు. వీరిలో 12 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల కూడా మృత్యువాతపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలియచేయడంతో వీటి వాడకం ఎంతటి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. మానవాళికి ఇంతటి తీవ్ర నష్టాన్ని భరించలేని నొప్పిని కలుగచేస్తున్న ఈ పొగాకు వాడకానికి కళ్లెం వేయడానికి 1968లో జరిగిన సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31 తేదీని పొగాకు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని నిర్ణయించడం, తద్వారా పొగాకు వాడకం మానవాళికి ఎంతటి నాశనాన్ని కలుగచేస్తుందో తెలియచేసే ఒక హెచ్చరికను తెలియచేయడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తున్న ఈ పొగాకు విషవాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడి, సిగరెట్, ఖైనీ వాడకం మూలాన అవి మన ఆరోగ్యంపై పలు విధాలా దుష్పరిణామాలు చూపుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అంతేకాకుండా పొగాకు వాడకంలో భారతదేశం రెండవస్థానంలో ఉండటం, పొగాకు నుంచి వెలువడే పొగలో 40వేలకుపైగా హానికరమైన రసాయనాలు ఉండటం,అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం మనల్ని ఎంతో గగ్గుర్పాటుకు, ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అదేవిధంగా పొగాకు వాడకంలో ఒక భాగమైన ధూమ



పానం చేసే వారికే కాకుండా పక్కన ఉండి ఆ పొగపీల్చే వారికి కూడా పెను ప్రమాదం పొంచి ఉండటం తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. ఇంకా చెప్పుకుంటూపోతే ధూమపానం వల్ల వచ్చే కేన్సర్‌లలో ఊపిరితిత్తుల కేన్సర్లు, నోటి కేన్సర్లు, అన్నవాహిక, కడుపు,మూత్రాశయం, మూత్రపిండాల కేన్సర్లు ముఖ్యమైనవిగా ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులు నిర్ణయించిననేపథ్యంలో యావత్ ప్రపంచ మానవాళి ఈపొగాకు వాడకం విషయంలో ఎంతటి అప్రమత్తాన్ని పాటించాలో, వాటిని ఎంత దూరం పెట్టి మన విలువైన ఆరోగ్యాలను కాపాడుకోవాలో అంతా మన వివేకంపై ఆధారపడి ఉంటుంది. ఏదిఏమైనా పొగాకులో ఉండే కేన్సర్‌కారక రసాయనాలవల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలుపొంచి ఉండడంతో ఈ పొగాకు విషవాయువు ఏ స్థాయిలో మానవాళి ప్రాణాలతో చెలగాటమాడుతుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైనా మనం పొరపాటున కూడా ఈ పొగాకు వాడకానికి అలవాటు పడ్డామంటే మన రోగనిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం,టిబి వ్యాధులు,మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉంటాయి.మనకు ఒకవేళ ఈ పొగాకు వాడకం అలవాటుఉంటే ఎలాగైనా ఈ పొగాకు వాడకానికి గుడ్‌బై చెప్పాల్సిందే. లేదంటే మన అమూల్యమైన ఆరోగ్యాన్ని కోరికోరి మనమే పాడుచేసుకున్న వారమవుతాం.తద్వారా మరణం సంభవించడానికి మనంతకు మనమే రాచబాట ఏర్పరచుకొన్నవారమవుతాం.పొగాకు వాడకానికి చరమగీతం పాడదాం.మన ఆరోగ్యాన్ని, ప్రాణాలను పది కాలాలపాటు కాపాడుకుందాం. ●

# కుక్కల దాడుల నియంత్రణకు చర్యలేవి?

**మోటె చిరంజీవి**

మొన్న అంబర్‌పేట్‌లో, నిన్న కాజీపేటలో వీధికుక్కల దాడులతో చిన్నారులు వణికిపోతున్నారు. ఎప్పుడు ఏవైపు నుంచి కుక్క దూసుకొస్తుందోనని జంకుతున్నారు. తెలంగాణలో వీధి కుక్కల స్వైరవిహారం రోజురోజుకు పెరిగిపోతుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడే అధికారులు తూతూ మంత్రంగా స్పందించి వదిలేస్తున్నారు. అంబర్‌పేటలో కుక్కల దాడిలో నాలు గేళ్ల చిన్నారి బలైపోయాడు.ఆ వెంటనే చైతన్యపురిలో మరోనాలుగేళ్ల బాలుడిని కుక్కలు గాయపరిచాయి. నిన్న కాజీపేటలో ఉపాధి కోసం ఉత్తరభారతదేశం నుంచి వచ్చిన కార్మికుడి కుమారుడిపై కుక్కలు దాడి చేసి చంపాయి. ఇలా రోజూ ఏదో ఒక చోట చిన్నారుల ప్రాణాలకు ముప్పు పొంచిఉంది. అధికారులు సరైన ప్రణాళికలు అమలు చేస్తే వీధి కుక్కల నుంచి ఎలాంటి హాని ఉండదు. కానీ ఘటన జరిగిన రెండు మూడు రోజులు మాత్రమే హడావిడి చేసి ఆ తర్వాత గాలికొదిలేస్తే ఇలాంటి సంఘటనలే తలెత్తుతాయని విమర్శలు వస్తున్నాయి. కుక్కల అరుపులతో వీధుల్లో నడవడానికి పలువురు భయాందోళన చెందుతున్నారు. ఏక్షణాన ఏ కుక్క వచ్చి మీదపడుతుందోనన్న బెంగ స్థానికులను కుంగదీస్తోంది. కుక్కల బెడద లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. వీటి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో గ్రామస్తులు హడలిపోతున్నారు. రాత్రి సమయంలో ఒంటరిగా వచ్చిన వాహనదారులపై దాడి చేస్తున్నాయి. పలువురు గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. పాలు పోసేవారు, పేపర్ బాయ్స్, వాకింగ్‌కు వెళ్లేవారు కుక్కల గుంపు చూసి భయపడిపోతున్నారు. బయటకు రావాలంటేనే భయమేస్తోందని చెబుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కుక్కలకు చర్మం ఊడిపోయి వ్యాధుల బారినపడుతున్నాయని, ఒక కుక్క నుంచి మరో కుక్కకు వ్యాపించడంతో అవి మనుషులను కరిస్తే ప్రమాదకరమని అంటున్నారు. అధికారులు వాటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పలు గ్రామాల్లో ప్రతిరోజు వీధి కుక్కల వీరవిహారం చేస్తున్నాయి. మొరిగే కుక్క కరవదు అంటారు. కానీ మొరగని కుక్కలే కాదు మొరగేవి కూడా పిక్కపట్టుకొని పీక్కుతింటున్నాయి. రాత్రి, పగలు అని తేడా లేకుండా వెంటపడి మరీ కరుస్తున్నాయి.పాదచారులనే కాదు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని సైతం వదలడం లేదు. శునకాల దెబ్బకు ఇంటి నుండి బయటకు రావాలంటే భయపడే పరిస్థితి అనేక గ్రామాలలో నెలకొని ఉంది. కుక్కల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. పలు గ్రామాల్లో, మండలాల్లో, పట్టణాల్లోని ప్రతి గల్లీలో ప్రతిరోజు వీధి కుక్కలు వీరవిహారం చేస్తున్నాయి. ఒకప్పుడు కుక్కకాటుకి మానవుడి బొడ్డుచుట్టూ ఇంజక్షన్లు వేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో కుక్కకాటు బాధితులు కొంత ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రస్తుతం కుక్కకాటుకి నాలుగైదు ఇంజక్షన్లు వేస్తే సరిపోతుంది. శునకాలు ఘర్షణ పడుతూ ఒక్కొక్కసారి పాదచారులపై కూడా పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు దారులపై కూడా మరీ వెంటబడి కరుస్తున్నాయి. జంతు పరిరక్షణ చట్టం వల్ల వీధి కుక్కల సంఖ్య పెరిగి వాటి వీర విహారం కూడా పెరిగిపోయింది. గతంలో గ్రామపంచాయతీలు కుక్కల నియంత్రణకు ఏదో ఒక నియంత్రణ చర్యలు చేపట్టేవారు. కానీ ప్రస్తుతం ఏ గ్రామపంచాయతీ కూడా నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు. కుక్కల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వాటి బాధి



తుల సంఖ్య కూడా పెరిగిపోతూనే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాలలో వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలి. కొత్త వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే చాలు పరుగెత్తించి కరవడమే కాక పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలపై, ఆడుకునే పిల్లలపై మీదపడి గాయపరుస్తున్నాయి.అదే విధంగా సాధు జంతువులైన కోళ్లు, ఆవుదూడలను గాయపరుస్తున్నాయి.ఈ కుక్కల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నియంత్రణ చర్యలు చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుక్కకాటు వల్ల వచ్చే రేబిస్ వ్యాధితో ప్రతీ సంవత్సరం సుమారు 55వేల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థచెబుతోంది. ఆసియా, ఆఫ్రికాల్లో కుక్కకాటుకు సంబంధించిన కేసులు ఎక్కువగా కనిపిస్తాయి.భారతదేశంలో దాదాపు 30 నుంచి 60 శాతం రేబిస్ కేసులు, మరణాలు 15ఏళ్లలోపు పిల్లల్లోనే కనిపిస్తున్నాయి. కుక్కకాటు కేసుల్లో చాలావరకు అభద్రతాభావం కారణంగా జరుగుతాయి.ప్రతి కుక్క కొంతప్రాంతాన్ని తనదిగా భావిస్తుంది. ఇప్పుడు ఓవైపు మానవ జనాభా పెరిగిపోతుంది. మరోవైపు కుక్కలసంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కుక్కలు తమదిగా భావించే ప్రాంత విస్తీర్ణం తగ్గిపోతోంది. దీంతో వాటిలో అభద్రతాభావం పెరుగుతుంది. మానవులు, తమ ప్రాంతాన్ని ఆక్రమిస్తున్నారని వాటికి అనిపిస్తుంది. అలాంటి సందర్భంలో అవి దూకుడుగా ప్రవర్తిస్తా యి. కొన్నిసార్లు ప్రజల్ని భయపెట్టడానికి ప్రయత్నిస్తాయి. కుక్కలు మొరిగినప్పుడు పరుగెడితే అవి కరిచే ప్రయత్నం చేస్తాయి. అంతేకాకుండా ఉష్ణోగ్రతలు పెరగడం, తిండి దొరక్కపోవడం, పెద్ద శబ్దాలు, ప్రకాశవంతమైన లైట్లు కారణంగా కూడా వీధుల్లో ఉండే కుక్కలు దూకుడుగా ప్రవర్తిస్తాయి.పెంపుడు కుక్కలు, వీధి కుక్కలు కరవడంతో తేడాలను చూస్తే సాధారణంగా పెంపుడు కుక్కలకు తప్పుచేశామని గ్రహించే గుణం ఉంటుంది. అందుకే ఒకసారి కరవగానే అవివెనక్కితగ్గుతాయి.అదే వీధికుక్కలు ఇలా ఉండవు.వాటికి వేటాడే గుణంఉంటుంది. పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్లు ఇప్పిస్తారు.కానీ వీధికుక్కలకు ఎలాంటి టీకాలువేయరు. కాబట్టి వీధి కుక్కలు కరిస్తే రేబిస్ వ్యాధివచ్చే అవకాశం చాలా ఎక్కువ. రేబిస్‌లో రెండు రకాలు ఉంటాయి. మొదటిది డంబ్ రేబిస్,ఇది సోకితే కుక్క శరీరంలోని నరాలు బలహీనమవుతాయి. అది కదల్లేక ఎప్పుడూ ఒక దగ్గరే కూర్చొని ఉంటుంది. తర్వాత పక్షవాతంతో నాలుగురోజుల్లోనే చనిపోతుంది.రెండోది ఫ్యూరియస్ రేబిస్.ఇది సోకితే కుక్క మరణించడానికి పదిరోజులు పడుతుంది. ఈ సమయంలో అది మరింతగా కోపంగా, దూకుడుగా మారుతుంది. లాలాజలం మింగలేకపోతుంది. గొంతులోని నరాలు పక్షవాతానికి గురవుతాయి. కుక్క కరిచినప్పుడు ప్రథమ చికిత్సలో భాగంగా మొదటగాయాన్ని కనీసం పదినిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. తర్వాత బీటాడిన్ క్రీమ్ రాయాలి.సాధారణంగా పెంపుడు కుక్కలకు టీకాలు ఇస్తారు కాబట్టి రేబిస్ వచ్చే ప్రమాదం ఉండదు. అందుకే దాన్నొక మామూలు గాయం లాగే పరిగణించాలి. ఒకవేళ వీధికుక్క కరిస్తే దాన్ని తప్పకుండా గమనించాలి. అది మరణిస్తే ఖచ్చితంగా యాంటీ రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాలి. తర్వాత పది రోజులపాటు వైద్యుల పర్యవేక్షణను కొనసాగిస్తుండాలి. కుక్క కరిచిన రోజుతోపాటు మూడో రోజు, ఏడోరోజు, పధ్నాలుగో రోజు, 28వ రోజు ఇలా మొత్తం అయిదు ఇంజెక్షన్లు తీసుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. యాంటీ రేబిస్ ఇంజెక్షన్‌కు ముందు కంటే 'ఇమ్యునోగ్లోబులిన్' అనే మరోఇంజెక్షన్ కూడా ఇస్తారు. ప్రభుత్వాస్పత్రుల్లో దీన్ని ఉచితంగా అందచేస్తారు. కుక్కలు బయటికి రాకుండా, దాడి చేయకుండా ఉండాలంటే ఎవరు సాదే కుక్కను వారే జాగ్రత్తగా సమయానికి తిండిపెట్టి, వాటి ఆలనాపాలనా చూసుకున్నట్లయితే ఎటువంటిహాని జరగదు. అలాకాకుండా వాటికి సరిగ్గా తిండిపెట్టక, రోడ్లపై మీదకు వదిలిస్తే అవి ఇతరులపై దాడి చేస్తాయి. కుక్కలను పెంచుకునేవారందరూ వాటిని రోడ్లమీదకు వదలకుండా చూస్తే కుక్కల్ని కట్టడి చేయవచ్చు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

# ప్రమాణ స్వీకారాలకు 16 మంది ఎమ్మెల్యేలు గైర్హాజర్



**బెంగళూరు,మే 24:** కర్ణాటక అసెంబ్లీ సమావేశాలుప్రారంభం అయిన తరుణంలో కొత్త ఎమ్మెల్యేలచేత ప్రొటెమ్ స్పీకర్ ప్రమాణాలు చేయిస్తున్న తొలిరోజు 16 మంది ఎమ్మెల్యేలు ఈ కార్య క్రమానికి హాజరుకాలేదు. ఇందుకోసం వారు వివిధ్న కారణాలుచూపించారు. విధాన సౌధలో జరిగిన ప్రమాణస్వీకారానికి వీరు రాకపోవడంపై అసెంబ్లీ నిబంధనలను ఉల్లం ఘించి నట్లయింది. కాగా 182 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేసారు. మూడురోజులపాటు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ముందు ఎమ్మెల్యేలచేత ప్రమాణాలు చేయించాల్సి ఉంది. జెడిఎస్‌నుంచే ఎక్కువమంది హాజరుకాలేదు. వీరిలో మాజీ సిఎం కుమారస్వామికూడా ఉన్నారు. ప్రొటెమ్ స్పీకర్ ఆర్వీ దేశ్‌పాండే వీరందరినీ తన ఛాంబర్‌కు వచ్చి ప్రమాణంచేయాలని సమావేశాలు ముగిసేలోపు ఛాంబర్‌లోప్రమాణంచేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన యుటి ఖాదర్ స్పీకర్‌పదవికి నామినేషన్ దాఖలు చేసారు. బహుశ ఆయనే ఏకగ్రీవంగా ఎన్నికవుతారనం అంచనా. ఇదిలా ఉంటే రాజ్యాంగం లేదా భగవంతునిపై మాత్రమే ప్రమాణంచేసేని పత్రం చదవాలని స్పీకర్ పట్టుబట్టినా అనేకమంది ఎమ్మెల్యేలు శ్రీరాముడు వంటి దేవుళ్లపేర్లుకూడా చదివారు. 12వ శతాబ్దం సామాజిక సంస్కర్త బసవన్న ఇత రుల పేర్లను కూడా చదువుతూ ప్రమాణంచేసారు. బెల్గాంకి ఎమ్మెల్యే హారిష్ పూంజా శ్రీరాముడిపేరుతో ప్రమాణంచేసారు. బెలగావి గ్రామీణ ఎమ్మెల్యే లక్ష్మీ హెబ్బాల్కర్ బసవన్న పేరుతోప్రమాణంచేసారు. హుబ్బళి ఎమ్మెల్యే మహేశ్ తెంగినకై మహాకుబేశ్వరునిపేరుమీదమీద ప్రమాణంచేసారు. బసవ కళ్యాణ్ ఎమ్మెల్యే శరన్ సలగర్ ఛత్రపతిశివాజీ, బసవన్నపేర్లను చదివితే బిజి విజయేంద్ర హాచ్చాంభ్య స్వామిని ప్రార్థించి ప్రమాణంచేసారు. మాజీ సిఎం యెడియూరప్ప కుమారుడయిన విజయేంద్ర తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉడుపి ఎమ్మెల్యే యశ్‌పాల్ సువర్ణ ఉడుపి శ్రీకృష్ణుడిపేరిట, విభుదేశ్వామిపేరిట, గోమాతను స్మరిస్తూప్రమాణాలుచేయడం గమనార్హం.



# ఉద్ధవ్‌తో కేజ్రీవాల్ భేటీ

**ముంబయి, మే 24:** ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వం అధికారాలకు బ్రేకులు వేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్స్‌ను సంభివం చేయడంలో తమ పార్టీకి శివసేన సంపూర్ణ మద్దతు ఇస్తుందని థాకరే హామీ ఇచ్చారని ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ తెలిపారు. శివసేన ఉద్ధవ్‌థాకరే వర్గం అధినేత ఉద్ధవ్‌థాకరేను మాతోశ్రీ నివాసంలో కలుసుకుని చర్చలు జరిపారు. ఆయనతో పాటే పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, ఆప్ రాజ్యసభ సభ్యులు సంజయ్‌సింగ్, రాఘవ్‌చద్దా, ఢిల్లీ మంత్రిఅతిషి కూడా ఉన్నారు. పార్లమెంటులో తమకు సంపూర్ణ మద్దతుస్తామని థాకరే హామీ ఇచ్చారని పార్లమెంటులో ఈ ఆర్డినెన్స్ బిల్లుకు ఆమోదం పొందకుండా స్తంభింపచేస్తామని, అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లో కూడా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలిసి పనిచేసేందుకు ముందుకు వచ్చారని కేజ్రీవాల్ చర్చల అనంతరం మీడియాకు స్పష్టంచేసారు. వాస్తవానికి మమ్మల్ని ప్రతిపక్ష పార్టీలు అన కూడ దని, ప్రజా స్వామ్యానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న ఎన్‌డిఎ పార్టీలనే ప్రతిపక్షాలుగా చూడాలని కేజ్రీవాల్ అన్నారు. ముందురోజే బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీని కోల్‌కత్తాలో కలిసి మద్దతు కోరిన ఆప్ నేతలు తాజాగా మహారాష్ట్రలో థాకరేను కలిసి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. అలాగే ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌ను కూడా కలిసి చర్చలుజరుపుతామని స్పష్టంచేసారు. ఢిల్లీ పరిధిలోని గ్రూప్‌ఎ అధికారులు బదలీలు నియామకాలపై ఎన్నికైన ప్రజాప్రభుత్వానికే అధికారాలుంటాయని, ప్రభుత్వం ప్రతిపాదించిన వాటిని లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలి సిందే. అయితే కేంద్రం ఈ వ్యవస్థను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని భద్రత దృష్ట్యా మొత్తం అన్నీ కూడా లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనే ఉండే విధంగా ఆర్డినెన్స్‌ను తీసుకువస్తోంది. ఉభయసభల్లో ఈ బిల్లును ఆమోదింపచేసేందుకు లోక్‌సభలో మద్దతు ఉన్నా బిజెపికి రాజ్యసభలో కొంత వ్యతిరేకత తప్పదు. ఈబిల్లును ఎలాగైనా అడ్డుకోవాలని ఇపుడు ఆప్ అన్ని ప్రతిపక్షాలను కలుస్తోంది సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకూ అధికారులు, ఐఎఎస్ బదిలీలు నియామకాలు, క్రమశిక్షణ చర్యల అధికారాలన్నీ కూడా లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనే ఉండేవి. సుప్రీంతీర్పుతో ఇపుడు ఆప్ ప్రభుత్వానికి దఖలుపడుతున్నాయి. దీనితో ఇపుడు కేంద్రం, ఆప్‌ప్రభుత్వం మధ్య అధికారాల పోరు నడుస్తోంది.

> కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా మద్దతు కూడగడుతున్న ఢిల్లీ సిఎం
> ముంబయిలో శివసేన అధినేతను కలిసిన ఆప్ అధినేత కేజ్రీవాల్



# విద్వేష వ్యాఖ్యల కేసులో ఆజంఖాన్‌కు ఊరట

**లక్నో, మే 24:** విద్వేషపూరిత వ్యాఖ్యలకేసులో సమాజ్‌వాదిపార్టీ సీనియర్‌నాయకుడు ఆజం ఖాన్‌కు న్యాయపరంగా ఊరట లభించింది. రాంపూర్ అదనపు జిల్లాకోర్టు ఆయన్ను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌తోపాటుఐఎఎస్ అధికారిపై ఆజంఖాన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారు. ప్రధాని నరేంద్రమోడీ దేశంలో ముస్లింల ఉనికికి కష్టతరమైన వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై రాంపూర్‌కోర్టులో కేసునమోదయింది. దీనిపై విచారణజరిపిని ఎంపి ఎమ్మెల్యే కోర్టు ఆజంఖాన్‌ను దోషిగా తేలుస్తూ మూడేళ్లపాటుజైలుశిక్షతోపాటు 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఆజంఖాన్ తన ఎమ్మెల్యే పదవిని కోల్పోయారు. ఎంపిఎమ్మెల్యే కోర్టు తీర్పును సవాల్‌చేస్తూ ఆజంఖాన్ రాంపూర్ అదనపు జిల్లాకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. విచారణజరిపిన న్యాయస్థానం ఆజంఖాన్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే గతంలో ఎంపీ ఎమ్మెల్యే కోర్టు ఇచ్చిన తీర్పుతో ఆజంఖాన్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగాప్రకటించారు. దీనితో రాంపూర్ అసెంబ్లీ స్థానం ఖాళీ అవడంతో ఆస్థానానికి గత ఏడాది డిసెంబరులోనే ఉప ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో బిజెపి అభ్యర్థి ఆకాశ్‌సక్సేనా, ఎస్పీతరఫున పోటీచేసిన ఆసిమ్ రాజాపై గెలుపొందారు. అయితే తాజా తీర్పుతో ఆజంఖాన్ నిర్దోషిగా తేలడంతో ఆయన ఎమ్మెల్యేపదవిపై ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందనేది ఇపుడు అంతు బట్టకుండా ఉంది.

# మోడీ విందులో పాల్గొనేందుకు లెక్కకు మించిన విజ్ఞప్తులు
## శ్వేతసౌధం ప్రెస్ సెక్రెటరీ కరైన్‌జీన్ పియరీ

**వాషింగ్టన్, మే 24:** ప్రధానిమోడీ జూన్ మూడోవారంలో జరుపుతున్న అమెరికాపర్యటనలో పాల్గొనేందుకు ప్రవాసభారతీయులనుంచి లెక్కకుమించిన విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రత్యేకించి శ్వేతసౌధంలో ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారిక విందును ఇవ్వనున్నారు. ఈ విందులో పాల్గొంటామంటూ లెక్కకు మించిన విజ్ఞప్తులునేరుగా బైడెన్‌కే అందుతున్నట్లు శ్వేతసౌధం అధికారులు వెల్లడించారు. వచ్చేనెల 22వ తేదీ భారత ప్రధాని మోడీ పాల్గొంటున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ అధ్యక్షుడికి లెక్కలేనన్ని విజ్ఞప్తులు అందాయని వైట్‌హౌస్ ప్రెస్‌సెక్రటరీ కరైన్‌జీన్ పియరీ వెల్లడించారు. ప్రవాసభారతీయులపరంగాను, పాలనా రంగంనుంచి, ప్రజాప్రతినిదులు, కార్పొరేట్ రంగం లీడర్లనుంచి తమకు పాల్గొనేందుకు అనుమతులు కావాలన్న విజ్ఞప్తులు ఎక్కువ వస్తున్నట్లు వివరాలు కోరిన మీడియాకు ప్రెస్ సెక్రటరీ స్పందిస్తూ అంచనాలకు మించి విజ్ఞప్తులు అందుతున్నాయన్నారు. శరపరంపరలుగా వస్తున్న విజ్ఞప్తులే భారత్ అమెరికాలమధ్య ఉన్న సంబంధాలకు ప్రత్యక్ష నిదర్శనమని జీన్ పియరీ వెల్లడించారు. అధ్యక్షుడు, దేశ ప్రథమ మహిళ జిల్ బైడెన్ అమెరికా అధికార పర్యటనకు ఆహ్వానించారని, మోడీ రాకకోసం అమెరికా ఎదురుచూస్తోందన్నారు. భారత్ అమెరికాలమధ్య ఉన్న ధృఢ సంబంధాలను తెలియ జేసేందుకు ఇదొక చక్కని అవకాశం అని అమెరికన్లు, భారతీయులమధ్య ఉన్న కుటుంబ, స్నేహపూర్వక బంధాలను ఈ పర్యటన, శ్వేతసౌధం విందు స్పష్టంచేస్తాయని ప్రెస్ సెక్రటరీ తెలిపారు. స్వేఛ్ఛాయుతమైన శాంతిసామరస్యపూర్వక ఇండోపసిఫిక్ కొనసాగాలన్న రెండుదేశాల కృతనిశ్చయానికి మోడీ పర్యటన దోహదంచేస్తున్నదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ తెలిపారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 549, మృతులు ముగ్గురు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,87,891

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 549 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,87,891కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,49,451మంది కోలుకోగా 6591మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,849చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,952కి చేరగా,80,19,947మంది వరకు కోలుకున్నారు.

# అత్యంత దయనీయ దేశంగా జింబాబ్వే
## భారత్ ర్యాంక్ 103

**హరారే, మే 24:** ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన దేశంగా జింబాబ్వేని ప్రముఖ ఆర్థిక వేత్త స్టీవ్ హాంకే ప్రకటించారు. 2022 వార్షిక దయనీయ సూచీని హాంకే విడుదల చేశారు. ఆర్థిక పరిస్థితులు, ఉపాధి అవకాశాల ఆధారంగా దేశాలకు ఆయన ర్యాంకులు కేటాయిస్తుంటారు. యుద్ధాలతో అట్టుడికిపోతున్న ఉక్రెయిన్, సిరియా, సూడాన్‌లను మించి జాంబాబ్వే పరిస్థితి దీనంగా ఉండటానికి హాంకే కారణాలు కూడా ప్రస్తావించారు. జింబాబ్వేలో ద్రవ్యోల్బణం గతేడాది 243.8 శాతానికి చేరిపోయింది. దీంతో అధిక నిరుద్యోగం, అధిక రుణ రేట్లు, బలహీన జిడిపి వృద్ధితో జింబాబ్వే మొదటి స్థానంలో ఉన్నట్లు హాంకే చెప్పారు. టాప్ 15 దయనీయమైన దేశాల్లో వరుసగా జింబాబ్వే, వెనెజులా, సిరియా, లెబనాన్, సూడాన్, అర్జెంటీనా, యెమన్, ఉక్రెయిన్, క్యూబా, టర్కీ, శ్రీలంక, హైతి, అంగోలా, టోంగా, ఘనా ఉన్నాయి. మొత్తం 157 దేశాలకు సూచీలో స్థానం కల్పించారు. అన్నింటికంటే స్విట్జర్లాండ్‌లో దయనీయ స్కోరు తక్కువగా ఉంది. అంటే ఈ దేశ ప్రజలు ఎక్కువ సంతోషంతో ఉన్నారు. దేశ జిడిపిలో రుణ భారం చాలా తక్కువగా ఉండటం ఆనందానికి కారణమని హాంకే వివరించారు. రెండో సంతోషకర దేశంగా కువైట్ ఉంది. ఆ తర్వాత ఐర్లాండ్, జపాన్, మలేషియా, తైవాన్, నైగర్, థాయిలాండ్, టోగో, మాల్టా ఉన్నాయి. భారత్‌కు 103వ ర్యాంక్‌ను కేటాయించారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య వల్లే ఈ ర్యాంక్‌ను ఇచ్చారు. అమెరికాకు 134వ ర్యాంక్ ఇచ్చారు. అమెరికన్ల సంతోషాన్ని నిరుద్యోగం ఆవిరి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలో అత్యంత సంతోషకర దేశంగా గుర్తింపు పొందే ఫిన్లాండ్ ఈ సూచీలో 109వ స్థానంలో ఉంది. అంటే భారత్ కంటే కేవలం ఆరు స్థానాలు ఎక్కువ. స్టీవ్ హాంకే జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీలో అప్లయిడ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



# త్రిపుర బ్రాండ్ అంబాసిడర్‌గా గంగూలీ
## దాదా రాజకీయ అరంగేట్రంపై మళ్లీ చర్చ



**కోల్‌కతా, మే 24:** టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ సరికొత్త బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ శాన్య రాష్ట్రం త్రిపుర పర్యాటక శాఖకు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితు లయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా త్రిపుర ముఖ్య మంత్రి మాణిక్ సాహా ప్రకటించారు. త్రిపుర పర్యాటక శాఖ మంత్రి సుశాంత చౌదరీ కోల్‌కతాలోని గంగూలీ నివాసానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. అటు సిఎం మాణిక్ సాహా కూడా గంగూలీతో ఫోన్‌లో మాట్లాడి బ్రాండ్ అంబాసిడర్ బాధ్యతలను ఆఫర్ చేశారు. అనంతరం ఈ ప్రకటన వెలువడింది. టీమిండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీజీ మా ప్రతిపాదనను అంగీకరించి త్రిపుర టూరిజానికి బ్రాండ్ అంబాసిడర్‌గా బాధ్యతలు చేపడుతుండటం మాకు గర్వకారణం. ఆయన రాకతో మా రాష్ట్ర పర్యాటక రంగం మరింత వెలుగొందుతుంది అని సిఎం సాహా ట్విటర్‌లో రాసుకొచ్చారు. అయితే ఈ ప్రకటనతో దాదా రాజకీయ అరంగేట్రంపై మరోసారి చర్చ మొదలైంది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ రాష్ట్ర పర్యాటక శాఖకు బ్రాండ్ అంబాసిడర్‌గా గంగూలీ బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్త రాగానే పశ్చిమబెంగాల్‌లోని బిజెపి కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. దీంతో దాదా కాషాయ పార్టీలో చేరుతారని మరోసారి ఊహాగానాలు మొదలయ్యాయి. 2019లో గంగూలీ బిసిసిఐ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆయన రాజకీయాల్లోకి రానున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. దాదా బిజెపిలో చేరనున్నారని బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై నేరుగా పోటీకి దిగనున్నారని అప్పట్లో సోషల్‌మీడియా కోడై కూసింది. దీనికి తోడు 2021లో గంగూలీ అనారోగ్యానికి గురైనప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షాఆయన ఇంటికి వెళ్లి మరీ పరామర్శించడం ఈ వార్తలకు మరింత బలాన్నిచ్చింది. అయితే అనుకున్నట్లుగా అప్పుడు ఆయన బిజెపిలో చేరలేదు. ఇదిలా ఉండగా గతేడాది బిసిసిఐ అధ్యక్షుడిగా గంగూలీ పదవీకాలం ముగిసినప్పుడు దాన్ని మరోసారి పొడిగించలేదు. దీంతో బిజెపిలో చేరలేదన్న కక్షతోనే ఆయన పదవీకాలాన్ని పొడిగించలేదని టిఎంసి ఆరోపించింది. ఆ తర్వాత దాదా రాజకీయాలపై మరోసారి చర్చ తెరపైకి వచ్చింది. గతేడాది గంగూలీ మమతా బెనర్జీతో సమావేశమవడం, దుర్గాపూజకు వారసత్వ హోదా రావడంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయనను ముఖ్య అతిథిగా దీదీ ప్రభుత్వం ఆహ్వానించడం వంటి పరిణామాలు వీటికి ఆజ్యం పోశాయి. ఇటీవల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆయనకు జెడ్ కేటగిరి భద్రతను కేటాయించడంతో ఆయన టిఎంసి పార్టీకి దగ్గరవుతున్నట్లు ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే త్రిపుర పర్యాటక శాఖకు ఆయనను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# మణిపూర్‌లో మళ్లీ పేట్రేగిన హింస
## ఒకరి మృతి, నివాసితుల ఇళ్లు దగ్ధం

**ఇంఫాల్, మే 24:** రాష్ట్రంలో గిరిజన తెగలమధ్య జరుగుతున్న పోరులో తాజాగా మరొకరు చనిపోయారు. నలుగురి ఇళ్లను కూడా దగ్ధంచేసారు. మణిపూర్‌లోని బిషేన్‌పూర్‌జిల్లాలో ఉద్రిక్తతలు మరింతపెరిగాయి. బిషేన్‌పూర్‌జిల్లా వాస్తవానికి కొండప్రాంత జిల్లా అయిన చురాచంద్‌పూర్ జిల్లాకు సరిహద్దుల్లో ఉంటుంది. త్రోంగ్లావ్‌బి గ్రామంలో అల్లరిమూకలు కొన్ని ఇళ్లను కూడా దగ్ధంచేసారు. దీనితో ఈ సంఘటనకు ప్రతీకారంగా మరొక కులానికి చెందిన వ్యక్తులు మరొక కులానికి చెందిన వారి ఇళ్లను గెల్మాల్ గ్రామంలో ధ్వంసంచేసారు. త్రోంగ్లావ్‌బీ, గెల్మాల్‌గ్రామాలు రెండూ కూడా పక్కపక్కనే ఉంటాయి. కొందరు మిలిటెంట్లు కాల్పులకు కూడా తెగబడినట్లు సమాచారం. తోయిజామ్ చంద్రమాని అనే వ్యక్తికి బుల్లెట్ గాయాలయ్యాయి. తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తీసుకెళుతుండగానే మృతిచెందాడు. బిష్ణేపూర్‌జిల్లాలోనిమ ఓయిరాంగ్ పునరావాస శిబిరంలో ఉంటున్న బాధితుడు బుల్లెట్‌గాయాలకు బలయినట్లు తెలిపారు. ఇంఫాల్ లోయలో ఇపుడు గిరిజెన తెగలు, మిలిటెంట్లు, పారామిలిటరీ దళాలమధ్య ఉద్రిక్తతలుపెరిగాయి. తూర్పు,పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లోను, బిష్ణేపూర్ జిల్లాల్లో మరింతగా కొనసాగుతున్నాయి. మైయితీ కులానికి చెందిన మహిళలు ఆమార్గంలో వెళుతున్న మిలిటరీ కాన్వాయ్‌ను రోడ్లపై స్తంభింపచేయడంతో ఉద్రిక్తతలుప్రారంభం అయ్యాయి. నిరసనకారులు ఆర్మీ, పారామిలిటరీ దళాలు కుకి మిలిటెంట్లపై ఎలాంటి చర్యలు తీసుకోడంలేదని, ఈ హింసకు కుకీ మిలిటెంట్లే కారణమని వారు ఆరోపించారు. ఈనెల మూడవ తేదీనుంచి రాష్ట్రంలో పెచ్చుమీరిన హింసకారణంగా ఇప్పటివరకూ 70మందికిపైగా చనిపోయారు. 1700కిపైగా ఇళ్లను దగ్ధంచేసారని అధికారులు తెలిపారు. అల్లర్లు తీవ్ర స్థాయిలో ఉన్న జిల్లాల్లో కర్ఫ్యూను విధించారు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసారు.



# ఇమ్రాన్ పార్టీపై పాక్ ప్రభుత్వం 'నిషేధం' వేటు!

**ఇస్లామాబాద్, మే 24:** పాకిస్థాన్‌లోని సంకీర్ణ కూటమి హుస్సేన్‌ప్రభుత్వం మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీని నిషేధించేప్రతిపాదన ఉందని దేశ రక్షణమంత్రి స్వయంగా ప్రకటించారు. పాక్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇమ్రాన్‌ఖాన్ పార్టీని నిషేధించే యోచనచేస్తోందని, ఆ పార్టీ కార్యకర్తలు మద్దతుదారులు ఉగ్రవాదులుగా తయారయి మిలిటరీ స్థావరాలపై దాడులకు పూనుకోవడాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9వ తేదీ ఉద్రిక్తులైన ఇమ్రాన్ మద్దతుదారులు 70ఏళ్ల ఇమ్రాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అదుపులోనికి తీసుకోవడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ సుమారు 12కుపైగా మిలిటరీ స్థావరాలను ధ్వంసంచేసారు. లాహోర్ కార్ప్స్ కమాండర్ హౌస్, మియాన్‌వాలీ ఎయిర్‌బేస్,ఫైసలాబాద్‌లోని ఐఎస్‌ఐ భవనంపైనా దాడులునిర్వహించారని, అలాగే రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయంపైకి దూసుకువచ్చి విద్వంసానికి పాల్పడినట్లు తేల్చింది. ఈ దాడులు విధ్వంసాల్లో సుమారు పది మంది మృతి చెందారు. ఈ సంఘటనలను తీవ్రంగా పరిగ ణించిన షెహబాజ్ హుస్సేన్‌ప్రభుత్వం పిటిఐని నిషేధించాలన్న యోచనలో ఉంది. అయితే తుదినిర్ణయం తీసుకోలేదని, సమీక్ష జరుగు తోందని ఆసిఫ్ మీడియాకు తెలిపారు. ఈ ప్రతిపాదనను పార్లమెంటుకు పంపిస్తామని, ఆమోదం పొందిన తర్వాత ప్రభుత్వం పిటిఐపార్టీని నిషేధించాలా లేదా అన్న అంశంపై నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఇమ్రాన్‌ఖాన్ ప్రణాళికలతోనే వ్యూహాత్మకంగా సైనికస్థావరాలపై దాడులుచేసారని ఆసిఫ్ తెలిపారు. అయితే ఈదాడులపై ఇప్పటికీ ఇమ్రాన్‌ఖాన్ వ్యతిరేకిస్తూ ప్రకటన చేయలేదని, దాడుల సమాచారం ఆయనకు పూర్తిగా తెలుసునని రక్షణ మంత్రి పేర్కొన్నారు. అయితే పిటిఐ పార్టీ న్యాయవాది ఆలిజాఫర్ మాట్లాడుతూ నిషేధానికి అవకాశమే లేదని దేశంలో రాజకీయ పార్టీలను నిషేధించే అవకాశం లేదన్నారు. గతంలో జమాత్ ఇ ఇస్లామి పార్టీని నిసేధించాలని యత్నించారని, అయితే సుప్రీంకోర్టు వ్యతిరేకించిందని, రాజకీయ పార్టీ ఏర్పాటుచేసుకునేందుకు ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కు ఉందని కొట్టివేసిందని జాఫర్ అన్నారు. ఇదిలా ఉంటే పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ జాతినుద్దేశించి ప్రసంగిస్తారని ప్రభుత్వం తమపై చేస్తున్న కుట్రలను ప్రజలందరికీ వివరిస్తారని ఆపార్టీనేతలు చెబుతున్నారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి వైరస్
## 68.91 కోట్లకు పెరిగిన కేసులు
## 68.81 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 24:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. స్వల్పసంఖ్యలోనే పెరుగుదలకనిపిస్తున్నా చిన్న దేశాల్లోనే ఈ కేసులు పెరుగుదల ఎక్కువ ఉన్నట్లు అంచనా.ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.81 లక్షలమందిచనిపోయారు. మరో 38,304 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 20.60 లక్షలమందిచనిపోయారు. మరో 5839 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.66 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.32 లక్షల మంది చనిపోయారు. మరో 6248మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 12.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.07 లక్షలమందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.73 కోట్లకుపైగాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు.మరో 15,450 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,84,427 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,765 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,338 మంది ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27,858 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,45,358 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లలోప్రకటించాయి.



# పాస్‌పోర్టు కోసం కోర్టుకెళ్లిన రాహుల్

**న్యూఢిల్లీ, మే 24:** మరికొద్ది రోజుల్లో అమెరికా పర్యటనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొత్త పాస్‌పోర్టు కోసం కోర్టును ఆశ్రయించారు. సాధారణ పాస్‌పోర్టును పొందేందుకు నిరభ్యంతర పత్రాన్ని ఇవ్వాలంటూ బుధవారం ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మే 26న విచారణ జరపనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల కేసులో రెండేళ్ల జైలు శిక్ష పడడంతో రాహుల్‌పై అనర్హత వేటు పడిన విషయం విదితమే. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఫలితంగా రాహుల్ తన దౌత్య పాస్‌పోర్టు సహా అన్ని రకాల ప్రయాణ పత్రాలను సంబంధిత అధికారులు సమర్పించారు. దీంతో ఇప్పుడు కొత్తగా సాధారణ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ నిందితుడిగా ఉన్న విషయం విదితమే. దీంతో పాస్‌పోర్ట్ జారీ కోసం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వాలని ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం, శుక్రవారం విచారణ చేపడతామని తెలిపింది. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీతో పాటు మరికొందరికి 2015 డిసెంబరు 19న ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా రాహుల్ గాంధీ ఈ నెల 31 నుంచి 10 రోజుల పాటు అమెరికాలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు ఇటీవల వెల్లడించిన విషయం విదితమే. జూన్ 4న న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభతో పాటు వాషింగ్టన్, కాలిఫోర్నియాలోని పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

# బైడెన్‌ను చంపాలని 6 నెలలుగా ప్లాన్
## సాయి వర్షిత్ కేసులో కీలక విషయాలు

**వాషింగ్టన్, మే 24:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ వద్ద ఓ యువకుడు ట్రక్కుతో దాడికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో నిందితుడైన తెలుగు సంతతి వ్యక్తి 19 యేళ్ల కందుల సాయి వర్షిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడిని విచారించగా, ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధ్యక్షుడు జో బైడెన్‌ను హత్య చేయాలనే లక్ష్యంతో నిందితుడు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి యత్నించినట్లు తెలిసింది. ఇందుకోసం అతడు ఆరు నెలలుగా ప్లాన్ చేసి మరీ ఘటనకు పాల్పడినట్లు తేలింది. ఈ విషయాన్ని సాయి వర్షిత్ విచారణలో అంగీకరించినట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ వర్గాలు మీడియాకు తెలిపాయి. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు మీడియాకు వెల్లడించారు. దాని ప్రకారం సాయి వర్షిత్ సోమవారం రాత్రి సెయింట్ లూయిస్ నుంచి ఓ ట్రక్కును అద్దెకు తీసుకుని నేరుగా వైట్‌హౌస్ వెలుపల ఉన్న సైడ్‌వాక్ వద్దకు వెళ్లాడు. అక్కడ శ్వేతసౌధం ఉత్తరభాగంవైపు భద్రత నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బారియర్స్‌ను ఢీకొట్టాడు. ఆ తర్వాత ట్రక్కును రివర్స్ చేసి మరోసారి ఢీకొట్టాడు. దీంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో సాయి వర్షిత్ చెప్పిన విషయాలకు పోలీసులే బిత్తరపోయారు. ఈ దాడి కోసం తాను ఆరు నెలలుగా ప్లాన్ చేసినట్లు అతడు చెప్పాడు. దాడికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తన గ్రీన్‌బుక్‌లో రాసుకొన్నట్లు తెలిపాడు. 'శ్వేతసౌధంలోకి వెళ్లి అధికారాన్ని స్వాధీనం చేసుకోవడమే నా లక్ష్యం' అని నిందితుడు చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే అధికారాన్ని ఎలా దక్కించుకుంటావని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్స్ అడగ్గా, అవసరమైతే బైడెన్‌ను చంపేయాలనుకున్నా. లేదా అక్కడున్న వారిలో ఎవరినైనా గాయపర్చడమో, చంపడమో చేయాలనుకున్నా అని సాయి వర్షిత్ అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. సాయి వర్షిత్ వద్ద నాజీ జెండాను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాని గురించి ప్రశ్నించగా, తాను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినట్లు నిందితుడు చెప్పారు.' హిట్లర్ బలమైన నేత. నాజీలకు గొప్ప చరిత్ర ఉంది' అని అతడు చెప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో సాయి వర్షిత్ మానసిక పరిస్థితిపై కూడా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందుకోసం అతడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను విచారించినట్లు తెలుస్తోంది.




ఔరంగాబాద్‌లో ప్రమాదంలో మృతి చెందిన నలుగురు సోదరులు (ఫైల్)

# కడసారి చూపులకు వచ్చి కడతేరిపోయిన సోదరులు

## అహ్మదాబాద్‌రోడ్డు ప్రమాదంలో చౌటపల్లికి చెందిన నలుగురు సోదరులు మృత్యువాత

### చౌటపల్లి గ్రామంలో విషాదం

**హుస్నాబాద్,మే24,ప్రభాతవార్త:** అంతర్రాష్ట్రం అహ్మదాబాద్ ప్రాంతం ఔరంగాబాద్‌లో జరిగిన ఓ దుర్ఘటన సిద్దిపేట జిల్లాలోని అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ ప్రమాద దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సోదరులు తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృత్యువాతపడ్డ సంఘటన ఇది.గత ఐదు రోజుల క్రితం చౌటపల్లి గ్రామంలో మృతి చెందిన ఎరుకల కనకయ్య పార్థివదేహాన్ని దర్శించుకునేందుకు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నుండి చౌటపల్లి గ్రామానికి అన్నదమ్ముల పిల్లలు తమ కుటుంబాలతో సహా విచ్చేసారు.అనంతరం ఐదవరోజున తిరిగి గుజరాత్‌కు వెళ్లి దశదినకర్మ రోజున తిరిగి వస్తామని చెప్పి తమ కుటుంబీకులను చౌటపల్లి గ్రామంలోనే వదిలేసి అన్నదమ్ములు గుజరాత్‌కు మంగళవారం రాత్రి బయలుదేరి వెళ్ళారు.ఈ క్రమంలో బుధవారం తెల్లవారుఝామున తాము ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురై నలుగురు అన్నదమ్ములు కడతేరిపోయారు.ఈ సంఘటనతో చౌటపల్లి గ్రామం ఉలిక్కిపడింది. ఈ ప్రమాదంలో ఒకరి సోదరుని కుమారులు ఇద్దరు కృష్ణ,సంజీవ్,సురేష్,వాసులు సంఘటనాస్థలంలోనే మృతి చెందగా వారికి చెందిన వారి పదేళ్ళ కుమారుడు ఒక్కరే బతికిఉన్నట్లు సమాచారం.వీరంతా గత కొన్నేళ్ళ కిందటే గుజరాత్‌కు బతుకుదెరువు నిమిత్తం వెళ్ళి అక్కడే స్థిరపడినట్లు సమాచారం.అపుడపుడు పండుగలకు,పబ్బాలకు వస్తుంటారని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు.వీరి మృతి సంఘటనతో వారి కుటుంబాలు సైతం చెల్లాచెదురయ్యాయని చెప్పవచ్చు.ఇందులో ఒక సోదరుడి భార్య కుటుంబీకులు అక్కడే మహారాష్ట్ర లేక గుజరాత్‌కు చెందిన వారేనని తెలుస్తోంది.

# విద్యార్థినిపై బ్లేడుతో దాడి

## పోలీసుల అదుపులో నిందితుడు


**సంగారెడ్డి టౌన్, మే 24, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ఓ విద్యార్థినిపై బ్లేడ్‌తోదాడి చేసిన ప్రేమోన్మాది సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలాఉన్నాయి. పట్టణంలోని తారా డిగ్రీ కళాశాలలో అఖిలఅనే విద్యార్థిని డిగ్రీలో రెండవ సంవత్సరం చదువుతోంది.అదే కళాశాలలో డిగ్రీరెండవసంవత్సరం చదువుకుంటున్న ప్రవీణ్ కొంతకాలంగా ప్రేమిస్తున్నానని, నన్నుపెళ్లి చేసుకోవాలని ఆమెను వేధిస్తున్నట్లు తెలుస్తోంది. బుధవారం కళాశాలలో పరీక్ష రాసేందుకు వచ్చిన అఖిల దగ్గరకు ప్రవీణ్ వెళ్లి తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే చంపేస్తానంటూ బ్లేడ్‌తో దాడి చేసేందుకు యత్నించగా అటుగా ఉన్న విద్యార్థులు పరిస్థితిని గమనించి వెంటనే షీ-టీంకు ఫోన్‌చేయగా షీ-టీం కళాశాలకు చేరుకుని ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించారు. విద్యార్థిని అఖిలను పరీక్ష రాసేందుకు పరీక్షా కేంద్రానికి పంపించారు.


బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అధికారులు

# ధాన్యం కొనుగోళ్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల కమలాకర్

**సంగారెడ్డి బ్యూరో, మే 24, ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ ప్రక్రియను పర్యవేక్షించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. బుధవారం మంత్రి జిల్లా కలెక్టర్లతో ధాన్యం కొనుగోళ్ళు, కస్టమ్ మిల్లింగ్ రైస్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ధాన్యం సేకరణ, రైస్ మిల్లులకు వాటి తరలింపు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ సీజన్‌లో ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి గుర్తు చేశారు. గతేడాది 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈ ఏడాది ఇప్పటికే పది లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ఈ సారి 4.55 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం సేకరించామని తెలిపారు. ధాన్యం దిగుబడులకు అనుగుణంగా అదనంగా 400కొనుగోలు కేంద్రాలను సైతం అందుబాటులో ఉంచడంజరిగిందన్నారు. అకాల వర్షాలు, వడగళ్ల వానల వల్ల రంగుమారిన, తడిసినధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలుచేస్తూ రైతులకు ఊరట నందించిందన్నారు. 21శాతం తేమ కలిగిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేశామన్నారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వివిధ శాఖల అధికా రులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సహకారసంఘాల పాలకవర్గాలతోడ్పాటుతోనే ఇంత పెద్ద ఎత్తున ధాన్యంనిల్వలను కొనుగోలుచేయడం సాధ్యపడిందని మంత్రి ఈ సందర్భంగా వారిని అభినందించారు.ఎలాంటిఇబ్బందులు లేకుండా ధాన్యంకొనుగోలు చేస్తూ, వాటిని భద్రపరిచేందుకువీలుగా అవసరమైనచోట గిడ్డంగులనుగుర్తించాలని సూచించారు.


మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# రాష్ట్రంలో 'బిసి బంధు' పెట్టండి

## లక్ష రుణం అన్నికులాలకు అందేలా చర్యలు తీసుకోండి

### మంత్రి గంగుల కమలాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్,మే 24,ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన విధంగా బిసిబంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని అలాగే ఇటీవల ప్రకటించిన లక్షరూపాయల రుణం పథకాన్ని బిసి జాబితాలోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి.ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమ శాఖమంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు బుధవారం సెక్రటేరియట్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో ఉన్న 15 ప్రధాన డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిబంధు,లక్షరుణంతోపాటు పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పూర్తి ఫీజులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్,మెస్‌ఛార్జీలు పెంచాలని కోరామన్నారు. అలాగే ఈసంవత్సరం అధనంగా ప్రతినియోజవకర్గంలో రెండు బిసిగురుకులాలను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి స్పందిస్తూ తమ డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి బిసిలలోని అన్నికులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, టి.నందగోపాల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ప్రపంచానికే విత్తన భాండాగారంగా తీర్చిదిద్దాలి

## వ్యవసాయ విత్తన మేళా-2023ను ప్రారంభించిన సభలో మంత్రి నిరంజన్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, మే 24 ప్రభాతవార్త:** తెలంగాణాని ప్రపంచానికే విత్తన బాండాగారంగా తీర్చిదిద్దడానికి శాస్త్రవేత్తలు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపు నిచ్చారు.ఇప్పటికే రాష్ట్రం కొన్ని రకాల విత్తనాలను దిగుమతి చేసుకుంటున్నదని భవిష్యత్తులో దీన్ని అధిగమించాలని ఆయన తెలిపారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్‌లో నిర్వహించిన విత్తన మేళా 2023ను మంత్రి నిరంజన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. రాష్ట్రంలోని పలువురు రైతులకు ఆయన లాంఛనంగా విత్తనాలు అందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం రైతాంగ సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ఆయన తెలియజేశారు. తెలంగాణ ప్రాంతం విత్తనోత్పత్తికి చాలా అనుకూలమైందని,రైతులు ఈ విషయంపై దృష్టిని పెట్టాలని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో తయారవుతున్న విత్తనాలకు ఇతర రాష్ట్రాలలో విపరీతమైన ఆధరణ ఉందని,భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికంతటికి విత్తనాలు సరఫరా చేసే స్థితికి చేరుకోవాలని మంత్రి నిరంజన్‌రెడ్డి సూచించారు.అధునాతన టెక్నాలజీని ఉపయోగించి భూసారాన్ని పరిరక్షిస్తూనే అధిక ఉత్పత్తి ఉత్పాదకతలను సాధించాలని ఆయన తెలియజేశారు.ఈ విషయాలపై రాష్ట్రంలోని రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని,అదే విధంగా పశుపోషణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆహార శుద్ధి పరిశ్రమలకు అధిక ప్రాధాన్యమిస్తూ ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లను ఏర్పాటు చేయటానికి తగు చర్యలు చేపట్టిందని ఆయన తెలియజేశారు.విత్తన మేళాలో పిజెటిఎస్ఎయుతో పాటు ఐసిఎఆర్‌అనేక జాతీయ,రాష్ట్ర స్థాయి సంస్థలు వ్యవసాయ అనుబంధ విశ్వ విద్యాలయాలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను రాష్ట్ర నలుమూలలు నుంచి వచ్చిన రైతులు తిలకించి విత్తనాలను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తన సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ కొంగ బాల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ వాణి సురభి దేవి, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ కె.హనుమంతు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధీర్ కుమార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.వెంకట రమణ,విస్తరణ సంచాలకులు డాక్టర్ సుధారాణి,విత్తనాల సంచాలకులు డాక్టర్.పి.జగన్మోహన్ రావుతో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.కాగా వివిధ వంగడాలపై వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన అనేక కరపత్రాలను మంత్రి నిరంజన్‌రెడ్డి విడుదల చేశారు.



బుధవారం జరిగిన విత్తనమేళా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

## మంత్రి హరీష్ రావు పేరిట వసూళ్ల పర్వం

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఇద్దరు కేటుగాళ్లు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంలో మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు ఆఖరుకు మంత్రులను కూడా వదలడం లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య,ఆర్థిక మంత్రి హరీష్‌రావుతో వున్న కొద్దిపాటి పరిచయాన్ని అడ్డం పెట్టుకుని వసూళ్ల పర్వానికి పాల్పడేందుకు యత్నించిన ఇద్దరు కేటుగాళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, హరీష్ అన్నా సేవసమితి పేరిట ముద్రించిన చిన్నపాటి రసీదుపుస్తకాలను జప్తు చేశారు.దీనికి సంబంధించిన వివరాలను టాస్క్ ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు బుధవారం మీడియాకు వెల్లడించారు. నగర శివార్లలోని దుండిగల్ ప్రాంతానికి చెందిన పేర్ల వెంకటేష్ అలియాస్ వెంకటేశ్వరరావు ఉరఫ్ వెంకట్ (26)చిరు వ్యాపారి. ఇతని అనుచరుడు అదే ప్రాంతంలోని బౌరంపేట్‌కు చెందిన గడ్డమీది రాజేష్ కుమార్ (42) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. వీరికి మంత్రి హరీష్‌రావుతో కొద్దిపాటి పరిచయం వుంది. పలు కార్యక్రమాల సందర్భంగా ఆయనతో కలిసిదిగిన ఫోటోలు కూడా వుండడంతో ఇదే అదనుగా వసూళ్ల పర్వానికి శ్రీకారం చుట్టారు. హరీష్ అన్నా సేవసమితి పేరిట కూకట్‌పల్లికాలనీలోని వివేకానందనగర్‌కాలనీలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని హరీష్ అన్నా సేవసమితి పేరిట ఒక కార్యాలయాన్ని స్థాపించారు. అనంతరం దీని పేరిట చిన్నపాటి రసీదు పుస్తకాన్ని ముద్రించారు. దీనికి గుండాల మల్లేష్ అనే వ్యక్తిని అతనికి తెలియకుండానే అధ్యక్షుడిగా ఖరారు చేశారు. పేర్ల వెంకటేష్ ఉపాధ్యక్షుడుగానూ, రాజేష్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా వున్నట్లు ఆ రసీదు పుస్తకాలపై ముద్రించుకుని తమ సెల్ నంబర్లను వేసుకున్నారు. అనంతరం ఐదు రోజుల క్రితం నగరంలోని బడా బిల్డర్లు, పారిశ్రామికవేత్తల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. దీని తరువాత కొందరు బిల్డర్ల దగ్గరికి వెళ్లి తమను తాము పరిచయం చేసుకుని తమ సంస్థ గురించి వివరించి, దీనికి మంత్రిహరీష్‌రావుతో పాటు పలువురు మంత్రులు, బిఆర్ఎస్ నాయకులు భారీగా విరాళాలు ఇచ్చినట్లు చెప్పారు. వాస్తవానికి ఈ సంస్థకు ఎవరూ ఇప్పటి వరకు విరాళాలు ఇవ్వలేదు. అయితే తమకు చాలా మంది పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని, మీరు కూడా ఇవ్వాలని, ఇలా వచ్చిన డబ్బులతో సమాజానికి సేవ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పారు. అయితే వీరి గురించి సమాచారం అందుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం, పంజాగుట్ట పోలీసులు మంగళవారం రాత్రి పంజాగుట్ట ప్రాంతంలో దాడిచేసి ఇద్దరిని పట్టుకున్నారు. అనంతరం వీరిని విచారించగా తమది గోల్‌మాల్ సంస్థగా అంగీకరించారు. వసూళ్ల పర్వానికి పాల్పడి దండిగా దండుకోవాలనే తాము ఇలాంటి పనికి సిద్ధపడ్డామని తెలిపారు. వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, హరీష్ అన్నా సేవసమితి పేరిట ముద్రించిన 69 చిన్నపాటి రసీదు పుస్తకాలును జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.


టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన కేటుగాళ్లు

## సంస్కృతి, సంప్రదాయాలు కోల్పోతున్నవేళ..

# బాలసాహిత్య సమ్మేళనాలు ఎంతో అవసరం

### తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

### నాలుగురోజులపాటు సారస్వత పరిషత్తు 80వసంతాల వేడుకలు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 24 ప్రభాతవార్త :** జాతి ఉత్తమ సంస్కృతి, సంప్రదాయాలు కోల్పోతున్న వేళ ప్రభుత్వం, సారస్వత పరిషత్తు వంటి సంస్థలు ముందుకొచ్చి బాలసాహిత్య సమ్మేళనాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలంగాణ సారస్వత పరిషత్తుతన 80ఏళ్ల వేడుకలను పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం, అందుకు శాంతా బయోటెక్నిక్స్ అధ్యక్షుడు పద్మ భూషణ్ డా.కె.ఐ.వరప్రసాదరెడ్డి తన తల్లి స్మృత్యర్థం సంపూర్ణ సహకారం అందించడం శ్లాఘనీయమన్నారు. పిల్లలు, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే అపసవ్వాల జోలికిపోకుండా మన సంప్రదాయాలు, భాషా సాహిత్యాలు, కళ సంస్కృతులను, సంప్రదాయాలను, దేశభక్తి, దైవభక్తిలపట్ల అభిరుచిని ఒంటపట్టించుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ఈరోజు సారస్వత పరిషత్తు ఆవిష్కరింపజేసిన బాలకథా సౌరభం పుస్తకం, బాల సాహి త్య సమ్మేళనాలు అసలు తామేమిటో తెలుసుకొని మెలగడానికి ఉపకరిస్తాయని అభిప్రాయపడ్డారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ రెండురోజుల బాలసాహిత్య సమేళనం ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రారంభకులు డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి తన తల్లినుంచే తెలుగుభాష, సాహిత్యంపట్ల అభిరుచి కలిగాయని, ముఖ్యంగా పద్యం ఆమె నుంచే నేర్చుకున్నానని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో ఈ రెండు రోజుల సమ్మేళనంలో బాలసాహిత్యానికి సంబంధించిన వివిధ అంశాలపై సదస్సులు, చర్చాగోష్ఠులు సాగుతాయని, వందమందికిపైగా ప్రతినిధులు, వక్తలు పాల్గొంటున్నారని వివరించారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అందించిన విరాళంతో బాలసాహిత్య సమ్మేళనం తో పాటు బాలల కోసం అద్భుతమైన గ్రంథాలను పరిషత్తు ముద్రించి అందిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ పెద్దలు కూర్చొని పిల్లల్లో సాహిత్యం సాహిత్యం గురించి ఆలోచించే మంచి సందర్భాన్ని సారస్వత పరిషత్తు రచించడం అరుదైన గొప్పవిషయమన్నారు. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్, రమణాచారి తదితరుల చేతులమీదుగా పరి షత్తు ముద్రించిన బాలకథా సౌరభం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కేంద్రసాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కారగ్రహీత డా. పత్తిపాక మోహన్ సమన్వ యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. ఎం. భూపాల్, కన్నెగంటి అనసూయ, సాహిత్యవేత్తలు గరిపెల్లి అశోక్, మంజులూరి కృష్ణకుమారి, పైడిమర్రి రామకృష్ణ, డా. అమ్మిన శ్రీనివాసరాజు, డా. అమరవాది నీరజ, రచయిత్రి వి.శాంతి ప్రబోధ, జీవిఎన్.రాజు, తిరునగరి వేదాంత సూరి, పలువురు బాల రచయితలు, రచయితలు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు బాలసా హిత్యం-మౌలికాంశాలపై మొదటి సదస్సు; బాలసాహిత్యం నాడు-నేడుపై చర్చాగోష్ఠి రెండవ సదస్సులో; బాలల కోసం వివిధ నైపుణ్యాలు అంశంపై మూడవ సదస్సు; బాలల కథారచన మెళకువలుపై నాలుగోసదస్సులు విజయ వంతంగా సాగాయి. రేపు గురువారం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30వరకు సదస్సులు, తర్వాత సమాపనోత్సవం జరుగుతాయని ప్రధాన కార్యదర్శి చెన్నయ్య తెలిపారు.


బాల కథా సౌరభాన్ని ఆవిష్కరిస్తున్న రమణాచారి, దేశపతిశ్రీనివాస్, శివారెడ్డి, చెన్నయ్య, మోహన్ తదితర అతిథులు

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

## ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు కాంట్రాక్ట్ ప్రొఫెసర్ల ధర్నా



బుధవారం హైదరాబాద్‌లోని ఉన్నతవిద్యామండలి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**హైదరాబాద్, మే24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 12 యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ డాక్టర్ పరుశురాం, కన్వీనర్ డాక్టర్ ధర్మతేజ, కో కన్వీనర్లు డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ వేల్పుల కుమార్, శ్రీధర్ కుమార్ లోథ్, సురేష్, రాజేష్ ఖన్నా, శివారెడ్డి, భూమయ్య, వినితా పాండే, ఉపేందర్, దశరథం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యూనివర్సిటీ కాంట్రాక్ట్‌టీచర్లను రెగ్యులరైజ్ చేస్తామని పలుసందర్భాల్లో చెప్పడం జరిగిందన్నారు.కానీ కొందరు ప్రభుత్వఅధికారులు, యూనివర్సిటీల వీసీలు అడ్డుపడుతున్నట్టు వారుఆరోపించారు. జీవోనంబర్ 16ప్రకారం అన్ని నియమ నిబంధనలతో రెగ్యులరైజ్‌చేయడానికి తాముఅర్హులుగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. యూజీసీ నిబంధనలకు అనుగుణంగా అన్ని విద్యా ర్హతలు ఉన్నాయని కావున ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కాలేజీల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసినట్టే 12 యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.అలా చేయకపోతే యూనివర్సిటీ విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని భావించాల్సి వస్తుందని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు.
12 యూనివర్సిటీల్లో రెగ్యులర్ కంటే ఎక్కువ మంది కాంట్రాక్న అసిస్టెంట్ ప్రొఫెసర్లే ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తాము పాల్గొన్నామని, అలాగే రాష్ట్రం వచ్చిన తరువాత కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపారు. గత 9యేళ్లుగా రెగ్యులరైజ్ అవుతామని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నామని.. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చొరవ తీసుకొని ప్రభు త్వంతో చర్చించి తమను రెగ్యులరైజ్ చేయించేలా చూడాలని కోరారు.


ఓ.యూ సాధించిన విజయాలపై రూపొందించిన బ్రోచర్‌ను విడుదల చేస్తున్న వైస్ ఛాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

# ఒయులో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం

## వైస్ ఛాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్

**హైదరాబాద్ (తార్నాక), మే 24 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో రూ.120కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వర్సిటీ పూర్వ వైభవం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఓ.యూ వైస్ చాన్స్‌లర్‌గా పదవీ భాద్యతలు తీసుకొని రెండేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఓ.యూలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణతో కలిసి ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. అనంతరం వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రిఫార్మ్, ఫర్మార్మ్, ట్రాన్స్‌ఫార్మ్‌లో భాగంగా తాము చేపట్టిన సంస్కరణలు, ప్రగతిని మూడో యేడాది సుస్థిరం చేస్తామని వెల్లడించారు. విద్యావిధానంలో మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తకోర్సులను తీసుకొచ్చామని చెప్పారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టడం, అకాడమిక్, పరిపాలనా వ్యవస్థలను పటిష్టం చేయడం విద్య, పరిశోధనా రంగాల్లో మేటిగా నిలపటమే లక్ష్యంగా ముందు కెళ్లుతున్నామన్నారు. చారిత్రాత్మక ఓ.యూకు తన కీర్తి ప్రతిష్టను కొనసాగించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్ రావు సహా ప్రభుత్వ సహకారంతో వర్సిటీని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఓ.యూ 22వ స్థానాన్ని సాధించడం, డబ్ల్యూసిఆర్‌సీ లీడర్స్ ఆసియా, వరల్డ్స్ బెస్ట్ బ్రాండ్22 యూకేలోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో అవార్డు అందుకోవడం తమ భాద్యతను మరింత పెంచిందని వైస్ చాన్స్‌లర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ప్రొ.జి. మల్లేశం, ప్రొఫెసర్లు శ్రీరాం వెంకటేష్, సి.గణేష్, వీరయ్య, ఉమామహేశ్వర్ రావు తో పాటు అధ్యాపకులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.


బుధవారం అఖిలపక్షసమావేశంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కోదండరాం, సర్వే సత్యనారాయణ, భూరక్షణ సమితి ప్రతినిధులు

# గతప్రభుత్వాలు పేదలకు భూములిస్తే .. బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకుంటోంది

## అసైన్డ్ భూమి లబ్దిదారులనుంచి బలవంతంగా సరెండర్ చేసుకోవడం నిలిపివేయాలి

### అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు డిమాండ్

**హైదరాబాద్, 24,ప్రభాతవార్త:** పేదప్రజలు,ఎస్సీ,ఎస్టీ ,బిసిల సంక్షేమ అభివృద్ధికి ఆత్మగౌరవంకోసం గత ప్రభుత్వాలు భూమిని పంపిణీ చేస్తే కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఆభూములను గుంజుకుంటుందని అఖిలపక్ష నేతలు విమర్శించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ భూరక్షణ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ ,బిసిల అసైన్డ్ భూములను కుట్రతో అక్రమంగా గుంజుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి కాంగ్రెస్ నేత మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, టిజెఎస్ అధ్యక్షులు కోదండరాం, టిడిపి మల్కాజ్‌గిరి ఇంచార్జ్ అశోక్‌గౌడ్‌లతోపాటు వివిధ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అసైన్డ్ భూమి లబ్దిదారుల నుంచి ప్రభుత్వ రెవెన్యూ అధికారులకు బలవంతంగా సరెండర్ చేయించుకోవడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గతంలో అసైన్డ్ భూములకు సంబంధించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలని అసైన్డ్ భూముల లబ్దిదారులలకు చట్టభద్రత,రక్షణ, అభివృద్ధి కొరకు నరనపత్యేక ప్రతిపత్తి కలిగతిన రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కమిషణ్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నిషేదిత జాబితా నుంచి అసైన్డ్ భూములను తొలగించి రీసర్వే చేసి రైతుబంధు, అభివృద్ధి నిధులు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా భూమాఫియా చేతిలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈసమావేశంలో భూరక్షణ సమితి ఛైర్మన్ రాపోలు రాములు, రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, సలహాదారుడు చింత స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు చేసి కాజేయాలనుకున్న కౌన్సిలర్..

## భూ వివాదంలో కౌన్సిలర్ చందర్‌నాయక్ అరెస్టు

**వికారాబాద్, మే 24, ప్రభాతవార్త:** భూమిని కౌలు చేసి కాజేయాలను కున్నాడు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమిని అమ్మజూపాడు. ఈ పని చేసింది ఎవరో కాదు..అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్. బాధితుడి ఫిర్యాదుతో ఆ కౌన్సిలర్ జైలుపాలయ్యాడు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ టంగుటూరి శ్రీను తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు చెందిన చందర్‌నాయక్ శివారెడ్డిపేట్ శివారులోని నగరానికి చెందిన జమునాబాయికి సంబం ధించిన 5.20ఎకరాల భూమిని చాలా సంవత్సరాల నుంచి కౌలుకు చేసు కుంటున్నారు.2009లో నకిలీ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ సేల్ డాక్యుమెంట్ తయారు చేసి తాండూరు కు చెందిన ఓ వ్యక్తి అమ్మ చూపాడు. జమునాబాయి కుమారుడు గోపీచందర్ వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేపట్టగా..కౌన్సిలర్ చందర్‌నాయక్ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి జమునాబాయి వద్ద భూమి కాజేశారని విచారణలో తేలింది. ఈ మేరకు కౌన్సిలర్ చందర్‌నాయక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.


చందర్ నాయక్

# 2.22 లక్షల టన్నుల సీఎంఆర్ బియ్యం రికవరీకి చర్యలు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వానాకాలం సీజనుకు సంబంధించి రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న 2.22 లక్షల టన్నుల కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) బకాయిలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. వీటిని రాష్ట్రంలోని 494మిల్లర్ల నుండి రికవరీ చేయాల్సి ఉంటుంది. సీఎంఆర్ బకాయిల్లో అసలుతోపాటు, 25 శాతంగా మొత్తం 125 శాతాన్ని డిఫాల్ట్ (సీఎంఆర్ బకాయిలు ఉన్న) రైస్ మిల్లర్ల నుండి వసూలు చేసేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చింది.ధాన్యం సేకరణ, సీఎంఆర్ కోసం గతంలో విడుదల చేసిన మార్గదర్శకాల మేరకు ఈ రైస్ మిల్లర్ల నుండి రికవరీ చేయనుంది. 2023-24 వానాకాలం సీజన్ లోపు పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌లో 100శాతం పూర్తి చేయాల్సి ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. సీఎంఆర్ బకాయిలు ఉండి డిఫార్డ్ అయిన మిల్లర్లు ముందుగా 25శాతం చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన 100 శాతం బకాయిలను 12శాతం పెనాల్టీతో నాలుగు సమానవాయిదాల్లోవసూలు చేయనున్నారు.

## తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు: ఎల్లో అలెర్ట్ జారీ

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురియనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు వివిధజిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం, ఖమ్మం,వనపర్తి, గద్వాల, నారాయణ్‌పేట్, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, సూర్యాపేట్, నల్లగొండ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియచేసింది. అంతేకాకుండా కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే వీలుందని వెల్లడించింది.



## దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో నిర్వహించాలి

### సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్, మే 24 ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని వివిధ శాఖల అధికారులను ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి శాంతికుమారి సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిపి అంజనీకుమార్, ప్రత్యేక కార్యదర్శులు అరవింద్‌కుమార్, సునీల్‌శర్మ, జిఏడి కార్యదర్శి శేషాద్రి, హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్‌లో సివి ఆనంద్‌కుమార్‌లతో సహా పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరు అయ్యారు. సచివాలయం ప్రారంభం అనంతరం మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నందు, ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధులు, సచివాలయ, జిహెచ్‌ఎంసి ఉద్యోగులుపెద్ద సంఖ్యలో పాల్గొంటున్న సచివాలయంలో వారి ప్రవేశం, పార్కింగ్ చేపట్టాలన్నారు. 21 రోజుల పాటు విద్యుత్ దీపాలతో అలంకరించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు జితేందర్, రాహుల్‌బొజ్జ, శ్రీనివాస్‌రాజు, సందీప్‌కుమార్ సుల్తానియా, రిజ్వీ, సంజయ్‌కుమార్, దానకిషోర్, లోకేష్‌కుమార్, అశోక్‌రెడ్డి, గణపతిరెడ్డిలు పాల్గొన్నారు.

## బసవతారకం ఆసుపత్రికి జాతీయ అవార్డు

### బాలకృష్ణను అభినందించిన చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** గత కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ కేంద్రంగా వేలాది క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల టిడిపి అధినేత చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారు. భారత్‌లోనే రెండో అత్యుత్తమ అంకాలజీ ఆసుపత్రిగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని అవుట్ లుక్ ఇండియా మ్యాగజైన్ అవార్డుకు ఎంపిక చేసిందని చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ,యాజమాన్యం,సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో ప్రపంచస్థాయి క్యాన్సర్ చికిత్సను సమగ్ర రీతిలో అందించేందుకు ఈ ఆసుపత్రి బృందం బృహత్ ప్రయత్నం చేస్తోందంటూ చంద్రబాబు కొనియాడారు. వృత్తిపరమైన నిబద్ధతతో రోగుల పట్ల దయతో వ్యవహరిస్తూ వారి పట్ల అత్యంత శ్రద్ధ తీసుకుంటూ. అత్యాధునిక క్యాన్సర్ చికిత్స విధానాలు,చికిత్స వ్యవస్థలను పేదలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారని వివరించారు.

## తెలంగాణలో కోటిన్నర దాటిన కంటి వెలుగు పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** తెలంగాణలో కంటి వెలుగు పరీక్షలు కోటిన్నర దాటాయి. బుధవారం వరకు 1,52,61,763 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 21,66,306 మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ చేయగా... 17,41,782 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ సిఫారసు చేశారు. ఇప్పటి వరకు పరీక్షలు నిర్వహించిన వారిలో 1,13,52,870 మందికి కంటి సమస్యలు లేనివారిగా గుర్తించారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 19న ప్రారంభించింది. అప్పట్నుంచి రాష్ట్రంలోని అన్ని గ్రామాలు,పట్టణాల్లో కంటి వెలుగు పరీక్షల నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 11,634 గ్రామ పంచాయతీల్లో పరీక్షలుపూర్తి కాగా, మరో 592 పంచాయతీల్లో కొనసాగుతున్నాయి. పట్టణాల్లోని 3443 వార్డుల్లో కంటి పరీక్షలు పూర్తి కాగా, మిగిలిన 281 వార్డుల్లో కొనసాగుతున్నాయి.

## ఎలిమినేటర్‌లో ముంబై ఇండియన్స్‌విజయం

### 81 పరుగుల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్‌ఓటమి



**చెన్నై:** ఎలిమినేటర్ మ్యాచ్‌లోముంబయి చెలరేగిపోయింది. లక్నోను చిత్తుగా ఓడించి క్వాలిఫయర్2కి బెర్త్ ఖరారుచేసుకుంది. 183 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన లక్నో 16.3 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో 81 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిపోయింది.లక్నో బ్యాటర్లలో మార్కస్ స్టొయినిస్ 27 బంతుల్లో 40 పరుగులు సాధించాడు. ఐదుఫోర్లు, ఒకసిక్స్‌కూడా ఆయనఖాతాలోపడ్డాయి. కైల్ మేయర్స్ 13 బంతుల్లో 18 పరుగులుచేశాడు. మిగిలిన బ్యాటర్లు కృనాల్‌పాండ్యా ఎనిమిది, నికోలస్ పూరన్ అసలు పరుగులే చేయకుండా ఔట్ అయ్యారు. ఆయుష్‌బదోని ఒకే ఒక్కపరుగుచేసి క్రీజును వీడాడు. ముంబయి బౌలర్లలో ఆకాష్ మధ్వాల్ ఆటతీరుకు పాదులు చెదిరిపోయాయి. ఐదు వికెట్లతో లక్నోపతనాన్ని శాసించాడు. ఆతడు 3.3 ఓవర్లువేసి కేవలం ఐదు పరుగులిచ్చి ఐదు వికెట్లుతీశాడు. పియూష్ చావ్లా,క్రిస్ జోర్డాన్‌లు చెరో వికెట్ దక్కించారు. 183 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన లక్నోకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్‌గాదిగిన ప్రేరక్ మన్కడ్ కేవలం మూడుపరుగులుచేసి ఆకాష్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత బౌండరీలతో మంచి టచ్‌లోకనిపించిన కైలెమేయర్స్‌ను క్రిస్‌జోర్డాన్ ఔటేచేశాడు. కైలెమేయర్స్ 18 పరుగులుచేసి గ్రీన్‌కి క్యాచ్ఇచ్చి ఔట్ అయ్యాడు. 23 పరుగులవద్ద రెండో వికెట్ను లక్నో కోల్పోయింది. తర్వాత లక్నో జట్టులో కృనాల్, స్టోయినిస్ ఆదుకున్నారు. స్టోయినిస్ దూకుడుగా ఆడాడు. వరుస బౌండరీలతోరెచ్చిపోయాడు. దీనితో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. అయితేప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని చావ్లా విడదీశాడు. 8 పరుగులుచేసిన కృనాల్ చావ్లా బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయి టిమ్‌డేవిడ్‌కి క్యాచ్ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో 69 పరుగులవద్ద మూడో వికెట్నష్టపోయింది. తర్వాత పదో ఓవర్‌వేసిన ఆకాష్ మధ్వాల్ లక్నోని దెబ్బమీద దెబ్బతీశాడు. మొదట ఆయుష్‌బదోని 3వపరుగులకే క్లీన్‌బోల్డ్‌చేశాడు. నికోలస్ పూరన్‌ను అద్భుత బంతితో గోల్డెన్ డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. దీంతో 74 పరుగులకే ఐదు వికెట్లు లక్నోపేజారిపోయాయి. తర్వాత కాసేపటికి స్టోయినిస్ అనుకోని రీతిలో రనౌట్ అయ్యాడు. రెండోపరుగుతీసే ప్రయత్నంలో దీపక్‌హుడా అద్భుతంగాబంతి స్టోయినిస్ రనౌట్ అయ్యాడు.తర్వాత కృష్ణప్ప గౌతమ్‌కూడా రనౌట్ అయ్యాడు. రెండుపరుగులుచేసిన కృష్ణప్ప గౌతమ్‌ను సూపర్‌రనౌట్‌తో పెవిలియన్‌కు రోహిత్ పంపించాడు. దీనితో 92 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన లక్నో ఇక రవి బిష్ణోయ్‌కూడా కేవలంమూడు పరుగులుచేసి ఆకాష్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. తర్వాత దీపక్ హుడా కూడా రనౌట్ అయ్యాడు. దీనితో 100 పరుగులకే తొమ్మిది వికెట్లు నష్టపోయింది. ఇక చివరి వికెట్‌కూడా ఆకాశ్ కూల్చేసి ముంబయికి విజయం తెచ్చాడు. అంతకుముందు టాస్‌గెలిచి ముంబై బ్యాటింగ్‌కు దిగింది.నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. ముంబై బ్యాటర్లలో కామెరూన్‌గ్రీన్ 23 బంతుల్లో 41పరుగులు చేశాడు.ఆరుఫోర్లు, ఒక సిక్సర్‌లతో సూర్యకుమార్ యాదవ్ 20బంతుల్లో 33పరుగులుచేశాడు. రెండుఫోర్లు, రెండుసిక్స్‌లుసాధించాడు. తిలక్‌వర్మ 22 బంతుల్లో 26 పరుగులుచేసి రెండుసిక్సర్లు కొట్టాడు. చివరిలో నేహల్ వధేరా 12 బంతుల్లో 23పరుగులుచేసి మెరుపులు మెరిపించాడు. లక్నో బౌలర్లలో నవీన్‌ఉల్‌హక్ అదరగొట్టాడు. ఈ ఆఫ్ఘన్‌బౌలర్ నాలుగు కీలక వికెట్లుతీశాడు. ముంబై జోరుకు బ్రేకులువేశాడు. యష్‌ఠాకూర్ మూడు వికెట్లతో సత్తాచాటాడు మొహిసిన్‌ఖాన్ ఒక వికెట్‌తీశాడు.

# ప్రధాని మోడీ వైపే ప్రజలు మొగ్గు!

### అభివృద్ధి జరిగిందని 47% మంది సర్వేల్లో వెల్లడి



**న్యూఢిల్లీ, మే 24:** ప్రధానినరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధికి గణనీయంగా కృషిచేస్తోందని, ప్రజల జీవనశైలిలో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నట్లు సిఎన్‌ఎస్ సర్వే ప్రకటించింది.ప్రముఖ ఆంగ్ల టివి ఎన్‌డిటివి, లోకనీతి సెంటర్‌ఫర్‌ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ ఆధ్వర్యంలోచేపట్టిన సర్వేలో ప్రధానిమోడీ ప్రభుత్వానికి మంచి మార్కులు పడ్డాయి. మోడీ పాలనపరంగా తొమ్మిదేళ్ల అధికారం పూర్తిచేసుకున్నారు. ఈ నెలలోనే ఆయన కొన్నిరాష్ట్రాల ఎన్నికలను ఎదుర్కొనగా వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో ఈనెల 10వ తేదీ, 19వ తేదీల్లో నిర్వహించిన సర్వేలో 47శాతం మంది ప్రభుత్వానికి అభివృద్ధిపరంగా అత్యున్నతరేటింగ్ ఇచ్చారు. మౌలికవసతులప్రాజెక్టులు ఇతర రంగాల్లో మెరుగైన కృషిచేసిందని, ప్రభుత్వ వ్యయం పెంచిందని, రాష్ట్రరోడ్లు, హైవేలు, ప్రజాసౌకర్యాలపై ఎక్కువ వ్యయంచేసిందని, గడచిన తొమ్మిదేళ్లలో ఎక్స్‌ప్రెస్‌వేలు మరింతగా మెరుగయ్యాయని సర్వేలో పాల్గొన్న సభ్యులు తెలిపారు. సర్వేలో పాల్గొన్న కొంతమంది అయితే నిరుద్యోగం, ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తంచేశారు. అయితే ఇదంతా కొవిడ్19 మహమ్మారి కారణం కూడా ఉందని, కేవలం భారత్‌లోనే కాకుండా అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా ఈసమస్య ఉందని కొందరు చెప్పారు. అనేక కంపెనీల రాబడులను మహమ్మారి హరించివేసిందని, దీనివల్ల ఉద్యోగాల్లో కోత పడుతోందని, వీటికి భిన్నంగా భారత్‌లో గణనీయంగా సేవలందాయని ఎక్కువశాతం చెప్పారు. 2024 కేలండర్ సంవత్సరంలో 6.7శాతం భారత్ వృద్ధి ఉంటుందని ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకటించింది. దేశీయంగా డిమాండ్ పెరగడమే ఇందుకుకారణమని, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి, వాటి పరిణామాలు 2023 మధ్యస్త పరిస్థితులపై సమితి నివేదిక విడుదలచేసింది. దక్షిణాసియా ప్రాంతంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఆర్థిక వ్యవస్థ 6.7శాతంగా ఉంటుందని వెల్లడించింది. కనీసం 35 శాతంమంది ఇదర్వేలో పాల్గొన్నసభ్యులు వారి ఆర్థిక పరిస్థితి గడచిన నాలుగేళ్లలో వృద్ధిచెందిందని చెప్పారు. 22శాతంమంది అధ్వాన్నంగా మారిందని చెప్పారు. ఆర్థికపరిస్థితులు మెరుగుపడిందని ఇచెప్పినవారు 35శాతం అయితే అధ్వాన్నంగా ఉందన్నవారు 22శాతంమంది, యథాతథంగానే తమ ఆర్థికపరిస్థితి ఉందని చెప్పినవారు 42శాతంమంది కాగా ఏమీ చెప్పలేమన్నవారు ఒకటిశాతంవరకూ ఉన్నారు. మోడీ ప్రభుత్వ అభివృద్ధితో లాభపడినవారు సంపన్నులు 36శాతం మంది కాగా ప్రతి ఒక్కరూ లాభపడ్డారని 38శాతంమందిచెప్పారు. ఎనిమిది శాతం మంది ఎవ్వరూ లబ్ధిపొందలేదన్నారు. 18శాతంమంది ఒక్కరుకూడా లాభపడలేదని చెప్పారు. ప్రభుత్వపరంగా విద్యుత్, మంచినీరు సబ్సిడీలు కల్పించాలా అన్నదానిపై 57శాతం మంది అవుననే చెప్పారు. అయితే దీనివల్ల ఆర్థికవ్యవస్థపై భారం పెరుగుతుందని, ఇవ్వకూడదని 30శాతం మందిచెప్పారు.13శాతంమంది ఎటూ స్పందించలేదని సర్వేల్లో తేలింది.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం...సిట్ కస్టడీకి ఆరుగురు నిందితులు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో సిట్ విచారణ మరికొన్ని నెలల పాటు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 37 మంది నిందితులను అరెస్టు చేయగా ఇందులో మొదట్లో అరెస్టయిన 10 మందికి పైగా నిందితులు బెయిలుపై విడులయ్యారు. కాగా ఇదే కేసులో మలిదఫాగా అరెస్టయిన రవితేజ, క్రాంతికుమార్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రమావత్ ధాతు, అజ్మీరా పృథ్వీరాజ్, జాదవ్ రాజేశ్వరిలను సిట్ అధికారులు మూడు రోజుల విచారణ నిమిత్తం బుధవారం నాడు కస్టడీలోకి తీసుకున్నారు. చంచల్‌గూడ జైలులో వున్న వీరిని సిట్ అధికారులు తమ అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించి ఆనక హిమాయత్‌నగర్‌లోని సిట్ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. తాజాగా ఈ స్కాంలో డిఎఓ, ఏఈ పరీక్షల పేపర్ లీకేజి కేసులో అరెస్టయిన నిందితులను ఓవైపు విచారిస్తూనే వీరి వద్ద లభించిన సమాచారాన్ని బేరీజు వేసిన అధికారులు ఈ వ్యవహారం అంతా చైన్ లింక్ పద్ధతిన వున్నట్లు తేల్చారు. ఈ క్రమంలోనే ఈ కేసులో నిందితుల జాబితా పెరగసాగింది. మొదట అరెస్టయిన నిందితులు కొందరికి ప్రశ్నా పత్రం అమ్మగా వాటిని కొన్న వారు మరికొందరికి విక్రయించడంతో నేరగాళ్ల సంఖ్య పెరగసాగింది. వీరి సంఖ్య 50 దాటే వీలుందని తెలుస్తోంది. మరోవైపు ఈ కేసులో ఇప్పటి వరకు పాస్ వర్డ్ , యూజర్ ఐడి వ్యవహారం కొలిక్కి రాకపోవడం సిట్ అధికారులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. నాంపల్లి కోర్టు అనుమతితో చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న ఆరుగురు నిందితుల నుంచి ఈ కేసులో గోల్‌మాల్ వ్యవహారాలకు సంబంధించి మరింత సమాచారం వెలుగుచూసే వీలుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. కాగా ఇదే కేసులో డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజి వ్యవహారంలో రాహుల్, శాంతి, సుచరిత అనే ముగ్గురు నిందితులను సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరి కస్టడీ శుక్రవారంతో ముగియనుంది.

**పేపర్ లీక్ కేసులో శంకర లక్ష్మీ పాత్రపై సిట్‌కు ఆధారాలు...?:** ఇదిలావుండగా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో కస్టోడియన్‌గా వున్న సెక్షన్ ఆఫీసర్ శంకర లక్ష్మీ పాత్రపై సిట్ అధికారులకు కీలక ఆధారాలు లభించాయని తెలిసింది. ఈ కేసులో శంకర లక్ష్మీని సిట్ అధికారులు మొదట సాక్షిగా పరిగణించి ఆమె వాంగ్మూలం తీసుకోవడం తెలిసిందే. అయితే ఆమె ఫోన్ కాల్ డేటాను విచారించిన సిట్ అధికారులకు అనేక అనుమానాలు రావడంతో దీనిపై దృష్టి సారించి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. తాజాగా వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రకారం ఈ స్కాంలో ఆమె పాత్ర వున్నట్లు సిట్ అధికారులకు బలమైన ఆధారాలు లభించాయని తెలిసింది. దీంతో శంకర లక్ష్మీని మరోదఫా విచారించేందుకు సిట్ అధికారులు రెడీ అవుతున్నారు. ఈ విచారణ తరువాత ఆమెతో పాటు మరికొందరు నిందితులను అరెస్టు చేసే వీలుంది.

## తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### 10యేళ్లలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### విద్యాశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న నిర్వహించనున్న విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో గత 10 సంవత్సరాల కాలంలో విద్యా రంగంలో సాధించిన విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలని విద్యా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యా శాఖ పనితీరుపై మంత్రి సబిత బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, జాయింట్ డైరక్టర్ రమేష్, ఇంటర్ విద్యా రీజినల్ జాయింట్ డైరక్టర్, సీవోఈ జయప్రద బాయి, డిప్యూటీ డైరక్టర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 21 రోజులపాటు విద్యారంగంలోని విజయాలకు విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జూన్ 20వ తేదిన నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాల నుంచి పీజీ కాలేజీ వరకు ఉన్న అన్ని విద్యా సంస్థల్లో సభలు, సమావేశాలు నిర్వహించి రాష్ట్రంలో విద్యారంగంలో సాధించిన విజయాలను వివరించాలని సూచించారు. సర్కార్ స్కూల్లకు సకల హంగులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన మన ఊరు -మన బడి, మన బస్తీ- మన బడి కింద సకల వసతులతో ఆధునీకరించిన ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించేదుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొదటి విడతలో రూ. 3,497.62 కోట్లు వెచ్చించి.. 9123 పాఠశాలల్లో 12 అంశాలను ప్రాతిపదికనగా తీసుకొని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 10వేల గ్రంథాలయాలను, 1600 డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఒకే రోజున ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రూ. 190 కోట్లతో 30 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్కూల్స్ మొదలయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచాలని అధికారులను మంత్రి సబిత ఆదేశించారు. రాష్ట్రంలో మొదటిసారిగా రూ. 60 కోట్లు వ్యయం చేస్తూ 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందిస్తున్నామన్నారు. 2 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 10 కోట్లతో ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వ స్కూల్స్‌లో చదువుతున్న 26 లక్షల మంది విద్యార్థులకు రూ. 150 కోట్లు వెచ్చించి రెండు జతల యూనిఫామ్స్‌ను ఇస్తున్నామన్నారు. విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని.. విద్యారంగంపై వెచ్చిస్తున్న మొత్తాన్ని పెట్టుబడిగా భావిస్తోందని మంత్రి సబిత ఇంద్రారెడ్డి తెలిపారు.

## తిరుమలభద్రతకు ఏడు కమిటీలు

## 15రోజులు పరిశీలన: డిఐజి అమ్మిరెడ్డి



**తిరుమల,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువైన కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయభద్రత, భక్తుల రక్షణకు అనుసరించాల్సిన వ్యూహంపై మరింత కట్టుదిట్టంగా భద్రత కల్పించేందుకు ఎస్‌పి స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఏడు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. ఈ కమిటీలు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి 15రోజుల్లో తగిన నివేదిక సమర్పిస్తుందన్నారు. ఈ కమిటీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, ఆ తరువాత ప్రభుత్వం ఆదేశాలతో భద్రతను కట్టుదిట్టం చేయ డానికి మార్పులు చేపడతామని అన్నారు. ఇప్పటికే తిరుమలక్షేత్ర భద్రత అంశంపై కూలంకుషంగా రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్ కుమార్‌గుప్తా ఆధ్వర్యంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమలక్షేత్రంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలు, నేరాలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధంచేశామన్నారు. తిరుమలలోనే ఉన్న అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి బుధవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్‌ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య స్వాగతం పలికి వెంకన్న దర్శనం చేయించారు.

## శబ్దాన్ని ఉరితీయలేరు, జైలులో పెట్టలేరు: ప్రజాయుద్ధ నౌక గద్దర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే24 ప్రభాతవార్త:** శబ్దాన్ని ఉరితీయలేరని, జైలులో పెట్టలేము, శబ్దం మనిషి గుండెల్ని చీల్చుతుందని ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్నారు. మానవీయమైన మంచి శబ్దం మనసు అంతరాల్లోకి వెడుతుందని అన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నివేదిక సంస్థ అధినేత, గాయకుడు సభాష్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఎక్సిలెన్సీ అవార్డు-2023 ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దర్ హాజరవగా నిర్వాహకులు ఆయనకు అవార్డును అందించి గౌరవించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన పలువురు ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలలో భాగంగా నవరస గాయనీ ఆమని ఆధ్వర్యంలో 'మారాలి మారాలి మనుషుల నడవడి మారాలి' పేరుతో నిర్వహించచిన 'ద్విభాషా సినీ సంగీత విభావరి' అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో సీనియర్‌పాత్రికేయులు మహ్మద్ రఫీ, ఆచార్య ఎం.శివకుమార్, దైవజ్ఞశర్మ, పోలీసు ఉన్నతాధికారి రామ్‌దాస్‌తేజావత్, తాటికొండ కమలయ్య, భోగరాజు, సుభాష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కమిషనరేట్‌లో భారీగా బదిలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే24:** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో భారీగా బదిలీలు అయ్యాయి. ఎస్సైల నుంచి హోంగార్డుల వరకు బదిలీలు అయ్యాయి. 353 మంది ఎస్సైలు, 186 మంది ఏఎస్సైలు బదిలీ అయ్యారు. 1471 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 370 మంది హోంగార్డులు బదిలీ అయ్యారు. ఇప్పటికే ఇనెస్పెక్టర్ల బదిలీలు పూర్తయ్యాయి.

## శాస్త్రోక్తంగా గోవిందరాజునికి మహాశాంతి తిరుమంజనం

**తిరుపతి,మే 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా బుధవారం శాస్త్రోక్తంగా వైదిక కార్యక్ర మాలు, మహాశాంతి తిరుమంజనం జరిగాయి. ఆలయంలోని యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విశ్వక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధన నిర్వహించారు. ఉదయం జలావాసం,బింబస్థాపన చేపట్టారు. సాయంత్రం ఆలయంలో మహాశాంతి తిరు మంజనం, యాగశాలలో వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద జీయర్‌స్వామి, చిన జీయర్ స్వామి, టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస దీక్షి తులు, ఆలయడిప్యూటీ ఇవో శాంతి,ఏఇవో రవి కుమార్, సూపరింటెండెంట్లు మోహన్ రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గనున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి

### 69 శాతానికి పడిపోయే అవకాశం

### పునరుత్పాదక ఉత్పత్తి 25 శాతానికి పెరుగుదల

### ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ తాజా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త :** దేశ విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదక ఇంధన వనరులు ప్రాముఖ్యతను సంతరించుకున్నందున థర్మల్ పవర్ ఉత్పత్తి వాటా భారీగా తగ్గనుంది. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు వినియోగించే బొగ్గు వాటా ప్రస్తుతం 74 శాతం ఉండగా, 2025 సంవత్సరం నాటికి అది 69 శాతానికి పడిపోనుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) వెల్లడించింది. ఇదే సమయంలో దేశంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి వాటా 25 శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. ఈ మేరకు ఐఈఏ తాజాగా రూపొందించిన నివేదికలో వీటి వివరాలను తెలియచేసింది. 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాసిల్ సామర్థ్యాన్ని సవరింపబడిన నేషనల్ లీ డిటర్మిన్డ్ కాంట్రిబ్యూషన్స్ (ఎన్‌డిసి)లో ప్రకటించే లక్ష్యానికి అనుగుణంగా పునరుత్పాదక ఇంధన ప్లాంట్ల సామర్థ్యం విస్తరణను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసింది. గత ఏడాది బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి 7.7 శాతం పెరిగింది. అయితే దిగుమతి చేసుకున్న గ్యాస్ ఆధారిత ఉత్పత్తి మాత్రం 36 శాతానికి తగ్గుదల చోటు చేసుకుంది. అధిక బొగ్గు ఆధారిత ఉత్పత్తి కారణంగా కార్బన్ డైయాక్సైడ్ తీవ్రత తగ్గింది. అయితే మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో కార్బన్ డైయాక్సైడ్ ఉద్గారాలు 2022 నుండి 2025 సంవత్సరం నాటికి 8 శాతం పెరిగే అవకాశం ఉందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ స్పష్టం చేసింది. మరోపక్క దేశ అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో పెరుగుదలను కూడా ఎనర్జీ ఏజెన్సీ అంచనా వేస్తోంది. అణు విద్యుత్ ఉత్పత్తి 80 శాతానికి పైగా పెరిగి గంటకు 83 టెరా వాట్‌కు చేరుకుంటుందని నివేదికలో పేర్కొంది. కాగా ప్రస్తుతం దేశంలో మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యం 410 గిగావాట్లలో 50 శాతం బొగ్గు వాటా కలిగి ఉంది. మొత్తం మీద థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం దాదాపు 236 గిగావాట్లుగా ఉంది. అంతేకాకుండా హైడ్రో ప్లాంట్ల నుండి 52 గిగావాట్లు, ఇంధన పునరుత్పత్తి ద్వారా 115 గిగావాట్లు, అణు విద్యుత్ ప్లాంట్ల నుండి 6.8 గిగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉన్నాయి. అయితే బొగ్గు ఆధారిత థర్మల్ కేంద్రాల్లో 14 గిగావాట్ల సామర్థ్యం కలిగినథర్మల్ కేంద్రాల కాల పరిమితి ముగియ దంతో వాటిని 2017-2022 మధ్య కాలంలో మూసివేయాల్సి ఉన్నప్పటికీ, ఇప్పటికీ వాటిని విద్యుత్ ఉత్పత్తికోసం వినియోగిస్తుండటాన్ని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ తప్పుపట్టింది. ఇక పవర్ గ్రిడ్ విస్తరణ, అదనపు విద్యుత్ నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్న ట్రాన్స్‌మిషన్ గ్రిడ్‌లో అదనపు సామర్థ్యాన్ని ఏకీకృతం చేసేందుకు కేంద్రం ఒక ప్రణాళికను రూపొందించింది. ఇంకా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఎ) వివరాల ప్రకారం 2030 నాటికి కాలపరిమితి ముగియనున్న 3 గిగావాట్ల థర్మర్ విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యానికి సమానమైన పునరుత్పాదక శక్తిసామర్థ్యంతో భర్తీ చేసేందుకు ఇప్పటికే కేంద్రవిద్యుత్ మంత్రిత్వశాఖ చర్యలు చేపట్టింది.

## మళ్లీ అదనపు కరెంట్ చార్జీల మోత

### 4.50 లక్షల మందికి విద్యుత్ నోటీసులు

### నడ్డి విరుస్తున్న తెలంగాణ పంపిణీ సంస్థలు

### ఆందోళనలో వినియోగదారులు

**హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త:** మళ్లీ ప్రజలపై తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు అదనపు చార్జీల రూపంలో నడ్డి విరుస్తున్నాయి. అదనపు వినియోగ డిపాజిట్లు (అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్) కింద సామాన్యులపై భారాలు మోపుతున్నాయి. ప్రస్తుత వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతుండటంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. కూలర్లు, ఫ్యాన్లు, ఎసిలు వంటి వాటి వాడకంతో కరెంటు వాకడం వేసవి కాలంలో సర్వసాధారణం. వేసవి నాలుగు నెలల పాటు ప్రతీ ఇంట్లోనూ సాధారణ రోజు కంటే రెట్టింపు విద్యుత్ వినియోగం ఉంటుంది. దీంతో బిల్లులు పెరగడం మామూలుగా జరుగుతున్నదే. ఎప్పుడూ 100 యూనిట్లు విద్యుత్ వాడే వినియోగదారునికి వేసవిలో 300 యూనిట్లుకు చేరడం సహజం. దీన్ని అడ్డం పెట్టుకుని విద్యుత్ పంపిణీ సంస్థలు తమ ప్రతాపాన్ని చూపుతున్నాయి. ఒక పక్క విద్యుత్ వినియోగం పెరగడం అందుకు అనుగుణంగా రెగ్యులర్ బిల్లులు కూడా అదే స్థాయిలో పెరగడంతో వినియోగదారులపై భారం పెరుగుతోంది. అయితే రెగ్యులర్ బిల్లుల పెరుగుదలతో సతమతమవుతున్న వినియోగదారులపై విద్యుత్ పంపిణీ సంస్థలు అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్‌ల మోత మరోసారి మోగిస్తున్నాయి. 300 యూనిట్లకు మించి కరెంటు వాడే వారికి అదనపు బాదుడుగా అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్ కట్టాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.50 లక్షల మంది వరకూ వినియోగదారులకు నోటీసులు జారీ చేస్తున్నాయి. అయితే 300 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన వారికి కూడా అదనపు డిపాజిట్లు చెల్లించాలని నోటీసులు ఇస్తున్నట్లు పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈవిధంగా అదనపు డిపాజిట్ల కింద దాదాపు వెయ్యి కోట్ల రూపాయల మేర భారం పడుతోందని అంచనా. గతంలో కేవలం కేటగిరీ-2లోని వాణిజ్య కనెక్షన్లకు విద్యుత్ వినియోగం పెరగడంతో ఏ విధంగా అదనపు చార్జీలు వసూలు చేశారో ఇప్పుడు నివాస గృహాలకు కూడా అదే విధంగా నోటీసులు జారీ చేస్తూ డిపాజిట్ల పేరిట కోట్లాది రూపాయలు వసూలు చేయడం సరికాదని మండిపడుతున్నారు. ఇక ఉష్ణోగ్రతలు పెరిగి విద్యుత్ వినియోగం ఎక్కువై చార్జీలకు సంబంధించిన బిల్లులను చెల్లించలేక సతమతమవుతున్న సామాన్యులకు ఈ అదనపు డిపాజిట్లు చెల్లించాల్సి రావడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సర్వీస్ కనెక్షన్ తీసుకున్న సమయంలో తాము వినియోగించే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఒకటి లేదా రెండు కిలో వాట్ల సామర్థ్యం కావాలని దరఖాస్తు చేసుకున్నామని, దాని ప్రకారం విద్యుత్ సంస్థలకు డిపాజిట్లు కట్టి కనెక్షన్ తీసుకున్నామని చెబుతున్నారు. ఇప్పుడు మళ్లీ డిపాజిట్ కట్టాలంటూ నోటీసులు జారీ చేయడం సరికాదని ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 50 వేల మందికి పైగా విద్యుత్ అదనంగా వినియోగిస్తున్నట్లు విద్యుత్ పంపిణీ సంస్థ లెక్క తేల్చింది. దీంతో అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్ చెల్లించాలంటూ వారందరికీ నోటీసులు జారీ అయ్యాయి. ఈ అదనపు వినియోగ డిపాజిట్ రూపేణా దాదాపు 10కోట్ల రూపాయల మేరచెల్లించాల్సి ఉంటుంది. దీంతో లక్షలాది రూపాయలను చెల్లించి రావాల్సి వస్తుండటంతోవినియోగదారులు ప్రధానంగా సామన్యులు ఆందోళన చెందుతున్నారు.ఇదేమి బాదుడు బాబో అంటూ విద్యుత్‌శాఖకార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 24 ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే నేటి నుంచి వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ రైళ్లు :** కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07061 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25న గురువారం రాత్రి 10:10 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, శుక్రవారం ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07062 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26న శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, శనివారం తెల్లవారుజామున 4:00 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో.. షాద్‌నగర్, మహ బూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ రైళ్లు :** కాచిగూడ నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07417 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27న శనివారం రాత్రి 8:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, ఆదివారం ఉదయం 8:45 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది.

# రానా, తేజ కాంబినేషన్‌లో భారీ చిత్రం

హీరో రానా, ప్రముఖ దర్శకుడు తేజ కాంబినేషన్‌లో వచ్చిన నేనే రాజునేనేమంత్రి.సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇపుడు మళ్లీ ఆ కాంబినేషన్ రిపీట్ కాబోతోంది.. వీరి కలయికలో రాబోతున్న సినిమా త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది... నేనే



రాజు నేనే మంత్రి సినిమాలో రానా చేసిన జోగేంద్ర పాత్రకు మరింత బలంగా ఈసినిమాలోరానా క్యారెక్టరైజేషన్ ఉండబోతుంది.. పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈసినిమాను తీర్చిదిద్దబోతున్నారు దర్శకుడు తేజ,. గోపీనాథ్ ఆచంట ఈచిత్రాన్ని నిర్మించబోతున్నారు. మలయాళ స్టార్ హీరో నటించబోతున్నారు. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేయనున్నామని మేకర్స్ తెలిపారు.

# అభిమానుల ఆకలి తీర్చేలా ఉంటుంది: దర్శకుడు వంశీ



అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, మాస్ మహారాజా రవితేజ కాంబినేషన్‌లో రవితేజ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న మరోపాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు.. ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహించారు.. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిం చారు.. ఈచిత్రం ప్రమోషన్‌లు వినూత్నంగా ప్రారంభ మయ్యాయి.. మేకర్స్ ఫియర్స్, మెజెస్టిక్ ఫస్ట్‌లుక్ పోస్టర్, ఆసక్తికరమైన కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు.. రాజ మండ్రిలోని ఐకానిక్‌హేవ్‌లాక్ బ్రిడ్జి (గోదావరి) వద్ద గ్రాండ్‌గా ఫస్ట్‌లుక్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.. గ్రాండ్ ఫస్ట్‌లుక్ లాంచ్ కోసం మేకర్స్ రైలును హైర్‌చేసు కున్నారు.. పోస్టర్‌లో రవితేజ ఫెలోషియస్ టైగర్‌లా రగ్గడ్ గెటప్‌లో కన్పించారు. ఇది కేవలం పోస్టర్ అయినప్పటికీ అతని కళ్లలోకి చూడాలంటే భయంగా ఉంది.. రవితేజ బార్స్ వెనుక ఇంటెన్స్ లుక్‌లో కన్పిస్తు న్నారు.. దర్శకుడు వంశీ మాట్లాడు తూ, ఫస్ట్‌లుక్‌ని ఇంత గ్రాండ్‌గా లాంచ్



చేసిన నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. ఇలాంటి ఈవెంట్స్ ఇంకా చాలా ఉన్నాయన్నారు.. రవితేజ గారి అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. అభిమానుల ఆకలి తీరేలా ఈసినిమా ఉంటుందన్నారు. అక్టోబర్ 20న సినిమాను మిస్ కావద్దని అన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్, మయాంక్, తదితరులు మాట్లాడారు.


# 'బ్రహ్మచారి' రిలీజ్‌కు రెడీ

అద్వితీయ ఎంటర్‌టైనర్స్, పొడిచేటి మూవీ మేకర్స్ సంయుక్త నిర్మాణంలో నర్సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్రహ్మచారి... ఈచిత్రం సెన్సార్‌కు చేరింది. త్వరలో విడుదల కానుంది.. ఈ మూవీ కథ టూకీగా పరిశీలిస్తే.. దుబాయ్‌కి వెళ్లి వచ్చిన ఒక అబ్బాయి పెళ్లిచేసుకుందామనుకున్న



టైంలో అమ్మాయి దొరక్క ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. .. చివరికి ఏంజరిగింది అనేది కథగా ఉంది.. వెండితెరకు దర్శకుడిగా పరిచయం కాబోతున్న కొత్త కెరటం నర్సింగ్ దర్శకత్వంలో నూతన నటీనటులతో , బి.రాంభూపాల్‌రెడ్డి నిర్మిస్తున్నారు. పక్కా తెలంగాణ కామెడీ చిత్రంగా ఉండబోతోంది.. త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# విఎన్ఆర్ క్రియేషన్స్ తొలిచిత్రం ప్రారంభం




ఎనర్జిటిక్ హీరో సాయిరామ్ శంకర్ హీరోగా విఎన్ఆర్ క్రియేషన్స్ ప్రొడక్షన్స్ నెం1 లాంఛనంగా ప్రారంభమైంది.. పోలవరం బంగారమ్మ అమ్మవారి గుడిలోచిత్ర పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి.. ప్రకాష్ జూరెడ్డి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. 90ల్లో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా విలేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని రమణి జూరెడ్డి నిర్మిస్తున్నారు... తొలి సన్నివేశంలో గంగ తలపై ఉన్నంత వరకే శివుడు.. చల్లగా ఉంటాడు.. కంట్లోంచి గానీ జారిందా శివ మెత్తుతాడు.. అనే సాయిరామ్ శంకర్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది.. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. అఫీషియల్‌గా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఓపెనింగ్ నిర్వ హించి ఈచిత్రానికి సంబంధించిన మిగతా వివరాలు వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.



# తిరుపతిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌కు సన్నాహాలు

పాన్‌ఇండియా సూపర్‌స్టార్ ప్రభాస్ తాజా చిత్రం 'ఆదిపురుష్'.. ఓంరౌత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిరామాయణ ఇతిహాసంలోని ఓ ఘట్టంగా తెరకెక్కించారు.. ప్రభాస్ రాఘవుడిగా, కృతిసనన్ సీతగా నటించారు. ఈచిత్రంలో సన్ని సింగ్ హనుమంతుడిగా , సైఫ్ అలీఖాన్ రావణుడు పాత్రలో నటించారు. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా మోస్ట్ అవైటెడ్ అన్పించుకున్న ఈమూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది..జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాల్లో భారీస్థాయిలో విడుదల కాబోతోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను జూన్6న తిరుపతిలో అత్యంత వైభవంగా నిర్వహించబోతున్నారు.. ఈ తర్వాత దేశవ్యాప్తంగా మరికొన్ని ప్రీరిలీజ్ ఈవెంట్స్‌ను జరపనున్నామని మేకర్స్ తెలిపారు..కాగా తిరుపతిలో ఇందుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

**వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ.. అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. జూన్2న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ గీతికా తివారీతో ఇంటర్వ్యూ విశేషాలు మీ కోసం..**




**మీ నేపథ్యం గురించి చెప్పండి?**
మాది మధ్యప్రదేశ్... జబల్పూర్ . గ్రాడ్యుయేషన్ తర్వాత కెరీర్ స్టార్ట్ చేశాను.. కొన్ని కమర్షియల్ యాడ్స్ చేశాను. తర్వాత సినిమాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. నాకు టాలీవుడ్ సినిమాలంటే చాలా ఇష్టం.. ఇక్కడ ఆడిషన్‌స ఇచ్చే క్రమంలో తేజగారిని కలిశాను.. ఈసినిమా ఆడిషన్‌కు పిలిచారు.. సెలక్ట్ అయ్యాను. కొత్తవారిని పరిచయం చేయటంలో తేజగారిది లక్కీ హ్యాండ్ .. ఆయన సినిమా ద్వారా లాంచ్ కావటం అదృష్టంగా భావిస్తున్నా.

**తేజ 'అహింస' కథ చెప్పినపుడు మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
తేజగారు కథ అంతా చెప్పలేదు. పేరాగ్రాఫ్ చెప్పారు.. నేను చేసిన అహల్య పాత్ర గురించి చెప్పారు.. చాలా కీలకమైన పాత్ర తను చాలా కష్టాలు ఎదుర్కొంటుంది.. ఆ పాత్ర ప్రయాణం నాకు చాలా నచ్చింది. .చాలెంజ్‌గా అన్పించింది.. తేజగారు హీరోయిన్‌ని చాలా అద్భుతంగా చూపిస్తారు.. ఇందులో హీరోయిన్ పాత్ర కూడ తేజగారి మార్క్‌లో ఉంటుంది

**'అహింస'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఇందులో నా పాత్ర పేరు అహల్య.. అమాయకత్వం నంచి స్ట్రాంగ్ అండ్ పవర్‌ఫుల్‌గా ఎదిగిన పాత్ర.. తనకి ప్రేమపై నమ్మకం ఉంటుంది.. ఈసినిమా కుటుంబం, కల్చర్, నేచర్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. అహింస ఫ్యామిలీ ఓరియెంటెడ్ మూవీ.

**అభిరామ్‌తో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
అభిరామ్ మల్టీ టాలెంటెడ్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు.. తేజగారు, ఎన్ని టేక్స్ తీసుకున్నా సరే.. పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు చాలా ఓపికతో ఉంటారు. అభిరామ్ గుడ్ కోస్టార్.

**ఆర్పీపట్నాయక్ సంగీతం గురించి?**
ఈచిత్రంలో వండర్‌ఫుల్ మ్యూజిక్ ఉంది.. ఇందులో నాలుగు పాటలున్నాయి. పాటలన్నీ చాలా బాగావచ్చాయి.. ఇందులో నీతోనే నీతోనే పాట నా ఫేవరేట్.. నాకు డాన్స్ అంటే ఇష్టం.

**ఈచిత్రాన్ని విలేజ్‌లో చిత్రీకరించారా?**
షూటింగ్ 90శాతం మధ్యప్రదేశ్‌లోని అటవీ ప్రాంతంలో జరిగింది.. చాలా ఇంటెన్స్ లొకేషన్స్ ఇందులో కన్పిస్తాయి.. యూనిట్ అంతా నన్ను ఎంతోజాగ్రత్తగా చూసుకున్నారు..

**సహజంగా హీరోయిన్లుకు కమర్షియల్ పాత్రలు చేయాలని ఉంటుంది.. మీ ప్రాధాన్య ఏంటి?**
ఒక నటిగా అన్నిరకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. ఒక్క జోనర్‌కి పరిమితం కాకుండా అన్ని రకాల సినిమాలు , పాత్రలు చేయాలని ఉంది.




# నాగశౌర్య 'రంగబలి' ఫస్ట్ సింగిల్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో నాగశౌర్య ప్రస్తుతం విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఎంటర్‌టైనర్ రంగబలిలోనటిస్తున్నారు.. నూతన దర్శకుడు పవన్ దాసంశెట్టి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో యూనిక్ చిత్రాలను రూపొందించటంలోమంచి అభిరుచి ఉన్న ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు... ఈచిత్రంలో నాగశౌర్యకు



జోడీగా యుక్తి తరేజ నటిస్తోంది... పవన్ సిహెచ్ సంగీతం అందిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ మన ఊరిలో ఎవడ్రా ఆపేది పాట విడుదలైంది... జానీమాస్టర్ అద్భుతమైన కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమాలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో నటిస్తున్నారు...ఈ సినిమా కోసం మేకోవర్ అయ్యారు. పవన్ సిహెచ్‌సంగీతం అందిస్తున్నారు.ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది.. ఈచిత్రం జూలై 7న విడుదల కానుంది.

# 'ది ట్రయల్' మూవీ టీజర్

ఎస్ఎస్ ఫిల్మ్స్, కామన్ మేన్‌ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'ది ట్రయల్'... స్పందన వల్లి, యుగ్ రామ్, వంశీకోటు ప్రధాన పాత్రల్లో నటించారు.. ఈచిత్రానికి రామ్ గన్నీ దర్శకుడు.. స్మృతి సారి, శ్రీనివాస్ కె.నాయుడు నిర్మాతలు.. లేటెస్ట్‌గా ఈ




మూవీ టీజర్‌ను పుష్ప రచయిత శ్రీకాంత్ విస్సా,నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె, పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి చేతులమీదుగా విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, మేం ఒక చిన్న సినిమా తీద్దామని అనుకున్నామని, ఒక ప్రయత్నం చేశామని అన్నారు. మా నిర్మాతకు కథ నెరేట్ చేయగా నచ్చిందన్నారు. మంచి టీం కుదిరిందన్నారు. వర్క్‌షాప్ కూడ లేకుండానే సెట్స్‌లోకివెళ్లటం జరిగిందన్నారు. టీం మొత్తం చాలా సపోర్ట్ చేసిందన్నారు. కార్యక్రమంలో నటుడు మహేష్, పలాస ఫేం రక్షిత్, హీరో యుగ్‌రామ్ హీరోయిన్ స్పందన, డిఒపి సాయికుమార్, హీరో వంశీ కోటు, నిర్మాత సతీష్ వర్మ మాట్లాడారు.

# శ్రమతో మెరిసిన తేజాలు

సామర్థ్యానికే కాదు.. సహనానికీ పరీక్ష పెడుతుంది సివిల్స్! మట్టిలో మాణిక్యాలను వెలికితీసే పరీక్షా ప్రక్రియ ఇది.. ఈసారి ఐదున్నర లక్షల మంది ప్రతిభను చాటుకునేందుకు చేసిన ప్రయత్నంలో.. అగ్రశ్రేణి ర్యాంకులు మనవే. మరో విశేషం.. తొలి 100 మందిలో దాదాపు 50మంది అమ్మాయిలే. అందులోనూ మన తెలుగమ్మాయి టాప్ త్రీలో మెరిసి శభాష్ అనిపించుకుంది. తొలి నలుగురు ర్యాంకర్ల శ్రమించిన తీరిదీ..

**ఆటల వల్లే మొదటిర్యాంకు కొట్టా! ఇషితా కిషోర్, 1వ ర్యాంకర్**

తాము కలలు కన్న గొప్ప లక్ష్యాలని చేరుకోవడానికి అమ్మాయిలకు చదువొక్కటే సరిపోదు. అన్ని రంగాల్లోనూ దూసు కెళ్లే ఆత్మవిశ్వాసం కావాలి. ఆటలే నన్ను ముందుకు నడిపించాయి అంటోంది. 27 ఏళ్ల ఇషితా కిషోర్.. తండ్రి నుంచి దేశభక్తిని అలవరుచుకున్నా అనే ఇషిత పుట్టింది. హైదరాబాద్‌లోని బేగంపేట్‌లో. స్వస్థలం బిహార్. అమ్మ విశ్రాంత ఉపాధ్యాయురాలు. నాన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి. ఢిల్లీలోని లేడీశ్రీరామ్ కాలేజీ ఆఫ్ కామర్స్ నుంచి ఎకనామిక్స్‌లో డిగ్రీ చేసింది. స్కూల్లో చదువుతోపాటు ఆల్‌రౌండర్‌గా



రాణించింది. ఆటలంటే ప్రాణం పెడుతుంది. జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా రాణించింది. ప్రభుత్వం తరఫున ఇండోచైనా యూత్ డెలిగేషన్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించింది. 2017లో డిగ్రీ పూర్తిచేశాక.. 'ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థలో రెండేళ్లు రిస్క్ అడ్వైజరీ విభాగంలో పనిచేసింది. హడ్కో, గెయిల్ వంటి సంస్థల్లోనూ ఇంటర్న్‌గా చేసింది. 'ఉద్యోగంలో చేరాక నాకెదురైన సవాళ్లే నన్ను సివిల్స్ దిశగా నడిపిచాయి' అనే ఇషిత మూడో ప్రయత్నంలో ఈ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి రెండు సార్లు ప్రిలిమ్స్‌లో కూడా వెనుతిరిగినా తనలో ముందు నుంచీ ఉన్న ఆత్మవిశ్వాసాన్ని ఏ మాత్రం తగ్గనీయలేదు. నాకటెక్స్ట్ పుస్తకాలకి అంకితమైపోవడం కన్నా ఎక్స్‌ట్రాకరిక్యులర్ యాక్టివిటీస్ అంటేనే ఇష్టం. డిబేట్లు, ఆటలు ఏదీ వదిలేదాన్ని కాదు. స్కూల్లో ఐరాసకి సంబంధించిన మాక్ సదస్సులు నిర్వహించేదాన్ని. చిన్నతనం నుంచి విదేశీ వ్యవహారాలంటే ఆసక్తి చూపించేదాన్ని. సివిల్స్‌లో నా ఆప్షన్ కూడా అదే. పొలిటికల్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్. ఇక సినిమాల్లో దంగల్ చాలా ఇష్టం. చదువు అయ్యాక కూడా ఉద్యోగం చేస్తూ ఎన్జీవోలతో కలిసి పనిచేశా. కన్సెర్నింగ్ డ్రీమ్స్ ఫౌండేషన్ సంస్థలో మా కాలేజీ చాప్టర్ తరఫున వ్యాపారవేత్తలుగా రాణించాలనుకునే పేద పిల్లల కోసం పనిచేశా. మొదటి రెండు సార్లు ప్రిలిమ్స్ దగ్గరే ఆగిపోయినప్పుడు అమ్మ వెన్నుతట్టి నడిపించింది. ఆ ధైర్యంతోనే ముందు కెళ్లా అనే ఇషిత కలల్ని నిజం చేసుకునే విషయంలో రాజీపడొద్దు నిర్ణయంగా నచ్చిన దారిలో నడవండి అంటుంది.

**ఆ పిల్లలకు సాయం చేయాలని... గరిమా లోహియా, 2వ ర్యాంకర్**

బిహార్‌లోని బక్సర్ జిల్లా గరిమాది. పది వరకూ బక్సర్‌లో ఇంటర్ బనారస్‌లో చేసింది. అకౌంటింగ్‌లో డిగ్రీ కిరోరిమల్ కాలేజ్, ఢిల్లీ నుంచి పూర్తిచేసింది. నిజానికి సిఎ గరిమ లక్ష్యం. డిగ్రీతోపాటు సిఎనీ చేస్తూ వచ్చింది. మూడో సంవత్సరంలో ఉన్నప్పుడు లాక్‌డౌన్. అనుకోకుండా సివిల్స్‌కి ప్రయత్నించాలనిపించింది. తన వద్ద ఉన్న పుస్తకాలతోనే సన్నద్ధత ప్రారంభించింది. మొదటి ప్రయత్నంలో విఫలమైనా నిరాశ స్థానంలో పట్టుదల వచ్చింది. ఖాళీ సమయంలో సెల్ఫ్ హెల్ప్, సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్ పాడ్‌కాస్ట్‌లు వినడం ఈమె వ్యాపకం. అవే తనను సానుకూలంగా ఆలోచించేలా చేస్తాయంటుందీమె. యూట్యూబ్, ఆన్‌లైన్ వనరుల సాయంతో ఇంట్లోనే ఉండి, సాధన చేసింది. 'ఈసారి సివిల్స్ సాధిస్తానన్న నమ్మకం ఉంది. కానీ ర్యాంకుని మాత్రం ఊహించలేదు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నా, ర్యాంకు చూసి నమ్మలేకపోయా. ఎంతోమంది ఫోన్‌చేసి అభినందనలు చెబుతోంటే అప్పుడు రూఢీ చేసుకున్నా. ఈ విజయాన్ని అమ్మకే అంకితమిస్తా. పదోతరగతిలో ఉన్నప్పుడే నాన్న చనిపోయారు. నాకో అక్క, తమ్ముడు, అమ్మ మా ముగ్గురికీ ఏలోటూ రాకుండా చూసుకుంది. మొదట్నుంచీ మంచి విద్యార్థినే. ఆర్థికంగా ఇబ్బందులెదురైనా.. నీకు నచ్చింది



చేయమని అమ్మ ప్రోత్సహించింది. బిహార్‌లోనే పోస్టింగ్ రావాలని కోరుకుంటున్నా. నా జన్మభూమి ఇది. ఈ మట్టి రుణం తీర్చుకోవాలి. ఎంత అభివృద్ధి చెందుతున్నా మా రాష్ట్రంలో ఇప్పటికీ చదువుకు నోచుకోని గ్రామాలెన్నో. వాటి రూపు మార్చాలన్నది నా కల అనే గరిమ. చదువుతూనే ఓ ఎడ్‌టెక్ స్టార్టప్‌కి పనిచేసింది. మహిళా సాధికారత మీద రాసిన వ్యాసానికి యూఎస్ ఫోరం నుంచి పురస్కారాన్నీ అందుకుంది. ఇంటర్నెట్ యుగంలో గ్రామాల నుంచొచ్చినా సాధించొచ్చు. ఆ భావనను పక్కన పెట్టి ప్రయత్నించాలంతే. నేను ఎవరికీ తీసిపోనన్న ధీమాతో లక్ష్యంవైపు నడిచా అదే నా విజయరహస్యమనీ చెబుతోంది.



**వాళ్లు అలా అనలేదు కాబట్టే ఈ విజయం... నూకల ఉమాహారతి, 3వ ర్యాంకర్**

నాలుగుసార్లు వైఫల్యం అయినా నిరాశపడలేదు. ఇంట్లోనే ఉండి. అమ్మానాన్నలు ఇచ్చిన ప్రోత్సాహంతో ముందకెళ్లిన నూకల ఉమాహారతి జాతీయ స్థాయిలో మూడోర్యాంకు సాధించి తెలుగమ్మాల సత్తా చాటింది. ఉమా హారతి వాళ్ల నాన్న తెలంగాణలోని నారాయణపేట జిల్లా ఎస్పీ ఎస్. వెంకటేశ్వర్లు, అమ్మ శ్రీదేవి తండ్రి పోలీసు అధికారి కావడంతో ఆమె ప్రాథమిక విద్యాభ్యాసమంతా వేర్వేరు చోట్ల కొనసాగింది. హైదరాబాద్ బిహెచ్‌ఈఎల్‌లోని భారతి విద్యానికేతన్‌లో పదో తరగతి వరకూ చదివింది. నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది. ఎంపిసిలో 965 మార్కులు సాధించింది. ఐఐటి హైదరాబాద్‌లో సివిల్ ఇంజినీరింగ్ చేసింది. 2017 నుంచీ సివిల్స్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఢిల్లీలో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నా, అక్కడ ఉండటం ఇష్టంలేక తిరిగి అమ్మానాన్నల దగ్గరకు వచ్చేసి ఇంట్లోనే ఉంటూ ఇంటర్నెట్ సాయంతో పరీక్షలకు సిద్ధమైంది. 2019 నుంచీ రాస్తున్నా, నాలుగుసార్లు విఫలమయ్యా ఎన్నో పొరపాట్లు, ఆ నిరాశ నుంచీ నన్ను బయటకు తీసుకొచ్చింది. అమ్మానాన్న, తమ్ముడే. వాళ్ల అండలేకపోతే నేనీ విజయం సాధించేదాన్ని కాదు. ఇంటర్నెట్లో సమాచారం, పుస్తకాలు దొరకొచ్చేమో కానీ ఫ్యామిలీ, ఎమోషనల్ సపోర్ట్ దొరకవు కదా! ఇంకా ఎన్నాళ్లు చదువుతావ్ లాంటి మాటలు ఒక్కసారి కూడా ఇంట్లో అనలేదు. దాంతో పరీక్షల్లో ముందు చేసిన పొరపాట్లని దిద్దుకొనేందుకు సమయం చిక్కింది. ఆప్షన్ విషయంలో, ఇంటర్వ్యూల్లో నేను చేసిన తప్పులు దిద్దుకుని పక్కాగా సిద్ధమయ్యా. రోజూ 8 గంటలు చదివేదాన్ని. ఐఎఎస్ కావాలన్నది నాన్న కల. సమాజానికి సేవ చేసేందుకు ఇంతకు మించిన వేదిక లేదని ఆయన నమ్మకం. ఒత్తిడిగా ఉన్న సమయంలో యోగా, బ్యాడ్మింటన్, సినిమాలు చూడటం, బుక్స్ చదవడం వంటివి చేసేదాన్ని. ఐదో ప్రయత్నంలో ఏదో ఒక ర్యాంకు వస్తుందని అనుకున్నా కానీ ఇంత మంచి ర్యాంకు వస్తుందని కలలో కూడా ఊహించలేదు. నిజానికి నేను మరోసారి ప్రిలిమ్స్‌కి కూడా సిద్ధమయిపోయా. ఇప్పుడు చదవాల్సిన అవసరం లేదని చాలా రిలీఫ్‌గా ఉంది. మహిళలవిద్యపై ఎక్కువ దృష్టి పెడతా అంటోంది హారతి.



**చిన్ననాటి కల**

**స్మృతి మిశ్రా, 4వ ర్యాంకర్**

పెద్దయ్యాక ఏమవుతావ్? నాన్న సరదాగా అడిగిన ప్రశ్నకు తడుముకోకుండా 'ఐఎఎస్' అని సమాధానమిచ్చింది చిన్నారి స్మృతి. అప్పట్నుంచీ దాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి రెండు సార్లూ విఫలమైనా పట్టుదలగా ప్రయత్నించి ఈసారి నాలుగో ర్యాంకు దక్కించుకుంది. అసలు ప్రయాగ్‌రాజ్. కానీ పెరిగిందంతా ఆగ్రాలో. డిగ్రీకి ఢిల్లీ వెళ్లింది. బిఎస్‌సి పూర్తయ్యాక ఎల్‌ఎల్‌బి చదువుతోంది. నాన్న రాజ్‌కుమార్ మిశ్రా బరేలీలో డిఎస్‌పి. నాన్నని చూసే సివిల్స్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. కొన్నేళ్లపాటు గంటల కొద్దీ పుస్తకాలతో కుస్తీపట్టా. ఇన్నాళ్లకు అనుకున్నది సాధించా. ఫలితం తెలియగానే నాన్నకి వీడియోకాల్ చేసి చెప్పా. ఆయన కళ్లల్లో ఆనందం చూశాక సాధించా. అనిపించింది. అంటూ సంబరంగా చెబుతోంది స్మృతి. ❑

# మామిడితో అందం!



వేసవి అంటే.. ఎర్రటి ఎండలకు భయపడ్డా, కమ్మని నోరూరించే మామిడి పండ్ల కోసం ఎండ వేడిని భరించడానికి కూడా సిద్ధమంటారు చాలా మంది. మామిటి కేవలం రుచే కాదు. ఎన్నో సుగుణాలున్న పండు. మోతాదు మించకుండా తింటే దీనివల్ల బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయట. అయితే కేవలం తినడం వల్లే కాదు. మామిడి పండు గుజ్జును సౌందర్య పరిరక్షణకు ఉపయోగించడం వల్ల కూడా మెరిసే మోమును మన సొంతం చేసుకోవచ్చు. మరి, మామిడి పండు గుజ్జుతో మన చర్మాన్ని జుట్టును కాపాడుకునేందుకు ఎలాంటి ఫ్యాక్స్ వేసుకోవాలో తెలుసుకుందాం..

**ముల్తానీ మట్టితో కలిపి...** మామిడిలో ఉన్న సుగుణాల వల్ల ముఖ చర్మం నిగనిగలాడుతుంది. ఇది చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు. చక్కటి మెరుపు కూడా సొంతమయ్యేలా చేస్తుంది. దీనికోసం ఒక మామిడి పడు గుజ్జు తీసుకోవాలి. మామిడి పండు గుజ్జు తీసేటప్పుడు తొక్క విషయంలో జాగ్రత్తగా ఉండాలి. తొక్కను ఫేస్‌ప్యాక్‌లో రాకుండా చూసుకోవడం మంచిది. ఎందుకంటే దీనివల్ల చర్మానికి దురదలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే కేవలం గుజ్జును మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మామిడి గుజ్జుకు సమాన పాళ్లలో ముల్తానీ మట్టిని కలిపి మెత్తని ఫేస్ట్‌లా చేసుకొని దాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా పావు గంట పాటు ఉంచుకొని ఆపై గుండ్రంగా మసాజ్ చేసుకుంటూ చల్లని నీటితో ప్యాక్ తొలగించుకోవాలి.



**ఓట్‌మీల్ తోనూ..** ఓట్‌మీల్ మన ఆరోగ్యానికే కాదు. చర్మానికి కూడా మంచి చేస్తుందన్న సంగతి తెలిసిందే దీనికి మామిడి పండు గుజ్జును చేరిస్తే ఆ ప్రయోజనాలు మరింతగా పెరుగుతాయి. దీనికోసం ఏడెనిమిది బాదం పప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి, వాటికి రెండు టీస్పూన్ల పాలు, కొద్దిగా ఓట్స్, నీళ్లు, ముల్తానీ మట్టి, ఒక మామిడి పండు గుజ్జు కలిపి గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని పావు గంట పాటు ఉంచుకొని కడిగేస్తే సరిపోతుంది. దీన్ని వారానికి రెండుసార్లు వేసుకుంటే ముఖం మెరుస్తూ కనిపిస్తుంది.

**ట్యాన్‌కి టాటా...** ఎండాకాలంలో ఎక్కువగా ఎదురయ్యేది ట్యాన్ సమస్య దీనికి వేసవిలో ఎక్కువగా దొరికే మామిడి చక్కగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం మామిడి పండు గుజ్జులో నాలుగు టేబుల్ స్పూన్ల శెనగ పిండి, నాలుగైదు బాదం పప్పుల పొడి, తేనె కలుపుకొని.. ఈ మిశ్రమాన్ని ఎండవల్ల నల్లగా మారిన భాగాల్లో అప్లై చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే ట్యాన్ తొలగిపోతుంది. ఎప్పటికప్పుడు ఈ ప్యాక్‌ని వేసుకోవడం వల్ల నల్లగా మారకుండా చర్మాన్ని కాపాడుకోవచ్చు. ❑

# చేతికి మువ్వల అందాలు

నీ చేతిగాజులు గల్లుమన్నవే ఒకప్పటి మాట. ఇప్పుడు ఉంగరాలు కూడా మువ్వాందాలతో ముస్తాబవుతున్నాయి. గాజులే గల్లుమంటే ఎలా? నేనూ ఉన్నా అంటూ రింగులూ పోటీ పడుతున్నాయి. అర్ధచంద్రాకారంలో, చంద్రాకారంలో, మొత్తం వేళ్లన్నింటికి అందానిస్తున్నాయి. ట్రెండీగా మగువల మనసును దోచుకుంటున్నాయి.















**చెలి చిట్కా**

కూరగాయలు ఉడికించాక రంగు కోల్పోకుండా ఉండా లంటే నీళ్లలో చిటికెడు పసుపు, చెంచా ఆలివ్ నూనె జోడిస్తే సరిపో తుంది. ❑

## కొవ్వును కరిగించాలా?



శొంఠిపొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్ !

- రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంతో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠి పొడి వేసిన అన్నం తింటే నొప్పి కూడా తగ్గు తుంది.
- కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం
- కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.
- శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిన ట్టుగా ఉన్నా ఇది మేలు తచేస్తుంది. ❑

# తెలివి తేటలకు, రుగ్మతలకు సంబంధం లేదు



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

ప్రశ్న: నాకు పెళ్లయి ఐదేళ్ళు పూర్తయింది. మూడేళ్ల పాప ఉంది. నా భర్త అందగాడు పైగా ఉన్నత అధికారిగా ఉన్నారు. యూనివర్సిటీలో ఎంబిఎలో గోల్డ్‌మెడల్ సాధించారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టు ఆయన నుంచి నేను సుఖం, సంతోషం పొందలేకపోతున్నాను. అతి జాగ్రత్త, అతి శుభ్రత, అనుమానంతో నన్ను, మా పాపను వేధిస్తున్నారు. ఆయన ఇంటికి వచ్చిన తరువాత ఒంటరిగా తన గదికే పరిమితమవుతారు. పాపను కూడ దగ్గరకు చేర్చరు. అమ్మాయిని ఎత్తుకోవడం కాని, ఆమెతో సరదాగా గడపడం కాని చేయరు. ఒక వేల పాప చొరవ చేసుకుని అతని వద్దకు వెళ్ళి పక్కన కూర్చున్నా, ముట్టుకోరు, ముట్టుకున్నా కసురుకుంటారు. ఒక్కోసారి కొట్టడం కూడ చేస్తారు. ఆయన వస్తువులను ఎవరు ముట్టుకున్నా సహించరు. ఆయన ఇంటికి వచ్చే సమయంలో ఎవరైనా హాల్లోని సోఫాలో కూర్చుని కనిపిస్తే, వారు వెళ్ళిన తరువాత నన్ను తిట్టిపడేస్తారు. సోఫా, హాలును తడిగుడ్డతో తుడవమంటారు. అలాగే ఫ్లోరింగు, డైనింగ్ టేబుల్, షింకు ఇతర చోట్ల ఎక్కడైనా దుమ్ముదూళి కనబడిదో బలవంతంగా శుభ్రం చేయిస్తారు. నేను కొంత అందంగా అలంకరించుకుని ఫంక్షనుకో లేక గుడికో వెళ్లడం చూసి సహించలేరు. అంత అలంకరణ ఎందుకు అంటూ అనుమానంతో నిలదీస్తారు. నా వయస్సు 30ఏళ్ళు నేను కూడ ఎంబిఎ చదివాను. ఆయన చాలా తెలివైనవారు కావడంతో ఒక ప్రైవేటు సంస్థలో ఉన్నతస్థాయి అధికారిగా ఉన్నారు. నెలకు రెండు లక్షల జీతం వస్తోంది. వారి తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగవిరమణ చేశారు. ఆయనను చాల క్రమశిక్షణగా పెంచారు. చిన్నప్పటి నుంచి ఎవరితోను కలవకుండా ఎప్పుడూ చదువే లోకంగా పెరిగారు. మా మామ చాల క్రమశిక్షణ కలిగి ఉంటారు. కాబట్టి తండ్రి లక్షణాలు వచ్చాయని తొలి రోజుల్లో భావించాను. మా పెళ్లయిన ఆరు నెలలకు శోభనం జరిగింది. అతి కష్టం మీద ఒక పాపకు తల్లి అయ్యాను. మా ఇద్దరి మధ్య దాంపత్య జీవితం ఏడాదికో శివరాత్రి అన్నట్టు ఉంటుంది. రాను, రాను, ఆయనలో చాధస్తం ఎక్కువ అవుతున్నది. మా పాపకూడ అమ్మా నాన్నకు పిచ్చా అంటూ అడుగుతున్నది. నేను ఎంత చెప్పినా ఆయనలో మార్పురాలేదు. మా అత్తకు చెపితే వారి నాన్న కూడ అంతేనంటు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తుంది. ఆడది అన్నాక సర్దుకోక తప్పదు అంటూ నాకే హితవు చెపుతుంది. తన కొడుకును మార్చడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయడం లేదు. మా అమ్మనాన్నకు చెపితే ఓర్పుతో ఏదో విధంగా మార్చుకోమంటు న్నారు. నా స్నేహితు రాళ్లు కొందరు ఆయన ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నారని చెప్పారు. సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే మంచిదన్నారు. నేను ఒక రోజు నెమ్మదిగా ఆయన వద్ద కౌన్సెలింగ్ విషయం ప్రస్తావిస్తే కసురుకున్నారు. తాను క్రమశిక్షణకు, పరిశుభ్రతకు ఖచ్చితంగా పనిచేయడానికి అలవాటు పడ్డానని చెప్పారు. పనికి మాలిన వారి మాట విని కౌన్సెలింగ్ ప్రస్తావన చేస్తే సహించనని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయనను మార్చుకునే మార్గం ఉంటే చెప్పండి.

- ఒక సోదరి, శ్రీకాళహస్తి.



జవాబు : అమ్మా, మీవారు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని అర్థం అవుతున్నది. అతనిలో అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఒసిడి)తో పాటు పర్‌ఫెక్ష నిజం ఉన్నట్టు భావించ వలసి ఉంది. సాధారణంగా క్రమ శిక్షణ, పరిశుభ్రత, జాగ్రత్త, పనిలో ఖచ్చితత్వం లాంటివి గుణ సంపదగానే భావించాలి. మంచి ప్రవర్తనగానే గుర్తించాలి. అయితే అతిగా పాటించడం, ఆచరించడం, సర్దుకోలేకపోవడం లాంటివి మాత్రం మానసిక రుగ్మతల లక్షణాలుగానే చూడాలి. ఇతరులను ముట్టుకోక పోవడం, తనను ముట్టుకోనివ్వకపోవడం చూస్తూ మాత్రం ఆయనలో రుగ్మత తీవ్రస్థాయిలో ఉన్నట్టు భావించాలి. ఇంటికి ఇతరులు రావడాన్ని సహించకపోవడం, వారు కూర్చున్న సోఫాలను శుభ్రం చేయమనడం కూడా తీవ్ర లక్షణంగానే భావించాలి. ఇలాంటి వారిలో కొద్ది మంది దాంపత్య జీవితాన్ని కూడ మైలగా భావించి నిరాకరిస్తుంటారు. మీవారు చాల తెలివైనవారు గోల్డ్‌మెడలిస్టు కాబట్టి ఆయనలో మానసిక సమస్యలు ఉన్నాయంటే సగటు వ్యక్తులు సమ్మతించరు. తెలివి తేటలకు రుగ్మతలకు ఎలాంటి సంబంధం ఉండదు. సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులకు కూడ మానసిక రుగ్మతలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. గుండె వ్యాధుల నిపుణులకు గుండెపోటు రావచ్చు. డాక్టర్లకు జబ్బులు వస్తాయి. మీ భర్త చిన్నప్పుడు అతి క్రమశిక్షణకు గురవడం ఆయన ఇప్పటి లక్షణాలకు మూలం కావచ్చు. బాల్యంలో అతిజాగ్రత్తలు, అతి శుభ్రత, సెంటిమెంట్లు, మూఢ నమ్మకాల మధ్య పెరిగిన వారిలో ప్రవర్తనా లోపాలు, రుగ్మతలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అయితే నిరంతరం ఇంట్లో కూర్చుని చదవడం వల్ల మంచి మార్కులు వచ్చి ఉండవచ్చు. సామాజిక సంబంధాలు కొరత, సాంఘికీకరణ సరిగా లేకపోవడం వల్ల ఆయనలో లోపాలు తలెత్తి ఉంటాయి. కాబట్టి ఏదో విధంగా ఒప్పించి కౌన్సెలింగ్ చేయించండి. నాకున్న అనుభవంలో ఆయనకు సైకియాటిస్టు ద్వారా చికిత్స చేయించడం మంచిది. ❑

వ్యథ

# నీవు చేసేదే, నీకు లభిస్తుంది

ఆధ్యాత్మికం



సాయిబాబా ఎవరు? భక్తుడా? జ్ఞానా? కర్మిష్టా? యోగియా? ఇవి అన్నీ, అందుకే సాయి వద్దకు శివ భక్తుడైన మేఘశ్యాముడు వచ్చాడు. వామన్ ప్రాణ్ గోవింద్ పాటిల్ జ్ఞానిగా రూపొందాడు. రాధాకృష్ణమాయి గొప్ప కర్మిష్టి, యోగాభ్యాసి రాంబాబా సాయిని దర్శించటానికి వచ్చాడు నానా సాహెబ్ చందోర్కరుతో యోగ సూత్రాలను గూర్చి తన సందేహాలను తీర్చుకోవటానికి. ఉల్లితో రొట్టెను తింటున్న సాయిని చూచి ఇట్టి వ్యక్తి తన సందేహాలను ఏ విధంగా నివృత్తి చేయగలడని సందేహించాడు. సాయి వెంటనే గర్జించాడు 'కుక్క ఇక్కడకు రా. ఉల్లిని జీర్ణించుకొన గలవాడే తినాలి అన్నాడు. సాయి అంతర్యామిత్వాన్ని, తన అజ్ఞానాన్ని గ్రహించాడు., సాయి భక్తుడైనాడు అప్పటి నుండి. ఈయన సన్యాసం స్వీకరించాడు. పూనాలో స్థిరపడ్డాడు. గురు పూర్ణిమ నాడు తన గురువును దర్శించేందుకు వచ్చేవాడు. ఈయన తనకు సాయితో గల పరిచయాన్ని అడ్డుపెట్టుకొని పెద్దవాడవలేదు. సాయి బోధలకు అనుగుణంగా జీవించాడు. సాయి 'అహంభావం' ఆధ్యాత్మికతకు పరమ విరోధి అనేవారు. 'తాను' అనే విషయాన్ని విస్మరించాడు. ' నేను' బదులు శరీరాన్ని చూపుతు 'రామ' అనేవారు. సాయి తనను ప్రతి జీవిలోను దర్శించమనే వారు. రాంబాబా అన్ని జీవులను దివ్యాత్మలుగా భావించే వాడు. సాయిని ప్రేమించటమంటే గురు బ్రహ్మను ప్రేమించుటే అనేవారు రాంబాబా. మీరాలాంటి వ్యక్తి మాత్రమే సాయిలోని దివ్య ప్రేమను గుర్తించగలదు, కబీరు లాంటి వ్యక్తి మాత్రమే సాయిలోని మార్మిక సత్యాలను గ్రహించగలడు. గురుగోవింద్ సింగ్ లాంటి ధైర్యశాలి మాత్రమే తన శిరస్సును సాయికి సమర్పించగలడు. సైంట్ ఫ్రాన్సిస్ లాంటి వ్యక్తి మాత్రమే తన జీవిత సర్వస్వాన్ని సాయి సేవకే వినియోగించగలడు. దైవ ప్రేమతో మత్తెక్కి పోయిన రబియా లాంటి వ్యక్తి మాత్రమే భక్తుడు సమర్పించేది ప్రేమతో తప్ప మరేదీ లేదనే అనుభవం పొందగలడు-అని పలుకుతారు ఆయన. సుమారు 125 సంవత్సరాలు జీవించి, సాయిలో ఐక్యమయ్యారు మార్చి 6, 1989న, మహాశివరాత్రి దినాన, అదీ సోవారంనాడు. సాయి భక్తుడైనా రాంబాబాగారి ఈ హక్కును ఎల్లప్పుడు మరువకుందుముగాక - ఇతరుల జీవితాలకు నీవు ఏమి చేశావో, దానినే9 నీవు నీ జీవితంలో పొందుతావు.

- యం.పి.సాయినాథ్

# ఫైనల్ మ్యాచ్‌కు ధోనీపై వేటు?




**చెన్నై:** సిఎస్కే గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన తొలి క్వాలిఫయర్ మ్యాచ్ తొమ్మిది నిమిషాలు ఆలస్యంగా ముగిసింది. మతీష పథిరణ రెండో ఓవర్ బౌలింగ్‌చేయడానికి ఒప్పుకోకపోవడంతో అంపైర్లతో ధోనీ వాగ్వాదానికి దిగాడు. దీనితో మ్యాచ్ నాలుగు నిమిషాలు ఆలస్యమైంది. తొలి ఓవర్‌వేసాక తొమ్మిదినిమిషాలపాటు బ్రేక్ తీసుకున్న పతిరన తిరిగొచ్చాక మైదానంలో తగినంత సమయం గడపకపోవడంతో ఆతడు బౌలింగ్‌చేయడానికి అంపైర్లు అంగీకరించలేదు. దీనిపై అంపైర్లతో ధోనీ నాలుగునిమిషాలు చర్చించడంతో పతిరన తిరిగి బౌలింగ్‌చేయడానికి వీలుచిక్కింది. చెన్నై జట్టుకు మేలు జరిగినా ధోనీపై మాత్రం ఫైనల్‌లో నిషేధం ప్రమాదం పొంచి ఉంది. ఈ ఐపిఎల్‌సీజన్‌లో స్లో ఓవర్‌రేట్‌కారణంగా ధోనీ ఇప్పటికే ఒకసారి పెనాల్టీకి గురయ్యాడు. ఇపుడు స్లోఓవర్‌రేట్‌కారణంగా మరోసారి జరిమానా వేస్తారా లేదాఐపిఎల్ రూల్స్ ఉల్లంఘించారని నిషేధం వేస్తారా అనేది ఉత్కంఠగా ఉంది. ఒకవేళ ధోనీపై ఒకమ్యాచ్ నిషేధం విధిస్తే మే 28న అహ్మదాబాద్ వేదికగాజరుగనున్న ఫైనల్‌కు ఆతడు దూరం అవుతాడు. అంపైర్లతో ఐదునిమిషాలపాటు వాగ్వాదం అనవసరం దానివల్ల ఆట ఆగిపోయింది. అలాచేసే బదులు మరో బౌలర్‌తో బౌలింగ్‌చేయించాల్సింది. మ్యాచ్‌ముగిసిన తర్వాతధోనీ ఈ విషయంలో పశ్చాత్తాపం ప్రకటిస్తాడేమో అని కామెంటేటర్ సైమన్‌డౌల్ అన్నాడు. ఐపిఎల్ ఎంతో పెద్దది మరోఫైనల్‌మాత్రమే అనలేం. ఒకప్పుడు ఎనిమిది టీమ్‌లు ఉండేవి. ఇపుడు పదిజట్లుఉన్నాయి. కేవలం మరో ఫైనల్ అనలేం. ఇందుకోసమే రెండునెలలు కష్టపడ్డారు. ప్రతి ఒక్కరూ తాముచేయాల్సింది చేసారు. మిడిలార్డర్‌కు ఛాన్స్‌లు రాలేదు. గుజరాత్ జట్టు అద్భుతంగా ఆడింది. వారెంతో లక్ష్యాలు ఛేదించారు. వారిని కట్టడిచేయాలనేదే ఆలోచన. కానీ టాస్ ఓడటం మంచేచేసిందని మ్యాచ్ అనంతరం ధోనీ చెప్పాడు.

## టీమిండియాకు మరో ఇద్దరు సూపర్‌స్టార్లు!

**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యంత సక్సెస్‌ఫుల్‌జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. టీమిండియా స్టార్ రోహిత్‌శర్మ సారథ్యంలో ఏకంగా ఐదుసార్లు టైటిల్ గెలిచి ఇంతవరకూ మరే ఇతర జట్టుకు సాధ్యంకాని రీతిలో రికార్డుసృష్టించింది. ప్రస్తుతం టీమిండియా స్టార్లుగా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా, పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా ముంబయికి ఆడి లైమ్‌లైట్‌లోకి వచ్చినవాళ్లే. ఇద్దరితోపాటు ఇషాన్‌కిషన్, సూర్యకుమార్‌యాదవ్ వంటి ఎంతోమందిప్రతిభావంతులకు లైఫ్ ఇచ్చింది ముంబయి ఫ్రాంఛైజీ. ఐపిఎల్ సీజన్‌లో వరుస ఓటములు ఎదుర్కొన్న ముంబయి తిరిగిపుంజుకుని ప్లే ఆఫ్స్‌లో ప్రవేశించింది. టాప్4తో లీగ్‌దశను ముగించిన రోహిత్‌సేన లక్నో సూపర్‌జెయింట్స్‌తో తలపడుతోంది.హార్థిక్ బుమ్రా లాగే రానున్న రెండేళ్లలో టీమి5ండియాకు ముంబయి ఫ్రాంఛైజీ ఇద్దరు స్టార్లను అందిస్తుందని రోహిత్‌శర్మ పేర్కొన్నాడు. తిలక్‌వర్మ,నేహాల్‌వధేరాలు రానున్న రెండేళ్లలో సూపర్‌స్టార్లు అవుతారు. అప్పుడు మాజట్టును అందరూ సూపర్‌స్టార్ల టీమ్ అంటారు. వాళ్లకు మేమిచ్చే శిక్షణ అలాంటిది. ఇద్దరూ మా జట్టుకే కాదు టీమిండియాలోనూ కీలకంగా వ్యవహరించేస్థాయికి ఎదుగుతారని రోహిత్ ప్రశంసించాడు. ఇక నేహాల్ వధేరా ఈ ఏడాదే ఐపిఎల్‌లోకి వచ్చాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో 214 పరుగులు చేసాడు. నేహాల్ అత్యధిక స్కోరు 64. తెలుగు క్రికెటర్ తిలక్‌వర్మను గత ఏడాదిముంబయికొనుగోలుచేసింది. గత ఐపిఎల్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన ఈ హైదరాబాదీ బ్యాటర్ 397 పరుగులుసాధించాడు. ముంబై తరపున రెండో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఈసీజన్‌లో ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌ల్లో 274 పరుగులు స్కోరుచేసాడు. గాయం కారణంగా తిలక్ కొన్ని మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.

## లండన్ ఫ్లైట్ ఎక్కిన మహ్మద్‌సిరాజ్

**హైదరాబాద్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ ఆడేందుకు భారత్ ఆసీస్‌జట్లు సిద్ధం అవుతున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌కు ఇప్పటికే రెండుదేశాల క్రికెట్‌బోర్డులు తమజట్లు ప్రకటించాయి. టెస్టుల్లో నిలకడగా రాణించిన టీమిండియా ఈ ఏడాది డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరింది. ప్రత్యర్థిగా న్యూజిలాండ్ స్థానంలో ఆస్ట్రేలియా వచ్చింది. ఈ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌నుంచి వైదొలిగిన వేరువేరు జట్లులో ఉన్న టీమిండియా ప్లేయర్లు లండన్ బాటపట్టారు. ఆర్సీబీ ఏస్‌బౌలర్ మహ్మద్‌సిరాజ్ కొద్దిసేపటి కిందటే లండన్ విమాన ంఎక్కాడు. తెల్లవారుఝామున శంషాబాద్ ఎయిర్‌పోర్టునుంచి లండన్‌కు బయలుదేరినట్లు చెపుతూ ఒ ఫోటోను ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. విమానంలోని విండోఫోటోను షేర్‌చేసాడు. ఐపిఎల్‌లో సిరాజ్ సత్తాచా టాడు. తన ఐపిఎల్ కెరీర్‌బెస్ట్ బౌలింగ్ ఫిగర్‌ను నమోదు చేసాడు. 14 మ్యాచ్‌లను ఆడిన ఆతడు 376పరుగులు ఇచ్చి 19 వికెట్లను కూల్చాడు. ఆతడి బెస్ట్ బౌలింగ్ పిగర్ 4/21, 7.52 ఎకానమీ అందుకునానడు. డబ్ల్యుటిసి ఫైనల్స్ ఆడే టీమిండియాలో ఆతడే ప్రధాన బౌలర్.

## ఐపిఎల్ టోర్నీ గెలవాలని ముంబయి ఫ్యాన్స్ పూజలు



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లోభాగంగా రెండో ఎలిమినేటర్ మ్యాచ్‌కు రంగం సిద్ధం అయింది. క్వాలిఫయర్ అర్హతకోసం పాయింట్ల పట్టికలో 3,4 స్థానాల్లో నిలిచిన జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. లక్నోసూపర్‌జెయింట్స్ ముంబయి ఇండియన్స్ టీమ్‌లమధ్య మరో ఆసక్తికరమైన పోరు జరగనుంది. ఆర్సీబీ బెంగళూరుజట్టు అనూహ్యంగా తన చివరిమ్యాచ్ ఓడిపోవడంతో ప్లే ఆఫ్స్ చేరిన ముంబయి టీమ్ ఈ మ్యాచ్‌లో గెలిచితీరాలన్న పట్టుదలతో ఉంది. అంతేకాకుండా ఆరోసారి ఐపిఎల్‌ట్రోఫీని ముద్దాడేందుకు ముంబయి ఇండియన్స్ తహతహ లాడుతోంది. అంతేకాకుండా జట్టుఫ్యాన్స్‌కూడా తమ టీమ్ టోర్నీ గెలవాలని పూజలు చేస్తున్నారు. మ్యాచ్‌ప్రారంభానికి కొన్ని గంటలుముందే జట్టు ఓనర్ రిలయన్స్ అధినేత ముకేష్ అంబాని ముంబయిలోని ప్రముఖ సిద్ధివినాయక ఆలయాన్ని దర్శించుకున్నారు. కుమారుడు ఆకాశ్‌కోడలు శ్లోకా మనవడు పృథ్వీతోకలిసి గణేశుడిని సందర్శించుకున్నారు. రోహిత్ టీమ్ గెలుపును ఆకాంక్షిస్తూ కుటుంబసమేతంగా ప్రత్యేకపూజలుచేసారు. భారీ భద్రతతో ఆలయానికి వచ్చిన అంబాని మనవడు పృథ్వీని ఎత్తుకుని ఆలయంలోకివెళ్లారు. ఎలిమినేటర్ మ్యాచ్ ప్రారంభం అవుతున్న క్రమంలో అంబాని ఆలయాన్ని దర్శించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రస్తుతం ఎలిమినేటర్‌మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫయర్2లో గుజరాత్ టైటాన్స్‌తో ఢీకొట్టనుంది. ఓడితేమాత్రం ఈసీజన్‌లో జట్టు పోరాటం ముగుస్తుంది.



## టీమిండియాపై జోరుగా అంచనాలు!

**ముంబయి:** ఐపిఎల్ పూర్తయిన వెంటనే త్వరలోనే ఐసిసి ఈవెంట్ వస్తోంది. వచ్చేనెలలో టీమిండియా ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్ జరుగుతుంది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానంలో జూన్ ఏడు11 తేదీలమధ్య జరుగనున్నది. ఇప్పటికే ఒక బ్యాచ్ క్రికెటర్లు లండన్‌కు బయలుదేరివెళ్లారు. ఇక ఐపిఎల్ 2023లో సత్తాచాటుతున్న టీమిండియా మాజీ వైస్‌కెప్టెన్ అజింక్యరహానె తిరిగి జట్టులో చోటు సాధించాడు. మిడిలార్డర్‌బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా జట్టుకు దూరం అయిన నేపథ్యంలో రహానె వచ్చాడు. ప్రధాన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా వెన్నునొప్పి కారణంగా యాక్సిడెంట్‌కారణంగా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు అందుబాటులోకి రావడంలేదు. ఈనేపథ్యంలో భారత తుదిజట్టును టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి అంచనావేసాడు. ఐసిసి రివ్యూషోలో మాట్లాడుతూ రహానెకు కచ్చితంగా ప్లేయింగ్ 11లో చోటుదక్కుతుందని అన్నాడు. ఇక కెల్‌రాహుల్ గాయం కారణంగా దూరమైన నేపథ్యంలో రోహిత్‌శర్మకు జోడీగా సూపర్‌ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌ను మరో ఓపెనర్‌గా ఎంపికచేసాడు. ఓవల్‌పిచ్‌పై స్టార్‌స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, రవిచంద్రన్‌అశ్విన్ సత్తాచూపగలరని అంచనావేసాడు. ఇక బుమ్రాలేకపోవడంతీరని లోటే అన్నాడు. మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌రూపంలో పేస్‌విభాగం పటిష్టంగా ఉందన్నాడు. ఇక వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ ఉండవచ్చన్నాడు. ఫైనల్‌తో ఆసీస్‌పోరుకు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లి, అజింక్యరహానె, రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారని రవిశాస్త్రి అంచనావేసాడు.

## డాట్‌బాల్స్‌కు బదులు మొక్కలు!

### బిసిసిఐ పర్యావరణ పరిరక్షణ కార్యాచరణ

**చెన్నై:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ముగింపుదశకు చేరింది. సిఎస్కే, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన క్వాలిఫియర్ మ్యాచ్‌లో సిఎస్కే గెలిచి పదోసారి ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఈమ్యాచ్‌ద్వారా ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. మ్యాచ్‌ల్లో డాట్‌బాల్‌వేస్తే స్కోరుబోర్డులో ఆస్థానంలో సున్నానుకానీ చుక్కగుర్తునుకానీ చూపిస్తారు. కానీ క్వాలిఫయర్‌వన్‌లోమాత్రం ఈ బ్రాడ్‌కాస్టసంస్థ స్కోరు బోర్డులో డాట్‌బాల్ స్థానంలో ఒక వృక్షం గుర్తునుచూపించింది. ఒక్కో డాట్‌బాల్‌స్థానంలో ఒక్కొక్క మొక్కను చూపించింది. స్కోరుబోర్డుపై సున్నాకు బదులు మొక్కకనిపించడం ఏంటని ఫ్యాన్స్ ఉత్కంఠగా చూసారు. పర్యావరణం పెంపొందించడంకోసం బిసిసిఐ చేసిన వినూత్న ఆలోచన అని తెలిసింది. ఈసారి ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌లో ప్రతి మ్యాచ్‌లో నమోదయిన ఒక్కో డాట్‌బాల్‌కు 500 చొప్పున మొక్కలను నాటాలని బోర్డునిర్ణయించిందని సమాచారం. పర్యావరణరక్షణకోసం తమవంతు బాధ్యతగా బిసిసిఐ ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ అంశాన్ని మ్యాచ్‌కామెంటేటర్ సైమన్‌డౌల్ వెల్లడించాడు. గుజరాత్ టైటాన్స్, సిఎస్కేజట్ల మ్యాచ్‌లో హార్థిక్ టీమ్ 34 డాట్‌బాల్స్ వేసారు. ఈలెక్క ప్రకారం బిసిసిఐ 17వేల మొక్కలునాటాల్సి ఉంటుంది. చెన్నై బౌలర్లు గుజరాత్‌కంటే ఎక్కువ డాట్‌బాల్స్ వేసారు. మొత్తం 38 బంతులకు పరుగులేమి ఇవ్వలేదు. దీనితో బిసిసిఐ 19వేల మొక్కలునాటాల్సి ఉంటుంది. మొత్తంగా ఈమ్యాచ్‌లో 72 డాట్‌బాల్స్ నమోదుకాగా ఈలెక్కలప్రకారం బిసిసిఐ 36వేల మొక్కలు నాటాల్సి ఉంటుంది. అలాగే లక్నో,ముంబయిజట్లు, శుక్రవారం క్వాలిఫయర్2, ఆదివారం ఫైనల్‌లో వేసే డాట్‌బాల్స్ అన్నీ కలిస్తే సుమారు రెండులక్షలమొక్కలవరకూ బిసిసిఐ నాటాల్సి ఉంటుంది.

# వడ్డీరేట్ల పెంపు మా చేతుల్లో లేదు : ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 24:** వడ్డీరేట్ల పెంపును నిలిపి వేయడం అనేది తమ చేతుల్లో లేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ఇది పూర్తిగా క్షేత్రస్థాయి పరిస్థితులపైనే ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యలు చేశారు. చాలా మంది రేట్ల పెంపును నిలిపి వేయాలని తనకు సూచిస్తున్నారని దాస్ తెలిపారు. అయితే అది పూర్తిగా క్షేత్రస్థాయి పరిస్థితులు, ఆర్థిక వ్యవస్థ గమనం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. తనకు తానుగా తీసుకునే నిర్ణయం కాదని తెలిపారు. మరోవైపు రిటైల్ ద్రవ్యోల్బణం కొంత తగ్గు ముఖం పట్టిందని గుర్తుచేశారు. అయితే ఇంతటితో సంతృప్తి చెందడం సబబు కాదని పేర్కొన్నారు. మే నెలలో ద్రవ్యోల్బణం 4.7శాతం దిగువకు చేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఏప్రిల్ లో రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణ సూచి 4.7శాతంగా నమోదైన విషయం విదితమే. భారత బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరంగా, బలంగా ఉందని శక్తికాంత దాస్ అన్నారు. బలమైన మూలధన నిల్వలున్నాయన్నారు. ద్రవ్యలభ్యత కావాల్సిన స్థాయిలో ఉందన్నారు. ఆస్తుల నాణ్యత కూడా మెరుగవుతోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను ఆర్‌బిఐ తీసుకుంటుందని హామీఇచ్చారు. రూ.2వేలనోట్ల మార్పిడి ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతుందని శక్తికాంత దాస్ అన్నారు. ఆర్‌బిఐ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు. నగదు నిర్వహణలో భాగంగా రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించిన విషయం విదితమే.



## వాణిజ్యం

## ఒకే రోజు రూ.90వేల కోట్లు ఆర్నాల్ట్ సంపద ఆవిరి


**వాషింగ్టన్, మే 24:** అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావానికి సంపన్నుల ఆస్తుల విలువ ఒక్కోసారి తీవ్ర ఒడుదుడుకులకు లోనవడం తెలిసిందే. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానంలో ఉన్న బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద ఒక్కరోజే అత్యధికంగా 11 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.90వేల కోట్లు ఆవిరయ్యాయి. అమెరికా ఆర్థిక సంక్షోభం ముంగిట ఉందని, దీంతో లగ్జరీ వస్తువులకు డిమాండ్ తగ్గనుందనే ఆందోళనల నేపథ్యంలో ఆ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌వీఎంహెచ్ కంపెనీ లగ్జరీ ఉత్పత్తులకు పెట్టింది పేరు. వివిధ బ్రాండ్లతో ఖరీదైన హ్యాండ్‌బ్యాగులు, షాంపేలు, అత్యంత ఖరీదైన



గౌన్లతో సహా ఇతర వస్తువులను తయారు చేస్తుంది. ఈ యూరప్ లగ్జరీ బ్రాండ్లకు అమెరికాతోపాటు ఆసియా దేశాలు అతిపెద్ద మార్కెట్. ఎల్‌వీఎంహెచ్ 2022 నివేదిక ప్రకారం, ఆ సంస్థ ఉత్పత్తుల అమ్మకాల్లో అమెరికా వాటా 27శాతం కాగా ఆసియా వాటా 30శాతం. ఇటీవల ఇవి భారీగా పెరగడంతో 2023లో బెర్నార్డ్ సంపద కూడా భారీగా పెరిగింది. కేవలం గత సంవత్సర కాలంలోనే ఆ కంపెనీ వృద్ధిలో 25శాతం పెరుగుదల కనిపించింది. అయితే ఇటీవల అమెరికాలో మాంద్యం భయాలు నెలకొన్న వేళ, అంతర్జాతీయ మార్కెట్లో దీని ప్రభావం లగ్జరీ బ్రాండ్లపై పడింది. దీంతో ఆ రంగంలోని కంపెనీల విలువ 30 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశాయి. వీటిలో అత్యధికంగా హెర్మెస్ ఇంటర్నేషనల్ 5.5శాతం నష్టపోగా, ఆర్నాల్ట్‌కు చెందిన ఎల్‌వీఎంహెచ్ కూడా సుమారు5శాతం పడిపోయింది. ఫ్రెంచ్ లగ్జరీ సంస్థ కేరింగ్ ఎస్ఎ కూడా రెండు శాతం నష్టపోయింది. ఇలా లగ్జరీ బ్రాండ్ల షేర్ల పతనం అత్యంత కుబేరుడైన బెర్నార్డ్ ఆర్నాల్ట్‌పై తీవ్రంగానే పడింది. ఆయన మొత్తం సంపదలో కేవలం ఒక్కరోజే 11 బిలియన్ డాలర్లు కరిగిపోయింది.

## నంబర్ 2 బిలియనీర్ అదానీ


**న్యూఢిల్లీ, మే 24:** దాదాపు నాలుగు నెలల తర్వాత గౌతమ్ అదానీకి మంచి రోజులు మళ్లీ తిరిగొచ్చాయి. భారత బిలియనీర్ కొన్ని నెలల కిందట ఆసియాలోనే కాక ప్రపంచ కుబేరుల జాబితాలో రికార్డులను సృష్టించారు. హిండెన్ బర్గ్ నివేదికతో ఏర్పడిన తుపాను అదానీ గ్రూప్ వ్యాపారాలను అతలాకుతలం చేసేసింది. దీని నుంచి తేరుకోవడానికి అదానీ గ్రూప్ చేయని ప్రయత్నం లేదు. అయితే తాజాగా సుప్రీం కోర్టులో సెబి దర్యాప్తు వ్యవహారంలో ఊరట లభించిన తర్వాత గ్రూప్ షేర్లు పరుగులు తీస్తున్నాయి. దీంతో ఆయన సంపద రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఆసియాలో భారత వ్యాపారి ముఖేష్ అంబానీ మొదటి స్థానంలో ఉండగా, గౌతమ్ అదానీ రెండవ స్థానానికి పరిమితమయ్యారు.



అలాగే బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అదానీ ఇప్పుడు 23 స్థానాల నుంచి 18వ స్థానానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆస్తుల విలువ 64.2 బిలియన్ డాలర్లుగా ఉంది. నికర విలువ 4.38 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ప్రపంచంలోని టాప్-10 సంపన్నుల్లో తొమ్మిది మంది అమెరికన్లు ఉన్నారు. బిల్గేట్స్ 125 బిలియన్ డాలర్లతో 4వ స్థానంలో, వారెన్ బఫెట్ 113 బిలియన్ డాలర్లతో 5వ స్థానంలో, లారీ ఎల్లిసన్ 111 బిలియన్ డాలర్లతో 6వ స్థానంలో ఉన్నారు. లారీ పేజ్ 111 బిలియన్ డాలర్లతో 7వ స్థానంలో, స్టీవ్ బాల్మెర్ 110 బిలియన్లతో 8వ స్థానంలో, ఎస్గ్గే బ్రిన్ 105 బిలియన్ డాలర్లతో 9వ స్థానంలో, 90.3 బిలియన్‌లతో మార్క్ జుకర్‌బర్గ్ 10వ స్థానంలో కొనసాగుతున్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చైనా, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. దీంతో మార్కెట్లు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 208 పాయింట్లు క్షీణించి 61,773 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు నష్టపోయి 18,285కి దిగజారింది. సన్‌ఫార్మా, టైటాన్, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, విప్రో వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్,



టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మహీంద్రా సిఐఇ ఆటోమోటివ్ లిమిటెడ్ ప్రమోటర్ కంపెనీ మహీంద్రాఅండ్‌మహీంద్రా తమ మిగిలిన మొత్తం వాటాలను విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. దీంతో మహీంద్రా సిఐఇ షేరు ఇంట్రాడేలో 9శాతానికిపైగా పుంజుకొని రూ.493.65 వద్ద రికార్డు గరిష్టానికి చేరింది. చివరికి 4.55 శాతం పెరిగి 473.45 రూపాయల వద్ద నిలిచింది.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**ముంబై, మే 24:** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ.250, 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.260 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,250, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,360 వద్ద ట్రేడవుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,400, 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.61,510 మేర కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్లు రూ.56,250, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,360 మేర ట్రేడవుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర 56,250 రూపాయలు, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,360మేర ఉండగా, చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,650, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర 61,800 రూపాయలుగా ఉన్నాయి.



## ఉద్యోగులపై వేటువేస్తున్న అలీబాబా


**చైనా, మే 24:** చైనాకు చెందిన అలీబాబా గ్రూప్ కూడా తాజాగా ఉద్యోగుల కోతలకు ఉపక్రమించింది. ఆన్‌లైన్ కంప్యూటింగ్ అండ్ స్టోరేజ్ సేవలను అందించే క్లౌడ్ డివిజన్‌లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది. అలీబాబా గ్రూప్ తీసుకున్న లేఆఫ్ నిర్ణయం వల్ల క్లౌడ్ యూనిట్‌లో పనిచేస్తున్న దాదాపు 7శాతం మంది ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. త్వరలో ఐపిఒకు వెళుతున్న సంస్థ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించినందున ఈ నిర్ణయం వచ్చిందని తెలుస్తోంది. కంపెనీ బాధిత ఉద్యోగులకు కంపెన్సేషన్ ప్యాకేజీని అందించడం ప్రారంభించింది. చైనీస్ టెక్ దిగ్గజం ఇటీవల కైనియావో అనే దాని లాజిస్టిక్స్ విభాగంతో సహా, నాలుగు వ్యాపార యూనిట్ల కోసం లిస్టింగ్, నిధులను సేకరించే ప్రణాళికల




ను వెల్లడించింది. ఈ ప్రణాళిల్లో భాగంగా చైనాకు చెందిన అతిపెద్ద క్లౌడ్ సేవల కంపెనీ వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకి వెళ్లనుందని తెలుస్తోంది. చైనా సాంకేతికత రంగంపై రెండేళ్ల పాటు కొనసాగిన రెగ్యులేటరీ అణచివేతల తర్వాత కంపెనీని మొత్తం ఆరు ముక్కలుగా విభజించాలని అలీబాబా గ్రూప్ నిర్ణయించింది. ఇటీవలి త్రైమాసికంలో అలీబాబా క్లౌడ్ విభాగం 2.69 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నివేదించింది. గత యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది దాదాపు 2శాతం తక్కువని తెలుస్తోంది. టెక్ కంపెనీలు గత యేడాది చివర్లో ఉద్యోగులను తొలగించడం ప్రారంభించిన విషయం విదితమే.

## మాల్స్‌లో ఫోన్ నంబర్లకు కేంద్రం బ్రేక్

**ముంబై, మే 24:** సాధారణంగా మనం షాపింగ్‌కి వెళ్లినప్పుడు బిల్లింగ్ సమయంలో చాలా సంస్థలు వినియోగదారులను మొబైల్ నంబర్ అడుగుతుంటాయి. ఇది చాలా చోట్ల జరుగుతూనే ఉంటుంది. అయితే దీనిపై ఫిర్యాదులు పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇప్పుడు చర్యలు చేపట్టింది. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ పద్ధతికి స్వస్తి చెప్పే దిశగా కసరత్తు చేస్తోంది. ఇందు కోసం ఒక హెచ్చరికను జారీచేయాలని నిర్ణయించింది. ఈ సమస్యపై అనేక ఫిర్యాదులు అందినందున తాజా చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఎవరైనా వ్యాపారి కస్టమర్ల నుంచి మొబైల్ నంబర్ ఇవ్వాలని పట్టుబట్టడం అన్యాయమైన వాణిజ్య విధానం కిందకు వస్తుందని ఆయన అన్నారు. కొన్ని చోట్ల మొబైల్ నంబర్ ఇవ్వడానికి నిరాకరిస్తే, వారికి సేవలు అందించడానికి నిరాకరిస్తున్నట్లు ఫిర్యాదుల్లో అనేక మంది తెలిపారు. అదే సమయంలో మొబైల్ నంబర్ లేకుంటే బిల్లు జనరేట్ కావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. అయితే ఈ చర్యలు చట్టానికి విరుద్ధమైనవి కాబట్టి కస్టమర్లు సమ్మతిస్తే తప్ప వారి మొబైల్ నంబర్లు తీసుకోకూడదు. భారతదేశంలో వినియోగదారులు కొనుగోలు తర్వాత బిల్లింగ్ కోసం మొబైల్ నంబర్ వివరాలు అందించాల్సిన అవసరం లేదు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా సమస్యను పరిష్కరించడానికి రిటైల్ పరిశ్రమకు, సిఐఐ, ఫిక్కీ, అసోచామ్ వంటి సంస్థలకు ఒక సలహా పంపబడుతుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.